
ఒంగోలులో నరకాసుర దహనాన్ని సెల్‌ఫోన్‌లలో చిత్రీకరిస్తున్న ప్రజలు

ఇంటింటా ఆనంద దీపావళి


తారాజువ్వల వెలుగులో ఒంగోలు నగరం

చిన్నారుల కేరింతలు.. యువతీ యువకుల ముచ్చట్లు.. పెద్దల ప్రేమానురాగాలతో ఇంటింటా దీపావళి పండుగ... సంబరంగా సాగింది. లోగిళ్లన్నీ దీపాలతో దేదీప్యమానమయ్యాయి. మహిళల చేతుల్లో కాకరొత్తులు కాంతులీనాయి. యువకులు వదిలిన తారాజువ్వలు ఆకాశాన్నంటాయి. చిన్నారులు ముట్టించిన చిచ్చుబుడ్లు అంతెత్తున ఎగసి ఆనందాన్ని పంచాయి. కాల్చి విసిరిన పిల్లిపిసర్లు చిటపటలాడాయి. భూచక్రాలు గిర్రున తిరుగుతూ అబ్బురపరిచాయి. ఇలా గురువారం దీపావళి సందర్భంగా ప్రతి ఇంటా ఆనంద రవళి అద్భుతంగా ఆవిష్కృతమైంది. ఏటా మాదిరిగానే ఒంగోలులో నరకాసుర దహనం కార్యక్రమాన్ని గురువారం వేకువజామున నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

- ఆంధ్రజ్యోతి, ఒంగోలు

కోలాహలంగా..

- ఉచిత సిలిండర్లు... పింఛన్లు ▸ జిల్లావ్యాప్తంగా పంపిణీ
- ఉదయం నుంచే ఊరూవాడా సందడిగా కార్యక్రమం
- ఒంగోలు, కారుమంచిలో పాల్గొన్న మంత్రి స్వామి
- ఇతర చోట్ల కీలక ప్రజాప్రతినిధుల హాజరు




ఒంగోలులో ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీని ప్రారంభించి మహిళలకు సబ్సిడీకి సంబంధించిన చెక్కును అందజేస్తున్న మంత్రి స్వామి, ఎమ్మెల్యే దామచర్ల, కలెక్టర్ అన్సారియా

ఒంగోలు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : ఒకవైపు పింఛన్ల పంపిణీ, మరోవైపు ఉచిత సిలిండర్ల అందజేత కార్యక్రమాలు శుక్రవారం జిల్లావ్యాప్తంగా కోలాహలంగా సాగాయి. ఉదయం ఆరు గంటల నుంచే ఊరూవాడా పింఛన్‌ల పంపిణీ ప్రారంభం కాగా మధ్యాహ్నం తర్వాత ఉచిత సిలిండర్ల అందజేత కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లాలో మొత్తం నవంబరు నెలకు 2,87,127 మంది వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు ఇతర పలువర్గాల వారికి పింఛన్ సొమ్ము రూ.122.21 కోట్లు మంజూరైంది. శుక్రవారం రాత్రి 9.30 గంటలకు 93.7శాతం పంపిణీ చేశారు. కొన్నిచోట్ల సర్వర్ సమస్యతో ఆలస్యమైనట్లు సమాచారం. అలాగే మధ్యాహ్నం తర్వాత సిలిండర్ల అందజేత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల హామీలలో ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు ఇవ్వనున్నట్లు అప్పటి కూటమి అధినేతగా చంద్రబాబునాయుడు ప్రకటించారు. ప్రభుత్వం ఏర్పడ్డాక దీపావళి నుంచి ఆ హామీని అమలు చేస్తున్నట్లు

మిగతా 4వ పేజీలో


మద్దిపాడు మండలం సీతారాంపురం బీసీ కాలనీలో పింఛన్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

అక్కడంతే!

కలెక్టర్ సిఫార్సు చేసినా కదలరు

- సహకార శాఖలో విచిత్ర పరిస్థితి
- పీడీసీసీ బ్యాంకు సీఈవోపై ఉన్నతాధికారుల అమిత ప్రేమ
- చర్యల విషయంలో మీనమేషాలు
- అవకతవకలపై సాగే విచారణపై అనుమానాలు

ఒంగోలు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాస్థాయిలో పాలనా యంత్రాంగానికి సర్వోన్నత అధికారైన కలెక్టర్ తన పరిధిలో గుర్తించిన అంశానికి సంబంధించి ఒక నిర్ణయం తీసుకుంటే అది తక్షణం అమలవుతుంది. నేరుగా తాను చర్య తీసుకొనే అధికారం లేని విషయాలను ప్రభుత్వ ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తూ లేఖ రాస్తే తక్షణం వారు దానిని అమలు చేస్తారు. అయితే జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సీఈవో విషయంలో మాత్రం అందుకు పూర్తి విరుద్ధమైన పరిస్థితి నెలకొంది.

వైసీపీ పాలనలో భారీగా అవినీతి, అక్రమాలు

వైసీపీ ఐదేళ్ల పాలనలో సహకార ఎన్నికలు నిర్వహించకుండా త్రిసభ్య కమిటీలుగా తమ పార్టీ నేతలను నియమించుకొని ఇష్టారీతిన పాలన సాగించారు. అలాగే పీడీసీసీ బ్యాంకులోనూ కొనసాగింది. అనేక విషయాల్లో పాలకవర్గం, అధికారులు అడ్డగోలుగా వ్యవహరించారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. వాటిపై ప్రభుత్వానికి పలు రూపాలలో ఫిర్యాదులు వెళ్లాయి. ప్రధానంగా జగనన్న పాల వెల్లువ పథకం కింద రూ.23 కోట్లమేర రుణాలు మంజూరు చేయగా అందులో రూ.16.5 కోట్లు నాన్ పర్మామింగ్ అసెట్స్ (ఎన్‌పీఏ)లుగా చూపి దారి మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ట్రాక్టర్ రుణాలను బోగస్ వ్యక్తులకు ఇవ్వడం, జగనన్న తోడు, పొదుపు మహిళలు, ఇతర రుణ గ్రూపులకు ఇచ్చిన రూ.5 కోట్లలో సగం బినామీల పరంకావడం, ఇతర పథకాల రుణాలతోపాటు ఉద్యోగుల బదిలీలు, ఉద్యోగోన్నతుల్లో భారీగా అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నట్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లాయి. 2019-24 మధ్య కాలంలో బ్యాంకు బ్రాంచిల రీమోడలింగ్ పనుల పేరుతో దాదాపు రూ.5కోట్ల మేర దోపిడీ జరిగిందని విమర్శలు వచ్చాయి.

సీఎం, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదులు

గత ఐదేళ్లలో పీడీసీసీ బ్యాంకులో పెద్ద ఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నాయని, అందుకు బ్యాంకు అధికారులు ప్రధాన సూత్రధారులని పేర్కొంటూ కొందరు చంద్రబాబుకు ఫిర్యాదు చేశారు. అదేసమయంలో స్థానిక ప్రజాప్రతినిధుల

మిగతా 4వ పేజీలో

సహకార శాఖలో పాలన అస్తవ్యస్తంగా మారింది. ఒక అధికారిపై చర్యలు తీసుకోవాలంటూ జిల్లా ఉన్నతాధికారి అయిన కలెక్టర్ లేఖ రాసినా అక్కడి నుంచి స్పందన లేకపోవడమే ఇందుకు నిదర్శనం. ప్రస్తుత సీఈవో కోటిరెడ్డిని సరెండర్ చేయాలని సూచిస్తూ పదిరోజుల క్రితం కలెక్టర్ తమీమ్ అన్సారియా ఉన్నతాధికారులకు లేఖ రాశారు. తీవ్ర ఆరోపణలపై విజిలెన్స్ విచారణ జరుగుతున్న సదరు సీఈవో ఇక్కడే ఉంటే రికార్డుల తారుమారుకు అవకాశం ఉన్నందున మార్పు చేయాలని కోరారు. అయితే ఆ శాఖ ఉన్నతస్థాయి అధికారుల్లో ఏమాత్రం చలనం లేకపోవడం విమర్శలకు తావిస్తోంది. అసలు ఈ లేఖ కలెక్టర్ రాసే సమయంలో ప్రస్తుతం బ్యాంకు పర్సన్ ఇన్‌చార్జిగా ఉన్న జేసీకి కాపీ మార్కు చేయక పోవడం చర్చనీయాంశమైంది. ఆ విషయంలో జిల్లా సహకార శాఖ కార్యాలయం కలెక్టర్‌ను తప్పుదోవ పట్టించిందన్న ఆరోపణలు ఉన్నాయి.



కొండ భూమి కబ్జా

- బోరు వేసి మొక్కలు నాటేందుకు గుంతలు తీసిన అక్రమార్కులు
- అడ్డుకున్న చందలూరు గ్రామస్థులు

4


కొండభూమి ఆక్రమణను అడ్డుకుంటున్న చందలూరు గ్రామస్థులు

ఉసురు తీసిన అప్పులు

- చీమలేటిపల్లిలో కౌలు రైతు ఆత్మహత్య
- రెండేళ్లుగా మిర్చి, పత్తి సాగు
- దిగుబడులు రాక నష్టాలు

మెయిన్‌లో..


వెంకటేశ్వర్లు (ఫైల్)


విద్యుత్ దీపాలతో కాంతులీనుతున్న కొత్తపట్నం బస్టాండ్ వద్ద ఉన్న శివాలయం

హరహర మహాదేవ..

- నేటి నుంచి కార్తీకమాసం ప్రారంభం
- నెలరోజులపాటు కళకళలాడనున్న శివాలయాలు
- వివిధ సంఘాల ఆధ్వర్యంలో వనభోజనాలు
- ఊపందుకోనున్న అయ్యప్ప దీక్షధారణలు

5



అవినీతికి అండదండలు

- మొన్న సస్పెన్షన్.. నేడు పోస్టింగ్..
- అటు రాజకీయ, ఇటు ఉద్యోగ సంఘ నేతల పైరవీలే కారణమన్న విమర్శలు
- రచ్చకెక్కుతున్న ఖజానా కార్యాలయ వ్యవహారం

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

'అక్కడ అవినీతి వ్యవహారాలు జోరుగా సాగాయి. డబ్బులు ఇస్తేనే బిల్లులు ఓకే చేశారు. లేదంటే నెలలతరబడి పెండింగ్‌లో పెట్టారు. కార్యాలయాన్ని తక్షణం ప్రక్షాళన చేయాల్సిందే..' ఇది విచారణాధికారి నివేదిక. తదనుగుణంగా స్పందించిన కలెక్టర్, ఉన్నతాధికారులు.. ఇద్దరు అధికారులను సస్పెండ్ చేశారు. మిగిలిన ఉద్యోగులందరినీఅక్కడి నుంచి బదిలీ చేశారు. అవినీతికి నిలయంగా మారిన ఉమ్మడి జిల్లాలోని ఖజానా కార్యాలయానికి

మిగతా 4వ పేజీలో



వచ్చే నెలాఖరులోపు అభివృద్ధి పనులను

పూర్తిచేయాలి

అధికారులకు కలెక్టర్ అన్సారియా ఆదేశం

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన సిమెంట్ రోడ్లు, సైడు కాలువల పనులను డిసెంబరు ఆఖరు నాటికి పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో డ్వామా, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో శుక్రవారం ఆమె సమావేశం నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన 1,140 కొత్త పనులను వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. వీటికి సంబంధించి మ్యాపింగ్ ప్రక్రియను రెండు రోజుల్లో పూర్తిచేయాలని సూచించారు. ఒంగోలు, దర్శి, ఎస్‌ఎన్‌పాడు నియోజకవర్గాల పరిధిలోని మండలాల్లో చాలావరకు పనులు ప్రారంభం కాలేదన్నారు. వారంరోజుల్లో ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండలాల వారీగా పనులకు సంబంధించి వారంవారం లక్ష్యాలను నిర్దేశించుకొని ఈ ఏడాది డిసెంబరు ఆఖరు నాటికి పూర్తిచేసేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని పేర్కొన్నారు. ఇసుక సరఫరాకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే ముందుగానే తన దృష్టికి తీసుకురావాలన్నారు. జరిగిన పనులకు సంబంధించి బిల్లులు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డ్వామా పీడీ జోసఫ్‌కుమార్, పంచాయతీరాజ్ ఎస్‌ఈ బ్రహ్మయ్య పాల్గొన్నారు.



ఎట్టకేలకు ప్రక్షాళన

- కార్పొరేషన్ రెవెన్యూలో కీలక మార్పులు
- కొత్తగా ఆర్వో, నలుగురు ఆర్ఐల నియామకం
- గతంలో ఉన్నవారు ఇతర సెక్షన్లకు..

ఒంగోలు, కార్పొరేషన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయంలోని రెవెన్యూ శాఖను ప్రక్షాళన చేస్తూ కమిషనర్ డాక్టర్ కోడూరు వెంకటేశ్వరరావు శుక్రవారం ఉత్వర్వులు జారీచేశారు. గత కొద్దిరోజులుగా ఆర్ఐల నియామకంపై సందిగ్ధం నెలకొనగా ఎట్టకేలకు తెరపడింది. కాగా గతంలో ఇద్దరు ఆర్వోలు, ఎనిమిది మంది ఆర్ఐలు ఉండగా.. ప్రస్తుతం ఒక ఆర్వో, నలుగురు ఆర్ఐలకు మాత్రమే పరిమితం చేశారు. రెవెన్యూ అధికారిగా ఎల్.విజయభాస్కర్‌బాబు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లుగా బి.కల్యాణి, వి.నిరూప్‌కుమార్, ఎస్.శ్రీనివాసులు, కె.వెంకటేశ్వర్లును నియమించారు. గతంలో ఆర్వోలుగా పనిచేసిన శ్రీహరి, టిహెచ్.మధుసూదనరావు, ఆర్ఐలుగా పనిచేసిన శ్రీనాథ్, వి.సాయిచంద్, పి.అఖండకుమార్, ఎం.శ్రీనివాసరావు, టి.సుజాత, వి.రాధ, అమ్మిరెడ్డి, ఎం.కెజియాసుస్మితలను పరిపాలన సౌలభ్యం దృష్ట్యా ఇతర సెక్షన్‌లకు బదిలీ చేశారు. అయితే రెవెన్యూ సెక్షన్‌లో ఆర్ఐల మార్పులు, చేర్పులపై

మిగతా 4వ పేజీలో


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అన్సారియా, హాజరైన అధికారులు

యథేచ్ఛగా కొండభూమి కబ్జా

బోరు వేసి మొక్కలు నాటేందుకు గుంతలు తీసిన అక్రమార్కులు

అడ్డుకున్న చందలూరు గ్రామస్థులు

దర్శి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ భూముల ఆక్రమణకు అక్రమార్కులు తెగబడుతున్నారు. తమకు పట్టాలు ఉన్నాయని యథేచ్ఛగా బోర్లు వేసి మొక్కలు నాటే ప్రయత్నం చేస్తున్నారు. తాజాగా మండలంలోని చందలూరులో కొండభూమిలో 50 ఎకరాలను పాత గుంటూరు జిల్లాకు చెందిన కొంతమంది ఆక్రమించి చదునుచేశారు. చందలూరు రెవెన్యూలోని సర్వేనంబర్ 757లో సుమారు 1,050 ఎకరాల కొండభూమి ఉంది. అందులో చుట్టుపక్కల గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు పశువులు, గొర్రెల మేత అవసరాలకు వినియోగించుకుంటున్నారు. కొన్నిచోట్ల ప్రభుత్వం మొక్కలు కూడా నాటింది.

50 ఎకరాలు అన్యాక్రాంతం

గుంటూరు జిల్లాకు చెందిన ఒకరు కొండ భూమిలో 50 ఎకరాలు ఆక్రమించి దీర్ఘకాలిక పైర్లు వేసేందుకు గుంతలు తీశారు. నీటి అవసరాల కోసం బోరు వేశాడు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు గురువారం అక్కడకు వెళ్లి అడ్డుకున్నారు. భూమి చదును చేస్తున్న ఎక్స్‌కవేటర్‌ను ముందుకు సాగకుండా మహిళలు అడ్డుపడ్డారు. ఈ భూమిపై తనకు హక్కులు ఉన్నాయని, గతంలో తాను పట్టాలు తీసుకున్నానని ఆన్‌లైన్ కూడా తన పేరుమీద ఉందని ఆ అక్రమార్కుడు బుకాయించాడు. అయినప్పటికీ గ్రామస్థులు లెక్కపెట్టలేదు. కొండ భూమికి ఎవరు పట్టాలు ఇస్తారని, నకిలీవి సృష్టించి ప్రభుత్వ భూమి స్వాహా చేసే ప్రయత్నం చేస్తున్నారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో అక్రమార్కుడు తాత్కాలికంగా పనులు నిలిపివేశాడు.



చందలూరు కొండభూమిలో వేసిన బోరు

గత ప్రభుత్వంలో నకి'లీల'లు

గత ప్రభుత్వ హయాంలో అనేక మంది అక్రమార్కులు ప్రభుత్వ స్థలాలకు నకిలీ పట్టాలు సృష్టించి ఆక్రమించే ప్రయత్నం చేసిన విషయం విదితమే. ప్రస్తుతం కొండ భూమిని ఆక్రయించిన వ్యక్తి కూడా చెబుతున్న ప్రకారం ఆ పట్టాలు ఎవరు ఇచ్చారనే విషయం తేలాల్సి ఉంది. నిబంధనల ప్రకారం కొండభూమికి పట్టాలు ఇచ్చే వీలులేదు. ఈవిషయంపై దర్శి తహసీల్దార్ ఎం.శ్రావణ్‌కుమార్‌ను వివరణ కోరగా.. రికార్డులు పరిశీలించి పట్టాలు ఇచ్చారా లేదా అనే విషయాన్ని నిగ్గు తేల్చుతామన్నారు. ప్రభుత్వ భూములను పూర్తిగా పరిరక్షిస్తామన్నారు. ఆక్రమణకు ఎవరు ప్రయత్నించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



కొండభూమిలో మొక్కలు వేసేందుకు తవ్విన గుంతలు



శింగరకొండలో కదళీఫలార్చన

అద్దంకి, నవంబరు1(ఆంధ్రజ్యోతి): శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో అమవాస్య సందర్భంగా శుక్రవారం10 వేల అరటిపండ్లతో దశ సహస్ర కదళీఫల పూజ నిర్వహించారు. దేవాలయంలో శుక్రవారం ఉదయం నిత్య పూజల అనంతరం వేదపండితులు, పూజారులు 11 ఆవృత్తములుగా దశసహస్ర కదళీఫల పూజ నిర్వహించారు.ఉభయదాతలుగా గుంటూరుకు చెందిన న్యూమార్నింగ్ స్టార్ ట్రావెల్స్ అధినేత పొనకాల శ్రీనివాసరావు, యశోద దంపతులు పాల్గొన్నారు.

రెండుబైకులు ఎదురెదురుగా ఢీ

● ఒకరి మృతి, మరొకరికి తీవ్రగాయాలు



మస్తాన్(ఫైల్)

కొనకనమిట్ల, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చినారికట్ల జంక్షన్ సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద శుక్రవారం రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఒకరు మృతిచెందగా, మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే... వెలిగండ్ల మండలం పందువ నాగులవరం గ్రామానికి చెందిన ఎస్‌కె. మస్తాన్ దర్శిలో బైక్ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. స్వగ్రామం పందువనాగులవరం బైక్‌పై వెళుతున్నాడు. మరొకరు బ్రహ్మం కనిగిరి అత్తవారింటి నుంచి స్వగ్రామం చీమకుర్తి బైక్‌పై వెళ్తూ బలంగా ఢీకొన్నారు. ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఇరువురిని ఆటోలో పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మస్తాన్(21) వైద్యశాలలో మృతి చెందాడు. బ్రహ్మాన్ని ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం ఒంగోలు తరలించారు. బ్రహ్మం చీమకుర్తి ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వర్తిస్తున్నట్లు సమాచారం.

లైసెన్స్‌లు లేకుండానే టపాసుల అమ్మకాలు

పట్టించుకోని పోలీసు, రెవెన్యూ అధికారులు

నాగులుప్పలపాడు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగ అంటేనే సందడి. ముఖ్యంగా ఆ బాల గోపాలం ఎంతో ఆత్రుతగా ఎదురు చేస్తుంటారు. మహిళలు దీపాలంకరణ, చిన్నారులు టపాసులు, యువత బాణసంచాతో ఊరంతా వెలుగులు నింపుతూ ఆనందడోలికల్లో మునిగిపోతారు. దీనికి ప్రజలు రెండు మూడు రోజుల ముందుగానే టపాసులు కొనుగోలు చేస్తుంటారు. నాగులుప్పలపాడు మండలంలో దీపావళి మందులు అమ్మకాలు అనధికారంగా సాగడంపై విమర్శలు వస్తున్నాయి. దీపావళి బాణసంచా అమ్మాలంటే తగిన రుసుం ప్రభుత్వానికి చెల్లించి దుకాణాల ఏర్పాటుకు అనుమతులు పొందాలి అధికారులు సూచించిన ప్రదేశంలోనే విక్రయాలు జరపాలి. మండలంలో అందుకు విరుద్ధంగా జరిగింది. ఉప్పుగుండూరు కేంద్రంగా ఏటా భారీగా టపాసుల విక్రయాలు జరుగుతుంటాయి. ఈ ఏడాది వ్యాపారులు పలు గ్రామాల్లో తాత్కాలిక బాణసంచా వ్యాపారులను సిండికేట్‌గా ఏర్పడి లైసెన్సులు లేకుండానే అమ్మకాలు చేపట్టారు. అమ్మనబ్రోలు, తిమ్మసముద్రంతో పాటు పలు గ్రామాల్లోనే అనధికారికగా అమ్మకాలు జరిగాయి. అటు రెవెన్యూ, ఇటు పోలీసులు స్పందించకపోవడం విమర్శలు వెల్లువెత్తాయి.

అక్కడంతే!

(3వ పేజీ తరువాయి)

దృష్టికి కూడా తీసుకెళ్లారు. ఇలా తనకు అందిన ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని ఈనెల తొలివారంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రాష్ట్ర సహకారశాఖ మంత్రి అచ్చన్నాయుడుకు లేఖ రాశారు. సమగ్ర విచారణ కోసం సెక్షన్ 51 ప్రకారం విచారణ చేయాలని కోరారు. మరికొందరు ఏసీబీ విచారణ కోరుతూ ప్రభుత్వానికి ఫిర్యాదులు చేశారు. ఈ క్రమంలో పది రోజుల క్రితం విజిలెన్స్ అధికారులు బ్యాంకులో అవకతవకలపై విచారణ చేశారు. అయితే బ్యాంకులో జరిగిన అవినీతి, అక్రమాల్లో ప్రస్తుత సీఈవో కోటిరెడ్డి పాత్ర కూడా ఉందని, ఆయన అదే స్థానంలో ఉంటే విచారణ సజావుగా సాగే అవకాశం ఉండదన్న ఫిర్యాదులు కలెక్టర్‌కు వెళ్లాయి.

స్పందన కరువు

ప్రభుత్వానికి అందిన ఫిర్యాదులు, ఇక్కడి పరిస్థితిని స్వయంగా పరిశీలించిన కలెక్టర్ అన్సారియా విచారణ కొనసాగే సమయంలో సీఈవో ఇక్కడ ఉండటం మంచిది కాదన్న అభిప్రాయానికి వచ్చారు. అలా ఉంటే రికార్డుల ట్యాంపరింగ్‌కు అవకాశం కూడా ఉంటుందని భావించారు. అదేవిషయాన్ని ఆప్కాబ్ మేనేజింగ్ డైరెక్టర్‌కు తెలియజేస్తూ తక్షణం పీడీసీసీ బ్యాంకు సీఈవోను ఇక్కడ సర్వీసు నుంచి తొలగించాలని కోరుతూ ఈనెల 21న లేఖ రాశారు. బ్యాంకులో అక్రమాలపై సమగ్ర విచారణ కోసం సెక్షన్ 51 ఎంక్వయిరీ చేయించాల్సిన రాష్ట్ర సహకార శాఖ కమిషనర్‌కు కూడా అదే లేఖను పంపారు. సాధారణంగా ఇలాంటి లేఖలు కలెక్టర్ రాస్తే దాదాపు అదే రోజు చర్యలు ఉంటాయి. కానీ అందుకు విరుద్ధంగా పదిరోజులు గడిచినా ఉన్నతాధికారుల నుంచి స్పందన లేదు.

కలెక్టర్‌ను పక్కదారి పట్టించిన సహకార శాఖ అధికారులు

కలెక్టర్ లేఖ పంపేటప్పుడు సీఈవోపై తక్షణ చర్యలు తీసుకొనే అవకాశం ఉన్న బ్యాంకు పర్సన్ ఇన్‌చార్జికి దాన్ని మార్కు చేయలేదు. ప్రస్తుతం బ్యాంకు పర్సన్ ఇన్‌చార్జిగా జేసీ గోపాలకృష్ణ ఉండగా కలెక్టర్ లేఖ కాపీ ఆయనకు కూడా వెళ్లి ఉంటే సీఈవోపై తక్షణం చర్యలు ఉండేవి. అయితే బ్యాంకు పర్సన్ ఇన్‌చార్జికి సదరు లేఖ పంపే విషయంలో జిల్లా సహకారశాఖ కార్యాలయం అధికారులు కలెక్టర్‌ను తప్పుదోవ పట్టించారన్న విమర్శలు వస్తున్నాయి. బ్యాంకులో జరిగిన అవకతవకలు బయటకు రాకుండా ఉండేందుకే అధికారులు ఇలా వ్యవహరించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో విజిలెన్స్ విచారణ ఏమేరకు సజావుగా సాగుతుందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా వారంరోజులపాటు ఎటువంటి చర్యలు తీసుకోకుండా మిన్నకున్న ఆప్కాబ్ ఎండీ రెండు రోజుల క్రితం బ్యాంకు పర్సన్ ఇన్‌చార్జి పరిధిలోనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు సూచిస్తూ లేఖ రాసినట్లు తెలిసింది. తదనుగుణంగా చర్యలకు జేసీకి కలెక్టర్ సూచించినట్లు సమాచారం. అయితే సీఈవోపై ఇంతవరకూ ఎటువంటి చర్యలు లేకపోవడం గమనార్హం. అదేసమయంలో మొత్తం బ్యాంకు కార్యకలాపాలపై కీలకమైన సెక్షన్ 51 విచారణ నిర్వహించాలని సహకారశాఖ కమిషనర్‌కు అదే లేఖలో కలెక్టర్ కోరగా దానిపై ఇంతవరకూ ఎలాంటి చర్యలు లేకపోవడం ఆ శాఖ పనితీరుకు దర్పణం పడుతోంది.

కోలాహలంగా..

(3వ పేజీ తరువాయి)

తెలిపారు. తదనుగుణంగా శుక్రవారం అందజేశారు. జిల్లాలో మొత్తం 6.70 లక్షల మంది అర్హులైన లబ్ధిదారులు ఉండగా 4.80 లక్షల మంది ఈకేవైసీ చేయించుకున్నారు. అక్టోబరు 29నుంచి ఉచిత సిలిండర్ల బుకింగ్‌కు ప్రభుత్వం అనుమతి ఇవ్వగా జిల్లాలో 18,194 మంది బుక్ చేసుకోవడంతో వారికి శుక్రవారం అందజేశారు.

మంత్రితోపాటు ఇతర నేతల పంపిణీ

జిల్లావ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో మంత్రి నుంచి గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, అలాగే టీడీపీ ముఖ్యనేతల నుంచి క్షేత్రస్థాయి వరకు నాయకులు పంపిణీలో పాల్గొన్నారు. జిల్లా మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి టంగుటూరు మండలం కారుమంచి గ్రామంలో పింఛన్లు పంపిణీ చేశారు. అలాగే ఒంగోలులో జరిగిన సిలిండర్ల అందజేత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ 14వ డివిజన్‌లో సిలిండర్లు పంపిణీ చేశారు. మంత్రి స్వామి, కలెక్టర్ అన్సారియా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ మద్దిపాడు మండలం సీతారాంపురం పంచాయతీ పరిధిలో పింఛన్లు పంపిణీ చేశారు. అలాగే మండల కేంద్రమైన మద్దిపాడులో సిలిండర్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కనిగిరిలోని సచివాలయం-1పరిధిలో సిలిండర్లు పంపిణీ చేశారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి గిద్దలూరు పట్టణంలో పాల్గొన్నారు. టీడీపీ వైపాలెం ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు పెద్దారవీడు మండలం తంగిరాలపల్లిలో పింఛన్ల పంపిణీలోనూ, ఎర్రగొండపాలెం పట్టణంలో సిలిండర్ల అందజేత కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే దర్శి ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి దర్శి పట్టణంలోనే ఉదయం పింఛన్లు పంపిణీ చేశారు. మధ్యాహ్నం సిలిండర్లు అందజేశారు. ఇతర ప్రాంతాల్లో స్థానిక అధికారులు, అధికారపార్టీ నాయకుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు కొనసాగాయి.

ఎట్టకేలకు ప్రక్షాళన

(3వ పేజీ తరువాయి)

గత కొద్దిరోజులుగా అధికారులపై ఒత్తిడి నెలకొంది. ఇప్పటికే ఆర్‌ఐలుగా ఉన్నవారు కొందరు తమ సీట్లను కాపాడుకునేందుకు తీవ్రస్థాయిలో రాజకీయ పలుకుబడి ఉపయోగించారు. అదేవిధంగా ఆర్‌ఐలుగా వచ్చేందుకు ఆసక్తి చూపిన వారు తమదైన స్థాయిలోనూ సిఫార్సులు చేయించినట్లు సమాచారం. అయితే ఇరవై రోజుల నుంచి సాగిన ఆర్‌ఐల మార్పుపై చర్చకు ఎట్టకేలకు ఫుల్‌స్టాప్ పడింది. మొత్తంగా ఆదాయ వనరులు కలిగిన ఆ రెవెన్యూ సెక్షన్‌లో సీటు కోసం జరిగిన పరిణామాలు కార్పొరేషన్ కార్యాలయంలో చర్చనీయాంశంగా మారాయి.

అవినీతికి అండదండలు

(3వ పేజీ తరువాయి)

సంబంధించి కథాకమామిషు ఇది. అయితే అంతలోనే ఖజానా కార్యాలయంలో కొందరు ఉద్యోగులు ఒక పక్క, ఉద్యోగ సంఘం నాయకులు మరోపక్క రంగంలోకి దిగారు. అవినీతి ఉద్యోగులను కాపాడుకునేందుకు విశ్వప్రయత్నం చేశారు. కుదరకపోవడంతో సదరు ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తెచ్చారు. ఉన్నతాధికారులపై ఇటు ఉద్యోగ నాయకులు, అటు రాజకీయ నాయకుల ఒత్తిడి పెరగటంతో సస్పెండైన ఉద్యోగులకు తిరిగి పోస్టింగ్‌లు లభించాయి. తదనుగుణంగా చీరాలలో సస్పెండ్ అయిన ఖజానా కార్యాలయ ఉద్యోగి శుక్రవారం ఒంగోలులోని జిల్లా ఖజానా కార్యాలయంలో ఉద్యోగంలో చేరారు.

అవినీతి వ్యవహారాల రచ్చ

ఇటీవల చీరాల ట్రెజరీ కార్యాలయంలో ఉద్యోగుల అవినీతి వ్యవహారాలు తదనుగుణంగా బిల్లుల చెల్లింపులు నిలిచిపోవడం తెలిసిందే. అదేసమయంలో చీరాల ఉపఖజానా కార్యాలయంలో అవినీతికి ఆస్కారం ఉన్న పోస్టింగ్‌ల్లో ఉద్యోగుల బాధ్యతల మార్పు రచ్చకెక్కింది. అప్పటి ఎస్‌టీవో భాగ్యలక్ష్మి కార్యాలయంలోని ఉద్యోగుల బాధ్యతలను అకస్మాత్తుగా మార్చేశారు. దానిపై కొందరు ఉద్యోగులు చీరాల ఎమ్మెల్యే కొండయ్యయాదవ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో కొందరికి అన్యాయం జరిగింది, వెంటనే సరిచేయండి అంటూ ఎమ్మెల్యే కొండయ్య జిల్లా అధికారితోపాటు ఉన్నతాధికారులకు లేఖ రాశారు. ఇదేసమయంలో చీరాల ఖజానా కార్యాలయంలో లంచం ఇవ్వందే బిల్లులు మంజూరు కావడం లేదంటూ కొందరు ఫిర్యాదులు చేశారు. దీంతో ఉన్నతాధికారులు దృష్టిసారించారు. బాపట్ల కలెక్టర్ ఆగమేఘాలపై దర్యాప్తునకు ఆదేశించారు. ఆర్డీవో ఒకటి రెండు రోజులు కార్యాలయంలో తిష్టవేసి విచారణ చేశారు. నెలల తరబడి బిల్లుల చెల్లింపులు నిలిచిపోవడం నిజమేనని తేల్చారు. అందుకు అవినీతి వ్యవహారాలే కారణంగా భావించారు. అలాగే ఉద్యోగుల మధ్య అంతర్గత పోరు నడుస్తున్నమాట నిజమేనని ఆ విచారణలో తేల్చి చెప్పారు. అదే సమయంలో విభేదించుకుంటున్న ఉద్యోగులు పోటాపోటీగా రచ్చకెక్కారు. విషయాన్ని గుర్తించి ఉన్నతాధికారులు వారిపై చర్యలు తీసుకున్నారు. చీరాల ఎస్‌టీవో భాగ్యలక్ష్మితోపాటు మరో ఉద్యోగిని సస్పెండ్ చేశారు. ఆ కార్యాలయంలోని మిగిలిన ఉద్యోగులందరినీ ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ఇతర సబ్ ట్రెజరీలకు బదిలీ చేశారు.

ఉన్నత స్థాయిలో ఒత్తిళ్లు

సబ్ ట్రెజరీ ఉద్యోగులకు అండగా నిలిచే ఒక ఉద్యోగ సంఘం నాయకుడు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకుని రంగంలోకి దిగినట్లు తెలిసింది. అయితే అనుకున్న విధంగా పనులు జరగకపోవడంతో సస్పెండ్ అయిన ఉద్యోగులు బాపట్ల జిల్లాలోని కీలక ప్రజాప్రతినిధికి తెలిపారు తమ సొంతూరి టీడీపీ నాయకులను తీసుకొని ప్రజాప్రతినిధులను కలవడంతో ఆయన కిమ్మనకుండా వారికి మద్దతు తెలిపినట్లు తెలిసింది. వెంటనే సదరు ప్రజాప్రతినిధి వాళ్లకు పోస్టింగ్ ఇవ్వాలని ఉన్నతాధికారులకు సిఫార్సు చేశారు. అందుకనుగుణంగా ఉద్యోగ సంఘం నాయకులు రాష్ట్ర అధికారిపై ఒత్తిడి పెంచారు. దీంతో విచారణ అధికారి ఇచ్చిన నివేదికను పక్కన పెట్టి సదరు ఉద్యోగులకు పోస్టింగ్‌లు ఇచ్చారు. భాగ్యలక్ష్మితోపాటు మరో ఉద్యోగిని ఒంగోలులోని జిల్లా ట్రెజరీ కార్యాలయానికి పంపారు. ఉద్యోగ సంఘం నాయకుల ఆదేశాల మేరకే ముందుకు సాగే ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంటనే వారికి వారు కోరిన చోట పోస్టింగ్‌లు ఇచ్చేశారు. దీంతో ఈ వ్యవహారం ఉమ్మడి ప్రకాశం జిల్లాతోపాటు రాష్ట్రస్థాయిలో చర్చనీయాంశంగా మారింది.

‘మా ఇళ్ల సమీపంలో బ్రాందీ షాపు వద్దు’

జాతీయ రహదారిపై ఐనముక్కల గ్రామస్థులు



దర్నా చేస్తున్న ఐనముక్కల గ్రామవాసులు

పెద్దదోర్నాల, నవంబరు 1(ఆంధ్రజ్యోతి) : తమ ఇళ్ల సమీపంలో మద్యం దుకాణం నిర్వహించొద్దని ఐనముక్కల గ్రామ ప్రజలు శుక్రవారం సాయంత్రం ధర్నా నిర్వహించారు. కర్నూలు-గుంటూరు జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. సూపర్ స్పెషాలిటీ వైద్యశాలకు వెళ్లే ప్రధాన రహదారి వెంబడి మద్యం దుకాణం ఏర్పాటుకు సంబంధిత యజమానులు ప్రయత్నాలు చేస్తుండగా తెలుసుకున్న బీసీ కాలనీ వాసులు పెద్దఎత్తున ధర్నా చేశారు. ఈ క్రమంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. సమాచారం తెలుసుకున్న ఎస్సై మహేశ్ సిబ్బందితో ఘటనా స్థలానికి వెళ్లి గ్రామస్థులతో మాట్లాడారు. ఎక్కడైనా ఊరికి దూరంగా నిర్వహించుకోవాలని ప్రజలు ఎస్సై దృష్టికి తెచ్చారు. దీంతో ఎస్సై మాట్లాడుతూ లిఖితపూర్వకంగా తనకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇలా ప్రయాణికులకు ఇబ్బంది కలిగించకూడదని తెలిపారు. వారితో మాట్లాడి సర్దిచెప్పగా, ధర్నా విరమించారు.

పింఛన్ పంపిణీకి సర్వర్ కష్టాలు



ముక్తేశ్వరంలో సర్వర్ డౌన్‌తో పింఛన్ల కోసం సచివాలయం వద్ద ఎదురు చూస్తున్న వృద్ధులు

పింఛన్ల పంపిణీకి అవస్థ

పర్చూరు, నవంబరు 1(ఆంధ్రజ్యోతి) : పెన్షన్ల ప్రక్రియను త్వరిత గతిన సమర్థవంతంగా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేయటంతో అధికారులు ఉరుకులు పరుగులు పెట్టారు. శుక్రవారం ఉదయం 5గంటలకే పంపిణీ కార్యక్రమంలో పాల్గొన అధికారులకు సర్వర్ మొరాయించటంతో ప్రక్రియ అరకొరాగా సాగింది. తరుచూ సర్వర్ మొరాయింటంతో అధికారుల్లో ఒకింత ఆందోళన నెలకొంది. ఉదయం పంపిణీ కార్యక్రమం మందకొడిగా సాగినా మధ్యాహ్నం సర్వర్ పనిచేయటంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. పర్చూరు మండల పరిధిలో 96శాతం వరకు పెన్షన్లను పంపిణీ చేసినట్లు ఎంపీడీవో ప్రద్యుమ్నకుమార్ తెలిపారు. ఈవోఆర్డీ కొసనా సత్యనారాయణ పర్యవేక్షణలో సిబ్బంది పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

ఇబ్బందులు పడిన ఉద్యోగులు

బల్లికురవ, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ఒకటో తేదీనే పింఛన్ల సొమ్ము వృద్ధుల చేతికి అందించాలని ఆదేశాలు ఇచ్చినా సర్వర్ డౌన్ సమస్య కొంప ముంచింది. దీపావళి పండగ సందర్భంగా 31వ తేదీన బ్యాంకులకు సెలవు ఉండటంతో పింఛన్ల సొమ్ముకు ఇబ్బంది లేకుండా 30వ తేదీన నగదు డ్రా చేసి సిబ్బందికి ప్రభుత్వం అందించింది. శుక్రవారం ఉదయం 6 గంటల నుంచే సచివాలయ ఉద్యోగులు గ్రామాలకు చేరి పింఛన్ల పంపిణీ ప్రారంభించారు. కానీ ఉదయం 8 గంటల నుంచే సర్వర్ రాకపోవటంతో పింఛన్‌దారులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. మధ్యాహ్నం రెండు గంటల వరకు సర్వర్ పనిచేయలేదు. ఆ తర్వాత పనిచేయటంతో 85 శాతం మాత్రమే పింఛన్ల పంపిణీ జరిగింది.

సోకిలేరు ఉధృతిలో కొట్టుకుపోయి యువకుడు మృతి

సాయికృష్ణ మృతదేహం

చింతూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): అల్లూరి సీతారామ రాజు జిల్లా చింతూరు మండలం సోకిలేరు వ్యూ పాయింట్ వద్ద వాగు ఉధృతిలో కొట్టుకుపోయి అమినిగడ్డ సాయికృష్ణ(29) మృతి చెందాడు. శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ ఘటనకు సంబంధించి మృతుడి సోదరుడు రవీంద్ర తెలిపిన వివరాలు ఇలా వున్నాయి... ప్రకాశం జిల్లా కాకుటూరివారిపాలేనికి చెందిన సాయికృష్ణ, నాగసాయి, నాగార్జున, రవీంద్ర, వంశీ హైదరాబాద్‌లోని ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగాలు చేస్తున్నారు. వీరిలో వంశీ మినహా మిగిలిన నలుగురూ అన్నదమ్ముల పిల్లలు. వంశీ వీరందరికీ స్నేహితుడు. కాగా దీపావళి సందర్భంగా వచ్చిన సెలవుల నేపథ్యంలో వీరంతా పర్యాటక ప్రదేశాలను సందర్శించాలనుకున్నారు. ఈ క్రమంలో మూడు ద్విచక్ర వాహనాలపై హైదరాబాద్ నుంచి ఈ ఐదుగురు గురువారం బయల్దేరారు. శుక్రవారం ఉదయం భద్రాచలం చేరుకుని సీతారామచంద్రస్వామి దర్శనం చేసుకున్నారు. అనంతరం అల్లూరి సీతారామ రాజు జిల్లా మారేడుమిల్లి వెళ్లేందుకు నిర్ణయించుకున్నారు. దీంతో ప్రయాణం వయా చింతూరు మండలం మీదుగా సాగింది. మార్గమధ్యంలో సోకిలేరు వ్యూ పాయింట్ వద్ద ఆగారు. అప్పటికే పలువురు పర్యాటకులు సోకిలేరు వాగు నీటిలో స్నానం చేసున్నారు. అది చూసిన యువకులు కూడా వాగులో స్నానం చేయాలనుకున్నారు. ఈ క్రమంలో సాయికృష్ణ, నాగసాయి, నాగార్జున కూడా వాగులోకి దిగారు. నీటి ఉధృతికి సాయికృష్ణ కొట్టుకుపోయాడు. దీనిని గమనించిన అక్కడున్న పర్యాటకుల సహకారంతో సాయికృష్ణ మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చారు. అక్కడి నుంచి మిగిలిన నలుగురూ సాయికృష్ణ మృతదేహాన్ని చింతూరు ఏరియా ఆసుపత్రికి ఆటోలో తరలించారు. ఆసుపత్రి వైద్యులు పోలీసులకు సమాచారం అందించారు.

నిధులు మంజూరు కాగానే పనులు

బల్లికురవ, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఉప్పుమాగులూరు, నక్కబొక్కలపాడు, గుంటుపల్లి ఎత్తిపోతల పథకాలు మరమ్మతులకు గురయ్యాయని, ఆ మేరకు నిధులు మంజూరయ్యాయని చీరాల ఐడీసీ కార్యనిర్వాహక ఇంజనీరు హజరత్తయ్య చెప్పారు.

వీధి లైట్ల నిర్వహణ అస్తవ్యస్తం

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కొత్త స్తంభాలు, లైన్లు ఏర్పాటు

వీధిలైట్లు ఏర్పాటు, నిర్వహణలో మున్సిపాలిటీ విఫలం

అద్దంకి, నవంబరు1(ఆంధ్రజ్యోతి): అద్దంకి మున్సిపాలిటీ పరిధిలో విద్యుత్ లైట్ల నిర్వహణ, కొత్తవి ఏర్పాటులో అధికారులు విఫలమయ్యారని, పలు ప్రాంతాలలో చీకట్లో ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొందని ఆయా ప్రాంతాల ప్రజల తో పాటు ప్రజా ప్రతినిధులు విమర్శిస్తున్నారు. అద్దంకి ఎమ్మెల్యేగా ఉన్న గొట్టిపాటి రవికుమార్ విద్యుత్‌శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో అద్దంకి పట్టణంలో పలు కాలనీలలో కొత్త విద్యుత్ లైన్ల ఏర్పాటుతో పాటు అవసరమైన అన్ని చోట్ల కొత్తగా విద్యుత్ స్తంభాల ఏర్పాటు జరిగింది. అయితే అద్దంకి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలకు వీధిలైట్లు ఏర్పాటు చేయటం అలా ఉంచితే మరమ్మతులకు గురైన వాటిపై పూర్తి నిర్లక్ష్యం కొనసాగుతుంది. ఈ విషయాన్నే ఇటీవల జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో టీడీపీ, వైసీపీ కౌన్సిలర్‌లు మూకుమ్మడిగా ప్రశ్నించారు. రాత్రి సమయాలలో ఆయా కాలనీలలో ప్రజలు వీధుల వెంట నడిచి వెళ్లాలంటే చీకట్లో ఇబ్బంది పడే పరిస్థితి నెలకొంది. ఇక పట్టణంలో ప్రధాన కూడలి గా ఉన్న భవానీ సెంటర్‌లో ఉన్న హైమాస్ట్ లైట్లు కూడా వారం రోజులుగా మరమ్మతులకు గురై వెలగటం లేదు. కూడలి ప్రాంతంలో వాహన చోదకలు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి వీధిలైట్ల మరమ్మతులు వెంటనే చేపట్టడంతో పాటు, అవసరమైన చోట్ల వీధి లైట్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



భవానీసెంటర్‌లో వెలగని హైమాస్ట్ లైట్లు

దావా సమను / నోటీసు

CPC Under Order 5 రూలు 1 అండ్ 5 మరియు Under Order 39 రూలు 1 అండ్ 2 ప్రకారము నోటీసు

మహారాజశ్రీ కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA. No.567/2021

O.S. No.251/2021

రాయ లక్ష్మిరెడ్డి ...వాది/పిటిషనరు

Vs

మహమ్మద్ నజీర్ అహ్మద్ .. ప్రతివాది/రెస్పాండెంట్

టు,

మహమ్మద్ నజీర్ అహమ్మద్

S/o.మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, కనిగిరి గ్రామము మరియు మండలం, ప్రకాశం జిల్లా అనువారికి,

ఈ నెంబరు దావా లోని వాది/ పిటీషనరు మీపైన దావా పరిహారములు పొందగోరి శ్రీ కోర్టు నందు దావా దాఖలు చేసియున్నాడు. గనుక మీకు అక్షేపణలు ఉన్నచో తేది:19-11-2024న పగలు గం.10-30 ని.లకు మీరు స్వయముగా గాని లేదా మీ ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ వాజ్మమును తెలువుకునేది. లేని యెడల మీ వాజ్మమును శ్రీ కోర్టు వారు విచారించి మీ పరోక్షమున తీర్మానించబడునని తెలుసుకొనేది.

వాయిదా తేది 19-11-2024 మకాం: కనిగిరి

ఇట్లు: కె.యస్.బాబురావు., B.A., B.L., వాది/ పిటీషనరు తరపు అడ్వకేట్, కనిగిరి, ప్రకాశం జిల్లా. సెల్ నెం.9440843888

APSRTC

టెండరు ప్రకటన

నెం.02/797(03)/2024-DPTO(O), తేది :22-10-2024




చీర సింగారం.. చేను బంగారం!

ఇది బల్లికురవ-మార్టూరు అర్‌అండ్‌బీ రోడ్డు. వాహనాలు వెళ్లేటప్పుడు పెద్దఎత్తున దుమ్ము రేగి పంటలపై పడుతోంది. దీనివల్ల ప్రతి ఏటా కాపు రావటం లేదు. పంటలను కాపాడుకునేందుకు నక్కబొక్కలపాడు గ్రామ సమీపంలో మిర్చి రైతులు రోడ్డు మార్జిన్‌లో కర్రలు పాతి వాటికి చీరలు కట్టి కొంత మేర దుమ్మును అడ్డుకునేందుకు ప్రయత్నం చేశారు. గత ఏడాది మోటార్ పెట్టి రోడ్డుకు నీటిని పెట్టినా మళ్లీ రెండో రోజు దుమ్ము రావటంతో ఇలా చీరలు కట్టామని రైతులు చెబుతున్నారు. - బల్లికురవ, ఆంధ్రజ్యోతి



ఇంటింటికీ 'దీపం' ఇచ్చేందుకు పయనం

కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన ఉచిత సిలిండర్ల పంపిణీ ఒంగోలులో శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి ప్రారంభించడానికి ముందు పలు గ్యాస్ ఏజెన్సీల వాహనాలు ఇలా సిలిండర్ల లోడుతో బారులు తీరి ఆకర్షణీయంగా కనిపించాయి. - ఒంగోలు, ఆంధ్రజ్యోతి



పరమేశ్వరుని పూజించటానికి అత్యంత శ్రేష్టమైనదిగా భావించే కార్తీకమాసం శనివారం నుంచి ప్రారంభం కానుంది. దీంతో జిల్లాలోని పలు శివాలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, పూజలు, వనభోజనాలతో పండుగ వాతావరణం నెలకొననుంది. సంవత్సరంలోని శరదృతువులో రెండవ మాసంలో చంద్రుడు కృత్తికా నక్షత్రంలో సంచరిస్తుండటంతో దీన్ని కార్తీకమాసంగా పిలుస్తారు. సంవత్సరంలో ఏ మాసంలోను లేని విధంగా ఈ కార్తీకమాసంలో స్నాన, దాన, ఉపవాస వ్రతాలు చేస్తారు. రోజూ మహిళలు కార్తీకదీపాలు వెలిగిస్తారు. ప్రజలు భక్తి, సమైక్యతల సమ్మేళనంగా వనభోజనాలు నిర్వహిస్తారు. ఇలా కార్తీకమాసం నెలరోజులు ఎటు చూసినా ఆధ్యాత్మిక వాతావరణాన్ని కళ్ల ముందుంచుతుంది.

హరహర మహాదేవ
శంభోశంకర

- నేటి నుంచి కార్తీకమాసం ప్రారంభం
- నెలరోజులపాటు శివాలయాలకు భక్తుల శోభ
- వివిధ సంఘాల ఆధ్వర్యంలో వనభోజనాలు
- ఊపందుకోనున్న అయ్యప్ప దీక్ష ధారణలు

ఒంగోలు(కల్చరల్), నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : ఈ సంవత్సరం కార్తీక మాసం ప్రారంభం విషయంలో ప్రజల్లో కొంత గందరగోళం నెలకొంది. సహజంగా దీపావళి అమావాస్య జరుపుకున్న మరుసటిరోజు నుంచి కార్తీకమాస ప్రారంభంగా భావిస్తారు. ఆ విధంగా చూసినట్లయితే శుక్రవారం నుంచి కార్తీకమాసం ప్రారంభం కావాలి. అయితే తిథిద్వయం అంటే ఒకరోజులో రెండు తిథులు కలిసిరావటంతో ఈ సంవత్సరం కార్తీకమాసం శనివారం నుంచి ప్రారంభమైంది. ఈ మాసంలో ఇటు శివాలయాలే కాకుండా అయ్యప్పస్వామి దేవాలయాలు సైతం మాలధారులతో కళకళలాడనున్నాయి. మాలధారణకు కార్తీకమాసం ఎంతో ప్రాముఖ్యమైనది. వేలాదిమంది ఈ మాసంలోనే మాలధారణ చేస్తారు. మహిళలకు అత్యంత విశేషమైన నాగుల చవితి, సముద్రస్నానానికి ప్రాధాన్యత కలిగిన కార్తీకపౌర్ణమి సైతం ఈ మాసంలోనే వస్తాయి. ఇక సోదర సోదరీ అనురాగబంధాన్ని తెలిపే భగినీహస్తభోజనం సైతం ఈ మాసంలోనే వస్తుంది. ఇన్ని విశేషాల మధ్య ఈ రోజు నుంచి కార్తీకమాసం ప్రారంభం కానుంది.

ఆరంభంపై అయోమయం

సహజంగా ఆశ్వీయుజ అమావాస్యను దీపావళిగా జరుపుకుంటాం. ఆ మరుసటి రోజైన పాడ్యమి నుంచి కార్తీకమాసం ప్రారంభమవుతుంది. అయితే కొన్ని సందర్భాల్లో తిథిద్వయం ఏర్పడుతుంది. అంటే ఉదయం కొంతసమయం వరకు ఒక తిథి ఆ తర్వాత మరోతిథి ఉంటాయి. కార్తీకమాస ప్రారంభానికి సూర్యోదయ సమయానికి పాడ్యమి తిథి కలిగిఉండాలి. కానీ ఈ సంవత్సరం దీపావళి మరుసటిరోజైన శుక్రవారం మధ్యాహ్నం వరకు అమావాస్య ఉండి ఆ తర్వాతే పాడ్యమి ప్రవేశించింది. దీంతో శనివారం సూర్యోదయ సమయానికి పాడ్యమి ఉండటంతో శనివారం నుంచే కార్తీకమాసం ప్రారంభం అని పండితులు, పంచాగం ప్రకటించాయి. కార్తీకమాసం సందర్భంగా ఆచరించే కార్తీక స్నానాలు, మహిళలకు కార్తీక దీపారాధనలు నేటి నుంచే ప్రారంభం కానున్నాయి.

ఊపందుకోనున్న దీక్షధారణలు

కార్తీకమాసం వచ్చిందంటే అయ్యప్పస్వామి దీక్షధారులు మనకు ఎక్కువగా కనిపిస్తారు. ఈ కార్తీకమాసంలోనే అనేకమంది మాలధారణ స్వీకరిస్తారు. కార్తీకమాసంలో ప్రారంభమయ్యే అయ్యప్పస్వాముల భక్తి సందడి జనవరిలో వచ్చే సంక్రాంతి మకరజ్యోతి దర్శనం వరకు కొనసాగుతుంది. దీంతో దాదాపు రెండున్నర నెలలపాటు జిల్లాలోని పలు అయ్యప్పస్వామి దేవస్థానాలలోను, వీధుల కూడళ్లలోను ప్రత్యేకంగా పడిపూజ, భజన, భిక్ష వంటి కార్యక్రమాలు జరుగనున్నాయి. ముఖ్యంగా వీధులలో పడిపూజను, భజనను ఏర్పాటుచేసే వారు అరటిబోదెలతో అందంగా మండపాలను నిర్మిస్తారు. దీంతో ఈ అరటిబోదెల మండపాల తయారీదారులకు, భజన కీర్తనల కళాకారులకు రానున్న రెండునెలలు గిరాకీ ఏర్పడనుంది.

పలు దేవాలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు

కార్తీకమాసంలో శివాలయాలకు భక్తుల రాక ఎక్కువగా ఉంటుంది. ప్రత్యేకంగా ఈ నెలరోజులు అటు అభిషేకాలు నిర్వహించుకోవటానికి పురుషులు, ఇటు సూర్యోదయం, సూర్యాస్తమయం సమయాల్లో కార్తీక దీపారాధనలకు మహిళలు పెద్దసంఖ్యలో శివాలయాలకు తరలివస్తారు. దీంతో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆయా దేవాలయాల నిర్వాహకులు పలు ఏర్పాట్లు చేశారు. మహిళల కోసం ప్రత్యేకంగా ప్రమిదలను అందుబాటులో ఉంచటం వారికి ప్రత్యేకంగా లైన్లు ఏర్పాటుచేయటం వంటి చర్యలు తీసుకున్నారు. కార్తీకమాసంలో సోమవారానికి విశేషమైన ప్రాధాన్యత ఉంటుంది కనుక ఆ రోజున దేవాలయాలకు భక్తుల రాక ఎక్కువగా ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని కూడా వారు ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. కార్తీక పౌర్ణమి రోజున సముద్ర స్నానానికి విశేష ప్రాధాన్యతనిచ్చి భక్తులు జిల్లాలోని పలు సముద్ర తీరాల్లో స్నానాలను ఆచరిస్తారు. ఉమ్మడి జిల్లాలోని కొత్తపట్నం, కరేడు, పాకల, వాడరేవు ప్రాంతాల్లో ఆ రోజు భక్తులు వేలాదిగా స్నానాన్ని ఆచరిస్తారు.

వన భోజనాలకు అంతే ప్రాధాన్యం

ఏ మాసంలో లేని విధంగా కార్తీకమాసంలో వనభోజనాలకు విశేషమైన ప్రాధాన్యత ఉంది. గత కొన్ని సంవత్సరాలుగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో వివిధ కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, దేవాలయాల ఆధ్వర్యంలో వనభోజనాలు ఏర్పాటు చేస్తున్నారు. ముఖ్యంగా ఈ వనభోజనాలు అటు భక్తికే కాకుండా ఇటు సమైక్యతకు కూడా చిహ్నంగా నిలుస్తాయి. వన సమారాధన రోజు మహావిష్ణు స్వరూపమైన ఉసిరి చెట్టుకు, మహాలక్ష్మి స్వరూపమైన తులసిచెట్టుకు పూజచేయటం శివకేశ అబేధానికి గుర్తుగా నిలుస్తుంది.



కొత్తపట్నం వద్ద కార్తీక మాసం సందడి (ఫైల్)



కదిలించిన వృద్ధాప్యం.. కదిలొచ్చిన మానవత్వం!

సురీడు సుర్రుమని మండుతున్నాడు. తెల్లదుస్తులు ధరించిన ఓ ఉన్నతోద్యోగి శుక్రవారం తెల్లకారులో ఒంగోలులోని లాయర్‌పేటవైపు వెళుతూ సైగ చేయడంతో డ్రైవర్ అకస్మాత్తుగా కారు ఆపారు. అక్కడ ఎర్రని ఎండలో ఓ వృద్ధురాలు చిన్న బండపై కూర్చుని.. మోకాళ్లకు మోచేతులు ఆనించుకుని... ఎదురుగా పూలతో నింపిన కవర్లు పెట్టుకుని... కొనేవారి కోసం ఆశగా ఎదురుచూస్తూ కనిపించిందామె. ఆగిన కారులో నుంచి దిగి ఆమె వద్దకు నడిచి వెళ్లిన ఆ ఉన్నతోద్యోగి ఆమెను ఆప్యాయంగా పలకరించి వివరాలు ఆరా తీశారు. ముసలి వయస్సులో కుటుంబ పోషణ కోసం పడుతున్న కష్టాన్ని చెప్పిందామె. అది తెలుసుకున్న ఆయన చలించిపోయారు. ఆర్ద్రతతో గుండె బరువెక్కి. డ్రైవర్‌ను పురమాయించి నీలి రంగు రెడీమేడ్ టెంట్ తెప్పించి ఆమె కూర్చున్న వద్ద ఎండ తగలకుండా నిలిపి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆ రోడ్డులో వెళ్లేవారు ఆగి ఆ దృశ్యాన్ని చూసి ఓరా అని ఆనందంతో కూడిన ఆశ్చర్యాన్ని ప్రదర్శించారు. ఆయన సేవాగుణాన్ని కొనియాడే క్రమంలో ఆయనెవరో తెలుసుకుని షాక్‌కు గురయ్యారు. ఆ సేవామూర్తి ఎవరో కాదు జిల్లా కోర్టులో 3వ అదనపు జిల్లా న్యాయాధికారి డి.రాములు. నిరంతం ముద్దాయిలు, కేసులు, వాదనలు, తీర్పులతో బిజీగా ఉండి... విధులు తప్ప బయటి ప్రపంచంతో సంబంధం లేనట్టు ఉండే న్యాయాధికారి ఓదార్యాన్ని చూసి ఇదీ మనిషితత్వమని, ఇదే మానవత్వమని తెలుసుకుని కొద్దిసేపు ఆలోచనలో పడి అనంతరం ఎవరి దారిన వారు వెళ్లారు.

- ఒంగోలు, కార్పొరేషన్, (ఆంధ్రజ్యోతి)

ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమై
నగదు కోసం బెదిరింపు

- పోలీసులు అదుపులో నిందితుడు

ఒంగోలు క్రైం, నవంబరు 1(ఆంధ్రజ్యోతి) : సామాజిక మాధ్యమం ఇన్‌స్టాగ్రాంలో పరిచయమైన ఓ యువకుడు డబ్బుల కోసం ఓ బాలికను బెదిరిస్తున్నాడు. రూ.లక్ష ఇవ్వకపోతే ఫొటోలు మార్ఫింగ్ చేసి వైరల్ చేస్తానని చెప్పడంతో బాలిక తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కొండపి మండలానికి చెందిన హనీఫ్, ఒంగోలుకు చెందిన మైనర్ బాలికకు ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం అయ్యాడు. ఏడాదిగా వారు ఇరువురు చాటింగ్ చేస్తున్నారు. అంతేగాకుండా వారు కలిసి తిరిగారు. నిందితుడు తరచూ డబ్బులు డిమాండ్ చేస్తుండడంతో బాలిక తన ఇంట్లో ఎంత దొరికితే అంత నగదు తీసుకెళ్ళి ఇస్తుంది. అయితే ఇటీవల లక్ష రూపాయలు ఇవ్వక పోతే ఫొటోలు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేస్తానని బెదిరించాడు. ఈ విషయం బాలిక తన తల్లిదండ్రులకు తెలియడంతో పోలీసులను ఆశ్రయించారు. ప్రస్తుతం పోలీసులు ఆ యువకుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

డీఎస్సీ ఉచిత శిక్షణకు
10న స్క్రీనింగ్ టెస్టు

ఒంగోలు నగరం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): డీఎస్సీ పరీక్షకు మూడు నెలల పాటు ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 10వ తేదీన స్క్రీనింగ్ టెస్టును నిర్వహించనున్నట్లు జిల్లా షెడ్యూల్డు కులాల సంక్షేమశాఖ అధికారి ఎం.లక్ష్మానాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాంఘిక సంక్షేమశాఖ, గిరిజన సంక్షేమశాఖల ద్వారా అందించే ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఈ స్క్రీనింగ్ టెస్టును ఉంటుందని, ఈమేరకు దరఖాస్తులో తెలిపిన సెల్‌ఫోన్ నంబర్లుకు సమాచారం పంపుతామని పేర్కొన్నారు. స్క్రీనింగ్ టెస్టులో ఎంపికైన అభ్యర్థులకు ప్రభుత్వం గుర్తించిన శిక్షణ సంస్థల్లో మూడు నెలల పాటు ఉచిత శిక్షణ, వసతి భోజన వసతి కల్పిస్తారని వెల్లడించారు.





మిరుమిట్లు గొలిపిన మతాబులు

ఒంగోలులో గురువారం దీపావళి సంబరాలు అంబరాన్నంటాయి. దీపాల అలంకరణలతో ప్రతి ఇల్లూ కాంతివంతమైంది. వీధులన్నీ టపాసుల మోతతో దద్దరిల్లాయి. సుయ్‌మంటూ వెళ్లే తారాజువ్వల రవ్వలతో ఆకాశం చుక్కల తోటలా ధగధగలాడింది. మతాబుల వెలుగులు మిరుమిట్లు గొలిపాయి. -ఆంధ్రజ్యోతి, ఒంగోలు

ఒంగోలు(కల్చరల్), నవంబరు 1(ఆంధ్రజ్యోతి):జిల్లా ప్రజలు దీపావళి పండుగను గురువారం ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. లక్ష్మీ పూజ, బాణాసంచా కాల్చడం, అందంగా దీపాల వరుసను ఏర్పాటుచేయటం వంటివాటితో దీపావళిని ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రతి సంవత్సరం ఒంగోలు నగరంలో నిర్వహించే నరకాసుర దహనం కార్యక్రమం గురువారం తెల్లవారుజామున అంగరంగ వైభవంగా జరిగింది. వేలాదిమంది ప్రజలు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. ఒంగోలు ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక తాతా బిల్డింగ్స్ దగ్గర 36 అడుగుల ఎత్తైన భారీ నరకాసురుని బొమ్మను ఏర్పాటు చేసి నరకాసుర వధను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సినీ గీతాలాపన, చిన్నారుల నృత్యాలు వంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. క్లబ్ అధ్యక్షుడు తాతా బదరీనాథ్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. దీపావళి పండుగ రోజు ప్రజలు స్థానిక పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన బాణాసంచా దుకాణాల దగ్గర పెద్ద ఎత్తున బాణాసంచా కొనుగోలు చేశారు. ప్రజలు పెద్దసంఖ్యలో రావటంతో అక్కడ ఎటువంటి అసౌకర్యం, ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా పోలీసు, అగ్నిమాపక శాఖల సిబ్బంది తగిన ఏర్పాట్లు చేశారు. అటు దీపావళి పండుగ సందర్భంగా వాసవి క్లబ్ అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో స్థానిక మాతా శిశు వైద్య శాలలో రోగులకు బ్రెడ్లు, పండ్లు, పాలు పంపిణీ చేశారు. శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సేవాసంస్థ అధ్యక్షుడు డాక్టర్ మద్దాలి మాధవ రావు ఆధ్వర్యంలో చీమకుర్తిలోని బధిరుల పాఠశాలలో విద్యార్థులకు బాణాసంచా పంపిణీ చేశారు.

ఆంధ్రజ్యోతి AJC ప్రతి అవసరానికి వేగవంతమైన ఫలితం ప్రతిరోజు క్లాసిఫైడ్స్

స్థలము అమ్మబడును

ఒంగోలు నగరంలోని మంగమూరు డొంక, ఖద్దర్ ఆఫీస్ రోడ్‌లో గల 22 గదుల స్థలం అమ్మబడును. OPP. శ్రీ లక్ష్మీ హాస్టల్, ఒంగోలు. సంప్ర॥ 94410 93994, 99123 09188.
AJO-200323

WANTED

ఒంగోలు కర్నూలురోడ్డు లక్ష్మీ షాపింగ్ మాల్ ఎదురు జాకీ షోరూం నందు పనిచేయుటకు సేల్స్ బాయ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతము. సెల్ : 99898 48485.
AJO-200083

ప్లాట్లు అమ్మబడును

నెల్లూరు జిల్లా, కందుకూరు డిపో దగ్గర, సాయినగర్‌లో నూతనంగా నిర్మించిన అపార్టుమెంట్‌లో ప్లాటు 2BHK & తూర్పు ముఖం కలిగిన 36 గ. స్థలం & నూతన బైపాస్‌లో ప్లాట్లు, స్థలాలు అమ్మబడును. సంప్ర॥ 97042 50705.
AJO-210805

మధువర్షిణి మ్యారేజెస్

మధువర్షిణి మ్యారేజెస్, గత 21 సం॥లుగా అన్ని కులముల వారికి 1వ / 2వ పెండ్లి సంబంధములు కుదుర్చుచున్న అగ్రగామి సంస్థ. సంప్ర॥ తోట రవి నాయుడు (టీచర్), అన్నవరప్పాడు, 4వ లైను, ఒంగోలు,సెల్: 9392192193.
AJO-200084

PLOT FOR SALE

చీరాల - ఉడ్ నగర్‌లో ఇండ్ల మధ్యలో తక్షణమే నిర్మాణానికి అనువైన 6 సెంట్లు ఖాళీ స్థలము మున్సిపల్ వాటర్ కనెక్షన్‌తో అమ్మకమునకు కలదు. Cell : 98489 11566
AJB-194353

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు,చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి దినపత్రిక ద్వారా ఇప్పుడు మీ ఆత్మీయులకు ప్రకటనలతో మరింత చేరువకండి.
జన్మదిన శుభాకాంక్షలు | వివాహ/షష్టిపూర్తి శుభాకాంక్షలు
విదేశీయాన / స్వదేశాగమన శుభాకాంక్షలు | లీగల్ నోటీసులు బ్యాంకు ప్రకటనలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు | మొదలగు అన్ని రకముల పత్రికా ప్రకటనలకు మీ ఏరియాలోని మా ప్రతినిధిని సంప్రదించండి. ప్రతి ప్రకటనపై GST 5% అదనం.
ఒంగోలు : 99854 11071, 97036 18694, 99854 11483
చీమకుర్తి : 96525 55752
చీరాల : 99859 21376
మార్కాపురం : 99859 21358
కందుకూరు : 97036 18697
కనిగిరి : 99854 11483
గిద్దలూరు : 99859 21358
ఆంధ్రజ్యోతి దినపత్రిక కొరకు సంప్ర॥ 9985411484

మహనీయుల విగ్రహాల శుద్ధి



పూలే విగ్రహాన్ని శుభ్రం చేస్తున్న కార్మికులు

ఒంగోలు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మహనీయుల విగ్రహాలకు శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరంలోని పలు రాజకీయ, దేశ నాయకులు, చరిత్రకారులు, పోరాటయోధులు వంటి విగ్రహాలను ప్రతి నెలా 1వ తేదీన నీటితో శుభ్రం చేయిస్తున్నారు. అందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కమిషనర్ వెంకటేశ్వరరావు ఆదేశాలతో శానిటేషన్ యంత్రాంగం నగర పరిధిలోని ఒంగోలు, పేర్నమిట్ట, కొప్పోలు, పెళ్ళూరు, వెంగముక్కలపాలెంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

- ఒంగోలు, కార్పొరేషన్ (ఆంధ్రజ్యోతి)

రేపు జిల్లా కబడ్డీ అసోసియేషన్ సమావేశం

ఒంగోలు(రూరల్), నవంబరు1 (ఆంధ్రజ్యోతి): జిల్లా కబడ్డీ అసోసియేషన్ సమావేశం ఈనెల 3వ తేది ఉదయం 10.30 గంటలకు ఒంగోలు సౌత్ బైపాస్ రోడ్డు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ దగ్గర ఆస్థాన ఫంక్షన్ హాలులో జరుగుతుందని అధ్యక్షుడు కుర్రా భాస్కరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు జి.వెంకటరెడ్డి, కార్యదర్శి వై.శ్రీకాంత్ పాల్గొంటారన్నారు.

10 మద్యం సీసాలు స్వాధీనం



మద్యం బాటిళ్లతో ఎస్ఐ, ఏఎస్ఐ

సంతనూతలపాడు, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): పి.గుడిపాడు గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మహిళను పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఎస్ఐ వి.అజయ్‌కుమార్ తెలిపిన సమాచారం మేరకు.. గ్రామానికి చెందిన ఓ మహిళ మద్యం బాటిళ్లను అక్రమంగా విక్రయిస్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు దాడిచేసి పట్టుకున్నారు. ఆమె వద్ద నుంచి 10 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఏఎస్ఐ వెంకట్రావు కేసు నమోదు చేశారు.

తహసీల్దార్‌ను నియమించాలి



డీఆర్వోకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఒంగోలును నగర పాలక సంస్థ ఏర్పాటు చేసిన తర్వాత సమస్యలు మరింత అధికమయ్యాయని సీపీఐ నాయకులు ఆరోపించారు. స్థానిక కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లా రెవెన్యూ అధికారి చిన్నఓబులేషును కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పుటూరి ప్రకాశరావు మాట్లాడుతూ గత ఏడాది జూలైలో ఒంగోలు రూరల్, ఒంగోలు అర్బన్ మండలాలుగా విభజిస్తూ జీవో జారీ చేయడమే కాకుండా సిబ్బందిని కూడా నియమించారన్నారు. కానీ నేటికి రెండు మండలాలకు కలిపి ఒకే తహసీల్దార్ పనిచేస్తున్నారని తెలిపారు. వెంటనే ఒంగోలు రూరల్ మండలానికి తహసీల్దార్‌ను నియమించాలని కోరారు. నగర పాలక సంస్థలో అనేక సమస్యలు తిష్ట వేశాయని, వాటిని పరిష్కరించాలని చెప్పారు. పోతురాజుకాలువ ఆధునీకరణతో పాటు డ్రైనేజీ వ్యవస్థ, టిడ్కో గృహ సముదాయం సమస్యలను పరిష్కరించాలన్నారు. మంచినీటి సమస్యతో పాటు రోడ్లు, పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని, నగరంలో ఇష్టారీతిన వాగులు, కుంటలు, డొంకలు, ఆక్రమణలు జరిగాయన్నారు. వాటన్నింటిని సరిచేయాలని డీఆర్వోను కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎస్‌డీ.సర్దార్, కైలా అజయ్ తదితరులు పాల్గొన్నారు.

9,10 తేదీల్లో హేతువాద సంఘం మహాసభలు



మాట్లాడుతున్న వెంకటసుబ్బయ్య

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులో ఈనెల 9,10వ తేదీల్లో జరగనున్న ఏపీ హేతువాద సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు నార్నె వెంకటసుబ్బయ్య పిలుపునిచ్చారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తరతరాలుగా సమాజంలో పాతుకపోయిన మూఢనమ్మకాలను నిర్మూలించేందుకు దశాబ్దాలుగా హేతువాద సంఘం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే జరిగే ఈ మహాసభలకు సీనియర్ పాత్రికేయులు కె.శ్రీనివాస్, పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పాళ్ళ సుబ్బారావు, మానవ వికాస వేదిక అధ్యక్షుడు బి.సాంబశివరావు, ప్రొఫెసర్ కొడాలి శ్రీనివాస్, విజ్ఞాన దర్శిని అధ్యక్షుడు రమేష్, నాస్తిక కేంద్రం డాక్టర్ సమరం, డాక్టర్ బీరం సుందరరావు తదితరులు హాజరవుతారన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ మహాసభల్లో అన్ని వర్గాల ప్రజలతో పాటు మేధావులు, విద్యావంతులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో వంగవోలు నాగేశ్వరరావు, ఉప్పుటూరి ప్రకాశరావు, ఎంకే.బేగ్, రంగారెడ్డి, నజీర్, చందు తదితరులు పాల్గొన్నారు.

టీకాల వివరాలను నమోదు చేయాలి

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : గర్భిణులకు, శిశువులకు సంబంధించిన టీకాల వివరాలు యూవీఎస్ పోర్టర్, రిజిస్టర్‌లో నమోదు చేయాలని డీఎంహెచ్‌వో డాక్టర్ సురేష్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో ఆదేశించారు. ఈ మేరకు వైద్యశాఖ అధికారులు , సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

రేపు కార్తీక మాస వనభోజనం

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : జంగం సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఫ్యాన్సీ గూడ్స్‌మర్చంట్స్ అసోసియేషన్ హాలులో కార్తీక మాస వనభోజన సమారాధన నిర్వహిస్తున్నట్లు సంఘం సెక్రటరీ సీహెచ్.శివప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యఅతిథిగా జిల్లాగౌరవాధ్యక్షుడు పావళ్ళ శివప్రసాద్ హాజరవుతారన్నరు. ఒంగోలు మండలం, నగరం, టంగుటూరు, సంతనూతలపాడు, చీమకుర్తి, కొత్తపట్నం, సింగరాయకొండ మండలాలకు చెందిన జంగం సభ్యులందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

టీడీపీ సభ్యత్వం ఒక భరోసా

సంతనూతలపాడు, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): టీడీపీ సభ్యత్వం తీసుకోవడం ఒక భరోసావంటిదని ఎస్సీసెల్ కార్యదర్శి ఆర్.అంకారావు పేర్కొన్నారు. గురువారం సంతనూతలపాడులో 325 మందికి పార్టీ సభ్యత్వం ఇప్పించారు.

GENERAL NOTICE

Under the instructions of our clients **1) Smt. Tenali Rama Devi, W/o. Subbarao, 2) Smt. Tenali Anjamma, W/o. Sheshaiah, 3) Pappu Vijaya Lakshmi, W/o. Vijaya Babu,** and **4) Dhanisetty Venkata Rao, S/o. Subbarao** we issue the General Notice to the public.

That our client parents purchased the schedule land from Parchuri Venkatarao S/o. Dharmaiah **on 27-1-1972** at Guntur registration office under **Doc.No. 2502/1972.**

In this connection we submit that **on 31-10-2024,** the above said document was brought to our consil Alapati Vivekananda Advocate, Room No.1, 'B' Block, Nyayavadisadan, Ongole. We further submit that when we went to Xerox copier shop for obtaining Photoshop copy of the above said document, in connection with some court work, we lost the original copy of the **Doc.No. 2502/1972.** We put our sincere effort to traceout the above said document, but the said document not traced anywhere so far. We therefore request you, by anyone, find the Doc. No. 2502/1972, please handover to the following address.

PROPERTY SCHEDULE :

Guntur District- Guntur Sub District – Guntur District Parishat area - Ramachandrapura Agraharam – Patta No. 1053 – Paimaishi No.30 – D.No.9/2 – Ac.1-05 cents land in which purchased and sell Plot Nos. 7,8,9,10,17,18,19,20 in single extent, with in the following boundaries an extent of 2061.8/9 Sq. yards or 1683.272 Sq. meters of site

bounded by: East : Joint road left for way 30 feet, **South:** 30 feet width road left for way site177.3ft., **West:** Plot Nos.11,16 belongs to Morasa Satyanarayana site103.0ft., **North:** 20 feet width road left for road side 180.6ft.

ALAPATI VIVEKANANDA, SK.MOBEENA, G.MARIYARAJU, K. PRAVALLIKA,
Advocates, Santhapeta Ext., 2nd lane, Annavarappadu, Ongole, Cell No: **9390410747.**

ONGOLE,
Dt. 01-11-2024

ఇచ్చిన హామీలన్నీ అమలు

- పింఛన్ సొమ్మును పెంచి ఒకటో తేదీనే ఇస్తున్నాం
- మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు
- ఎస్సీ కార్పొరేషన్ ద్వారా త్వరలో సబ్సిడీ రుణాలు
- మంత్రి డాక్టర్ స్వామి
- వృద్ధులనూ మోసం చేసిన ఘనుడు జగన్ అంటూ ధ్వజం



మన్నం కళారావుకు పింఛను నగదు ఇస్తున్న మంత్రి స్వామి

టంగుటూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. పింఛన్ల పెంపుపై మాటతప్పి వృద్ధులను కూడా మోసం చేసిన ఘనుడు మాజీ ముఖ్యమంత్రి జగన్ అని ధ్వజమెత్తారు. తాము ఆయనలాగా కాకుండా ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తున్నామన్నారు. మండలంలోని కారుమంచిలో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్‌లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూపర్ సిక్స్ ద్వారా జగన్‌కు సూపర్ స్ట్రోక్ ఇస్తామన్నారు. మాది మంచి ప్రభుత్వమని, వైసీపీది ప్రజలను ముంచిన ప్రభుత్వమని విమర్శించారు. పింఛన్ల పెంపుపై మాట తప్పిన జగన్‌కి సొంత తల్లి, చెల్లిని మోసం చేయడం ఒక లెక్కా అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ ప్రతి నెలా 1వ తేదీనే పింఛన్లు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. దీపం పథకం కింద రాష్ట్రంలో 1.48 కోట్ల మంది మహిళలకు ఉచితంగా 3 గ్యాస్ సిలెండర్లు ఇస్తామన్నారు. గుంతలు లేని రోడ్లు అనే కార్యక్రమాన్ని శనివారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభిస్తున్నట్లు స్వామి చెప్పారు. దీనికోసం రూ.800 కోట్లు మంజూరు చేశామన్నారు. సొంత వాహనం కలిగిన ప్రతి ఒక్కరికీ వారి గృహ నిర్మాణ అవసరాలకు ఉచితంగా ఇసుకను ఇస్తున్నామని తెలిపారు. సొంత వాహనం లేని వారికి ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు ఉచితంగా సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం నిర్దేశించిన ధర కంటే అధికంగా వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసిందని మంత్రి విమర్శించారు. వచ్చే నెలలో 50వేల సబ్సిడీతో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన వారికి రుణాలు మంజూరు చేస్తామని తెలిపారు. కొండపి నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలకు కృష్ణా జలాలు అందించేందుకు రూ.450 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జి.ఆంజనేయులు, ఎంపీడీవో దేవసేనకుమారి, టీడీపీ మండల అధ్యక్షుడు విజయకుమార్, మేడికొండ రవీంద్ర, ఈదర ప్రభాకర్ పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే బీఎన్



సీతారామపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

మద్దిపాడు, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సీతారామపురం బీసీకాలనీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు రూ.4 వేల పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం మండల నాయకులతో టీడీపీ సభ్యత్వ నమోదుపై సమావేశం నిర్వహించారు. రాష్ట్ర సెక్రటరీ అడకా స్వాములు, మండల అధ్యక్షుడు మండవ జయంత్‌బాబులు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ మండవ శివానందరావు, డీఆర్‌డీఏ పీడీ వసుంధర, ఎంపీడీవో వి.జ్యోతి, మారెళ్ల హరికుమార్, దేవభక్తుల ప్రసాద్, పాటిబండ్ల అజయ్‌బాబు, చుండూరి రఘురాం, మండవ గోపీచంద్, ముళ్లూరి మురళి, దాసరి రమేష్, దొప్పా శేషయ్య, రెబ్బవరపు ప్రభాకర్, అనిల్ పాల్గొన్నారు.

సంతనూతలపాడులో..

సంతనూతలపాడు: మండలంలోని లబ్ధిదారులకు అధికారులు, నాయకులు శుక్రవారం వేకువజాము నుంచే పింఛన్లు పంపిణీ చేశారు. సంతనూతలపాడు టీడీపీ మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, ఎంపీడీవో డి.సురేష్‌బాబు, తహసీల్దార్ వి.ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో పింఛన్లు అందజేశారు. రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల సంక్షేమం కోసం దీపం-2

- హౌసింగ్ పీడీ శ్రీనివాసప్రసాద్
- సిలిండర్ల అందజేత



గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తున్న నాయకులు



గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తున్న హౌసింగ్ పీడీ శ్రీనివాసప్రసాద్, రామయ్యచౌదరి

కొండపి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం దీపం-2 పథకాన్ని అమలు చేస్తున్నదని హౌసింగ్ పీడీ, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస ప్రసాద్ అన్నారు. కొండపిలోని హెచ్‌పీ గ్యాస్ గోడౌన్ వద్ద లబ్ధిదారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా దీపం-2 పథకం గురించి పీడీ లబ్ధిదారులకు వివరించారు. కొండపి ఏఎంసీ మాజీ చైర్మన్ గొర్రెపాటి రామయ్యచౌదరి మాట్లాడుతూ గతంలో చంద్రబాబు దీపం పథకం అమలు చేయడం ద్వారా మహిళలకు కట్టెల పొయ్యిల బాధల నుంచి విముక్తి లభించిందన్నారు. తిరిగి దీపం-2 ద్వారా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నారన్నారు. పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ పి.మురళి, హౌసింగ్ డీఈ సత్యన్నారాయణ, ఎంపీడీవో రామాంజనేయులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ శివరామకృష్ణ, హెచ్‌పీ గ్యాస్ డీలర్స్ బిజ్జాల ప్రణీత్, ఎం.ప్రతాప్, టీడీపీ నాయకులు కొర్రపాటి వసంతరాయుడు, చాగంరెడ్డి నరసారెడ్డి, తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, దామా మురళి, బూదవాటి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరులో..

టంగుటూరు: మహిళల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ మండల అధ్యక్షుడు కామని విజయ్‌కుమార్ అన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీని టంగుటూరులో ప్రారంభించారు. సంక్రాంతి నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆతర్వాత మిగిలినవి ఒక్కొక్కటిగా అమల్లోకి వస్తాయన్నారు. మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలన్నింటినీ తీర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మాజీ సర్పంచ్ బెల్లం జయంత్‌బాబు మాట్లాడుతూ సూపర్‌సిక్స్ పథకాలన్నీ కచ్చితంగా అమలవుతాయన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు బెజవాడ వెంకటేశ్వర్లు, తెలుగు మహిళ ఒంగోలు పార్లమెంట్ అధికారప్రతినిధి తోకల భారతి పాల్గొన్నారు.

పోస్టర్‌రహిత నగరంగా ఒంగోలు : కమిషనర్



పోస్టర్ల తొలగింపును పరిశీలిస్తున్న కమిషనర్

ఒంగోలు కార్పొరేషన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): అమృత్ సిటీలో భాగంగా పోస్టర్ రహిత నగరంగా ఒంగోలును తీర్చిదిద్దనున్నట్లు కమిషనర్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు నగరంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర ప్రహరీలపై అంటించిన పోస్టర్‌లను తొలగించే పనులు చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం కమిషనర్ మాట్లాడుతూ అమృత్ సిటీగా ఎంపికైన నగరాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ, ప్రైవేటు భవనాలపై పోస్టర్లు లేకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ విషయాన్ని గమనించి పలువురు తమ కార్యకలాపాలకు సంబంధించిన పోస్టర్లు, రాజకీయ పోస్టర్లు, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాల పోస్టర్లు, విద్యాసంస్థల పోస్టర్లు తదితరాలు అంటించకూడదని చెప్పారు. కార్పొరేషన్ నిబంధనలు అతిక్రమించినట్లయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే నగరంలో రోడ్లపై చెత్త లేకుండా పరిశుభ్రమైన నగరంగా మార్చనున్నట్లు తెలిపారు. రోడ్లపై ఎలాంటి చెత్తా చెదారాలు వేయకూడదని, అలాగే ఇంటిలోని చెత్తను కార్పొరేషన్ ఆధ్వర్యంలో గృహాల వద్దకు వచ్చే వాహనాలలో వేయాలన్నారు. ప్లాస్టిక్ నిషేధించామని, అందువల్ల ప్రజలు, వ్యాపారులు ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని నిలిపివేయాలని ఆయన కోరారు.

చీమకుర్తిలో సీపీఎం జిల్లా మహాసభలు

- జిల్లాకార్యదర్శి హనీఫ్

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : సీపీఎం జిల్లా మహాసభలు డిసెంబరు 13వతేదీ నుంచి మూడు రోజుల పాటు చీమకుర్తిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ తెలిపారు. శుక్రవారం స్థానిక సుందరయ్యభవన్‌లో మహాసభల పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈనెల 8నుంచి 14వ తేదీ వరకు ప్రచార కార్యక్రమాలు, 15న తహసీల్దార్ కార్యాలయాలు, కలెక్టరేట్ ఎదుట ధర్నాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 11మండలాల్లో తీవ్ర వర్షాభావం ఉందని నివేదికలు చెప్తున్నా ఒక్క మండలం కూడా కరువు జాబితాలో చోటు సంపాదించకపోవడం పాలకుల వైఫల్యానికి నిదర్శనమన్నారు. డిసెంబరు 13వతేదీ సాయంత్రం చీమకుర్తిలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరరావు, కారుసాల సుబ్బరావమ్మ, కె.ఉమామహేశ్వరరావు పాల్గొంటారని, 14,15 తేదీల్లో ప్రతినిధుల సభలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో జీవీ.కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, పూనాటి ఆంజనేయులు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కేబుల్ ఆపరేటర్‌ను బెదిరించి..వాటాలు పంచుకుని..

భయబ్రాంతులకు గురిచేసిన వైసీపీ నాయకులు ● బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు

ఒంగోలు క్రైం, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): ఒంగోలులో కేబుల్ ఆపరేటర్‌పై దౌర్జన్యం చేసి అతని వద్ద బలవతంగా సంతకాలు తీసుకొని వాటాలు పంచుకున్నారు వైసీపీ నేతలు. మాజీ మంత్రి వద్ద ఉన్న ద్వితీయశ్రేణి నాయకుల నిర్వాహకం ఇదీ. అప్పట్లో పోలీసులను ఆశ్రయించినా పట్టించుకున్న పాపాన పోలేదు. వివరాలలోకి వెళితే.. ఒంగోలు నగరంలో కేశవరాజు అనే కేబుల్ ఆపరేటర్ బిలాల్‌నగర్, కేశరాజుకుంటలో కేబుల్ నిర్వహిస్తుంటారు. వైసీపీ నేతల అండతో కొంతమంది నాయకులు బలవంతంగా ఆ ప్రాంతంలో కేబుల్‌ను స్వాధీనం చేసుకునేందుకు కేశవరాజును బెదిరించారు. కేబుల్‌తో నీకు సంబంధం లేదని, అభ్యంతరం చెబితే చంపేస్తామని బెదిరించారు. దీంతో కేశవరాజు భయపడి వైసీపీ నాయకులతో రాజీ కుదుర్చుకున్నాడు. అక్కడ వచ్చే 50శాతం ఆదాయం తమకే చెందాలని హుకుం జారీ చేశారు. ఈక్రమంలో సుమారు రూ.3.50లక్షలు తన వద్ద తీసుకున్నారని, అంతేగాకుండా ప్రతినెలా 50శాతం ఆదాయం ఇవ్వాలని బెదిరించారని బాధితుడు కేశవరాజు గతంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈక్రమంలో తనను కులం పేరుతో దూషించి భయబ్రాంతులకు గురి చేశారని శుక్రవారం ఎస్పీ దామోదర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. దీంతో అప్పటి నుంచి వైసీపీ నాయకుల ఒత్తిడిని తట్టుకోలేక, వారికి అడిగినంత డబ్బులు ఇవ్వలేక మానసికంగా బాధపడుతూ ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు బాధితుడు కేశవరాజు తెలిపారు. ఒంగోలు తాలుకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆయుర్వేద వైద్యం పేరుతో మోసం

- మహిళ తరుపున బంధువుల ఆందోళన

ఒంగోలుక్రైం, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): ఆయుర్వేద వైద్యం పేరుతో మోసం చేశారంటూ ఓ మహిళ తరుపున బంధువులు ఆందోళనకు దిగారు. ఈ సంఘటన ఒంగోలు నగరం సంతపేటలో శుక్రవారం రాత్రి జరిగింది. స్థానిక ఓ ఆయుర్వేద వైద్యశాలలో బాడీ మసాజ్ చేయించుకునేందుకు ఓ మహిళ వెళ్ళింది. అయితే ఆమెకు మసాజ్ చేస్తుండగా వీడియో తీస్తున్నారని అనుమానం రావడంతో తన బంధువులకు సమాచారం ఇచ్చింది. దీంతో వారు అక్కడకు వచ్చి ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న టూటౌన్ సీఐ శ్రీనివాసరావు ఇరువర్గాలను పిలిపించి మాట్లాడుతున్నారు. మహిళ ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు.

11,12తేదీల్లో ఎల్ఐసీ ఏజెంట్ల రాష్ట్ర సమావేశాలు

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : ఎల్ఐసీ ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా కౌన్సిల్ సమావేశాలు ఈనెల 11,12వ తేదీల్లో ఒంగోలులో నిర్వహిస్తున్నట్లు డివిజన్ అధ్యక్షుడు బెజవాడ శివయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ రంగంలో అనేక మార్పులను తెచ్చేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. దీనివల్ల ఎల్ఐసీకి, ఏజెంట్లకు అనేక నష్టాలు జరుగుతాయని చెప్పారు. వీటికి వ్యతిరేకంగా ఏజెంట్ల రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏజెంట్లు, పాలసీదారులు, దాతలు తమవంతు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, యూనియన్ నాయకులు కె.బాలచంద్రం, బి.వెంకట్రావు, బి.వెంకటరమణయ్య, ఎం.తిరుపతినాయుడు పాల్గొన్నారు.

మీటర్ రీడర్ల సమస్యలను పరిష్కరించాలి

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పనిచేస్తున్న మీటర్ రీడర్ల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. స్థానిక మల్లయ్యలింగం భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్మార్ట్‌మీటర్ల రూపంలో రీడర్లకు ముప్పు ఏర్పడిందన్నారు. మీటర్‌రీడర్ల కుటుంబాలు రోడ్డున పడకుండా ఉండేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో శ్రీరామ్ శ్రీనివాసరావు, కె.అంజయ్య, కె.సిద్దయ్య, సాజిద్, సతీష్‌కుమార్, సయ్యద్‌హుస్సేన్, మాల్యాద్రి, జి.నారాయణ, పిచ్చయ్య పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

సంతనూతలపాడు, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎం నరసింహారావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. వారు ఈనెల 3,4,5 తేదీల్లో నెల్లూరు జిల్లాలో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈమేరకు విద్యార్థులను పీఈటీ రవికుమార్, ఎస్ఎంసీ చైర్మన్ ఎ.బ్రహ్మయ్య కలిసి అభినందించారు.

ఖోఖో పోటీలకు.. గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు సంతనూతలపాడు జడ్పీహైస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎం ప్రమోద తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పీడీలు శ్రీనివాసరెడ్డి, మల్లికారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కామేపల్లి విద్యార్థి ఎంపిక

జరుగుమల్లి (కొండపి), నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కామేపల్లి హైస్కూల్ విద్యార్థి పల్లపు అభిలాష్ ఎంపికయ్యారు. ఇటీవల నెల్లూరు జిల్లా కందుకూరు టీఆర్ఆర్ కళాశాలలో జరిగిన ప్రకాశం జిల్లా స్థాయి అండర్-14, 17 అథ్లెటిక్స్ పోటీలో అభిలాష్ పాల్గొన్నారు. 100 మీటర్ల పరుగుపందెంలో రెండో స్థానం, 200 మీటర్లలో ప్రథమ స్థానం, ఫోర్ ఇన్ టూ హండ్రెడ్ రిలేలో ఉత్తమ ప్రతిభ కనపరిచారు. ఈనెల 6నుంచి 8 వరకు ఏలూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో అభిలాష్ పాల్గొననున్నాడు. కాగా శుక్రవారం స్కూల్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆయన్ను హెచ్‌ఎం ఎల్.అనూరాధ, పీడీ నర్రా కోటేశ్వరరావు, విద్యా కమిటీ చైర్మన్ పూర్ణచంద్రరావు అభినందించారు.

సీపీఎం చీమకుర్తి మండల కార్యదర్శిగా ఆంజనేయులు

చీమకుర్తి, నవంబరు1(ఆంధ్రజ్యోతి) : చీమకుర్తి మండల సీపీఎం నూతన కార్యదర్శిగా పల్లాపల్లి ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మండల మహాసభల సందర్భంగా నూతన కార్యవర ఎన్నికలను నిర్వహించారు. కార్యదర్శి వర్గ సభ్యులుగా పూసపాటి వెంకట్రావు, క్రిస్టిపాటి చిన్నపురెడ్డి, బెజవాడ శ్రీనివాసరావు, తొట్టెంపూడి రామారావు, సభ్యులుగా శీలం ఆదినారాయణ, బొడ్డు ఓబులేషు, శ్రీనివాసరెడ్డి, కొండయ్య, పద్మ, శ్రీనులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలను ఆమోదించారు.

పింఛన్ల పంపిణీలో చీమకుర్తి ఫస్ట్



పింఛను అందజేస్తున్న కమిషనర్

చీమకుర్తి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలో సామాజిక పింఛన్ల పంపిణీని శుక్రవారం అధికారులు యుద్ధప్రాతిపదికన చేపట్టారు. తొలిరోజే 96శాతంకు పైగా పంపిణీ చేసి చీమకుర్తి మున్సిపాలిటీ జిల్లాలోనే ప్రథమస్థానం పొందిందని కమిషనర్ వై.రామకృష్ణయ్య తెలిపారు. పట్టణంలో 2,662మంది లబ్ధిదారులు ఉండగా తొలిరోజే 2,515మందికి నగదు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.

అంబరాన్నంటిన దీపావళి సంబరాలు

చీమకుర్తి, నవంబరు (ఆంధ్రజ్యోతి) : దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని చీమకుర్తి పట్టణం, మండల పరిధిలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. టపాసులు, బాణసంచాను పెద్దఎత్తున పేల్చి సంబరాలు జరుపుకున్నారు. పట్టణంలోని బూచేపల్లి గృహంలో జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డిలు కుటుంబసభ్యులతో కలిసి దీపావళి సంబరాలు జరుపుకున్నారు .పలు దేవాలయాల్లో జరిగిన వేడుకల్లో భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

టంగుటూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక ఐవోసీ ప్రాంగణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికుల కోసం యూనియన్ నిర్విరామ పోరాటాలు చేసిందన్నారు. ఏఐటీయూసీ నాయకుడు ఎస్‌డీ సర్దార్ మాట్లాడుతూ ఐక్య పోరాటాలతోనే ఏదైనా సాధించవచ్చని, కార్మికుల సమస్యల పరిష్కారానికి యూనియన్ పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు శ్రీరామ్, ఐవోసీ ట్యాంకర్ డ్రైవర్స్ యూనియన్ నాయకుడు శ్రీనివాసులు, కార్మికులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్ట్

పొన్నలూరు (కొండపి), నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మాలెపాడు గ్రామ శివార్లలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై ఎస్సై అనూక్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది దాడి చేశారు. ఇద్దరు జూదరులను అరెస్టు చేశారు. వారి వద్ద రూ.2,100 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

శ్రీచైతన్య విద్యార్థుల విజయకేతనం

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): స్థానిక లాయర్‌పేటలోని శ్రీచైతన్య ఒలంపియాడ్ స్కూలు విద్యార్థులు ఆలిండియా స్థాయిలో నిర్వహిస్తున్న నాలెడ్జ్ అసిస్మెంట్ టెస్ట్ లెవల్-1లో విజయకేతనం ఎగురవేశారు. మాథ్స్ విభాగంలో 27మంది, ఫిజిక్స్ విభాగంలో 29, కెమిస్ట్రీలో 20మంది విద్యార్థులు ఎంపికై లెవల్-2కు అర్హతసాధించారు. ఈ సందర్భంగా స్కూలులో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు. బ్రాంచ్ ప్రిన్సిపాల్ అపర్ణ శిరీష, డీన్ వై.శ్రీనివాసరావు, రీజనల్ ఇన్‌చార్జి వై.అనిల్‌కుమార్, కో ఆర్డినేటర్ జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అనుమతించిన మేరకే పొగాకు పండించాలి

కొండపి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): బోర్డు అనుమతించిన మేరకే రైతులు పొగాకు పండించాలని కొండపి వేలం కేంద్రం ఇన్‌చార్జి నిర్వహణాధికారి జె.తులసి సూచించారు. స్థానిక వేలం కేంద్రంలో శుక్రవారం రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని కోరారు. సమావేశంలో దర్శి కేవీకే శాస్త్రవేత్త టి.వెంకటేశ్వరరెడ్డి, మండల వ్యవసాయాధికారి డి.విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

డిసెంబరు ఆఖరుకు సిలబస్ పూర్తి చేయాలి : డీఈవో



భోజనం రుచిచూస్తున్న డీఈవో కిరణ్‌కుమార్

జరుగుమల్లి (కొండపి), నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి బోధించే ఉపాధ్యాయులు డిసెంబరు నెలాఖరుకు సిలబస్‌ను పూర్తి చేయాలని డీఈవో కిరణ్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం మండలంలోని కె.బిట్రగుంట ఉన్నత పాఠశాలను సందర్శించారు. స్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయుల నుంచి పరీక్షల సన్నద్ధత ప్రణాళికను తీసుకున్నారు. ప్రతి ఉపాధ్యాయుడు ఇద్దరు, ముగ్గురు విద్యార్థులను దత్తత తీసుకుని వారు ఆ సబ్జెక్టులో, మార్కుల్లో ప్రథమ స్థానంలో నిలిచేవిధంగా కృషి చేయాలని సూచించారు. ఎంఈవోలు బత్తుల నాగేంద్రవదన్, డోలా శ్రీనివాసరావు, హెచ్‌ఎం కె.లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం దహనం

● మద్యం మత్తులో వ్యక్తి నిర్వాకం


కాలిపోయిన బైకు

కంభం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : తాగిన మైకంలో ఓ మందుబాబు తన ద్విచక్ర వాహనాన్ని తానే తగలబెట్టుకున్నాడు. ఈ ఘటనకు సంబంధించి కంభం ఎస్సై నరసింహారావు కథనం ప్రకారం, మల్లేష్ అనే వ్యక్తి తన స్నేహితుడు కృష్ణ వద్ద ద్విచక్ర వాహనాన్ని తీసుకుని వినియోగించుకుంటున్నాడు. ఈ క్రమంలో గురువారం రాత్రి పూటుగా మద్యం సేవించాడు. రాత్రి 11.30 గంటల సమయంలో కంభం పట్టణంలోని సాయిబాబా గుడి సమీపంలోని స్వగృహానికి వెళుతున్నాడు. కోనేటివీధి వద్ద వాహనాన్ని ఆపి తన వాహనాన్ని తానే తగలబెట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. అయితే మల్లేష్ మాత్రం తాను ఇంటికి వెళ్లగా తన వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు తగలబెట్టినట్లు పేర్కొన్నారు.

ఐదుగురు జూదరుల అరెస్టు

గిద్దలూరు టౌన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : మట్కా ఆడుతున్న ఐదుగురు జూదరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.8,400 నగదును స్వాధీనం చేసుకొన్నారు. పోలీసుల సమాచారం మేరకు పట్టణంలోని కుమ్మరాంకట్ట సమీపంలో మట్కా ఆడుతున్నట్లు అర్బన్ సీఐ కె.సురేష్ సమాచారం అందుకున్నారు. ఆ ప్రాంతానికి వెళ్లి మట్కా ఆడుతున్న విషయాన్ని గమనించి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.8,400 నగదును స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు సీఐ తెలిపారు.

క్షణికావేశాలకు లోను కావద్దు

● విద్యార్థులకు డీఎస్పీ నాగరాజు సూచన



మాట్లాడుతున్న డీఎస్పీ నాగరాజు

మార్కాపురం నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) నవంబరు 1: విద్యార్థులు క్షణికావేశంలో జీవితాలను నాశనం చేసుకోవద్దని మార్కాపురం డీఎస్పీ యు.నాగరాజు అన్నారు. స్థానిక జార్జి, ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు ర్యాగింగ్, మాదకద్రవ్యాల వినియోగం, ఘర్షణలు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డీఎస్పీ నాగరాజు మాట్లాడుతూ తల్లదండ్రులు ఎన్నో ఆశలతో విద్యార్థులను కళాశాలకు పంపుతున్న విషయాన్ని విస్మరించవద్దన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా సమున్నత లక్ష్యాలను నిర్దేశించుకుని అందుకనుగుణంగా శ్రమించాలన్నారు. తాత్కాలికమైన భౌతిక ఆనందాలకు దూరంగా ఉండలన్నారు. ర్యాగింగ్ విష క్రీడ అన్నారు. ర్యాగింగ్ జోలికివెళ్తే జీవితాన్ని చేజేతులా నాశనం చేసుకున్నట్లే అన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఆరోగ్యంతో పాటు భావి జీవితం కూడా మత్తు పదార్థాలతో నాశనం అవుతుందన్నారు. మీకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా ముందుగా యాజమాన్యాల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. వారి ద్వారా సమస్య పరిష్కారం కాకుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమాల్లో మార్కాపురం సీఐ పి.సుబ్బారావు, రూరల్ ఎస్సై అంకమ్మరావు, ఆయా కళాశాలల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెండు ఆటోలు ఎదురెదురుగా ఢీ

● నలుగురికి గాయాలు


చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

పొదిలి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): రెండు ఆటోలు ఎదురెదురు ఢీ కొనడంతో నలుగురికి గాయాలైన ఘటన శుక్రవారం మార్కాపురం అడ్డరోడ్డు సమీపంలో చోటుచేసుకొంది. వివరాల్లోకి వెళితే ఒంగోలుకు చెందిన కృష్ణా నాయక్ కుటుంబ సభ్యుల తో కలిసి ఆటోలో మార్కాపురం వెళ్లి తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో మినరల్ వాటర్ సరఫరా చేసే ట్రాలీ ఆటో ఎదురుగా వచ్చింది. పొదిలిలోని మార్కాపురం అడ్డరోడ్డు సమీపంలో ఇవి ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో ఆటో నడుపుతున్న కృష్ణానాయక్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఆయన భార్య కుమారి, కుమారుడు బజ్జిలు కూడా తీవ్రంగా గాయపడ్డారు. ఎదురుగా వస్తున్న ఆటోలోని మరోవ్యక్తికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందజేస్తున్నారు. పోలీసులు ప్రమాదానికి కారణాలపై విచారిస్తున్నారు. కృష్ణానాయక్ స్వస్థలం గుంటూరు జిల్లా శ్రీగిరిపాడు కాగా, మూడేళ్లగా ఒంగోలులో నివాసం ఉంటున్నారు.

అత్త మామలపై అల్లుడు కత్తితో దాడి

పెద్ద దోర్నాల, నవంబరు 1(ఆంధ్రజ్యోతి):భార్యను పుట్టింటి నుంచి తన వద్దకు పంపించలేదని అత్తామామలపై అల్లుడు కత్తితో దాడి చేసిన ఘటనపై శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఎస్సై వి.మహేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దోర్నాల మండలం పెదమంతనాలకు చెందిన కుడుముల హనుమయ్య, నాగమ్మలకు 12 ఏళ్ల క్రితం వివాహం అయ్యింది. వీరికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. హనుమయ్య అటవీశాఖ కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్నాడు. అయితే భార్య భర్తల మధ్య ఎనిమిది నెలల క్రితం వివాదం రావడంతో నాగమ్మ చింతల గ్రామంలోని పుట్టింటికి వెళ్లింది. భార్య తిరిగి తనతో పంపలేదని కోపం మనసులో పెట్టుకున్న హనుమయ్య అక్టోబరు 29న రాత్రి సమయంలో అత్తమామలైన భూమని వెంకటమ్మ, అంకన్నపై చింతల గ్రామంలో కత్తితో దాడి చేశాడు. దీంతో వీరి ఇద్దరికి పొట్టపై గాయాలయ్యాయి. వీరిని దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్సలు నిర్వహించారు. అనంతరం బాధితుల పిర్యాధు మేరకు అల్లుడు కుడుముల హనుమయ్యను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు నేరం ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్సై తెలిపారు.

శుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి

● ఎంఈవో మస్తాన్‌నాయక్


సబ్బులు అందజేస్తున్న ఎంఈవో మస్తాన్‌నాయక్

పెద్ద దోర్నాల, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఎంఈవో మస్తాన్ నాయక్ అన్నారు. స్థానిక మానవ వనరుల కేంద్రంలో డెలాట్ ఇండియా హ్యాండ్‌వాష్ ఆధ్వర్యంలో పాఠశాలలకు శుక్రవారం సబ్బులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మస్తాన్‌నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు భోజనం చేసే ముందు చేతులను బాగా శుభ్రం చేసుకోవాలని అదేవిధంగా పరిశుభ్రంగా ఉండేలా ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఎంపిక చేసిన పాఠశాలల ఉపాధ్యాయులకు సబ్బుల కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 కొండలరావు, సమన్వయకర్త లక్ష్మీ, సీఆర్ఎంటీ సాయికుమార్, ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, శ్యామ్‌కుమార్, వెంకటయ్య, శ్రీనివాసులు, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమం కోసం కృషి

● ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ● దీపం పథకం కింద ఉచితంగా సిలిండర్ల పంపిణీ


సిలిండర్లను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన దీపం పథకాన్ని ఆయన ప్రారంభించారు. పట్టణంలోని శ్రీరామ భారత్ గ్యాస్ నందు ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి అండగా నిలుస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పేదరికంలేని రాష్ట్రంగా నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. టీడీపీ ఆవిర్భావం నుండి పేదల సంక్షేమానికి మహిళల సాధికారతకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. చంద్రబాబునాయుడు డ్వాక్రా సంఘాలు, మహిళల పేరు మీద ఇళ్లపట్టాలు, ఇంటినిర్మాణం, భూమి కొనుగోలు వంటి ఎన్నో పథకాలు అమలు చేశారన్నారు. మహిళల శక్తిని మహాశక్తిగా చేయాలని, పేదవారిని సంపన్నులుగా చూడాలనే దృఢ సంకల్పంతో ఇటీవల ఎన్నికలలో సూపర్ సిక్స్ పథకాలకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అధికారం చేపట్టగానే ఒక్కో పథకం అమలుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలలో ఒకటైన ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఏడాదికి 3 సిలిండర్లు పథకం అమలులోకి వచ్చిందని, ప్రతి 4 నెలలకు ఒకసారి ఉచిత సిలిండర్ పొందవచ్చన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, తహసీల్దార్ అంజనేయరెడ్డి, కమిషనర్ వెంకటదాస్, ఇన్‌చార్జ్ ఎంపీడీవో చెన్నారావు, కౌన్సెలర్లు లొక్కు రమేష్, చంద్రశేఖర్‌యాదవ్, టీడీపీ పట్టణ అధ్యక్షులు షానేషావలి, టీడీపీ నాయకులు దప్పిలి కాశిరెడ్డి, దుత్తా బాలీశ్వరయ్య, బిల్లారమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగొండపాలెం (పుల్లలచెరువు) : ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా ప్రతి కుటుంబానికి ఉచితంగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నామని వైపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. శుక్రవారం ఎర్రగొండపాలెంలోని చైతన్యనగర్‌లో మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలెండర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి కానుక కింద సూపర్ సిక్స్‌లో భాగంగా పేదల కుటుంబాలకు ఏడాదికి ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోందన్నారు. రూ.100తో సభ్యత్వం తీసుకుంటే ప్రమాదబీమా రూ.5 లక్షలు, మట్టి ఖర్చులకు రూ.10 వేలు అందజేస్తారన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షులు చేకూరి సుబ్బయ్య, వేగినాటి శ్రీనివాస్, మెడబలిమి అచ్యుత రావు, చేదూరి కిషోర్, సుబ్రహ్మణ్యం, మహేష్ నాయుడు, చీదేళ్ల నాగేశ్వరరావు, షేక్.వలి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు క్లస్టరు బూత్ ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

పొదిలి : తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నట్లు తహసీల్దార్ కృష్ణారెడ్డి తెలిపారు. ఆయన తన కార్యాలయంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలో మొత్తం 13086 మంది అర్హులని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ షాజీదా, టీడీపీ మండల, పట్టణ అధ్యక్షులు మీగడ ఓబులరెడ్డి, ముల్లా ఖుద్దూస్, నాయకులు గునుపూడి భాస్కర్, రసూల్, మాజీ మండలాధ్యక్షుడు యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్‌లు, డాక్టర్ స్వర్ణగీత, కాటూరి చినబాబు, నాయకులు ఎస్ఎం భాష, సోమయ్య, వెంకట్రావు, బొడ్డు సుబ్బయ్య లబ్ధిదారులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం : కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత సిలిండర్ల పథకం పేదలకు వరం అని టీడీపీ నాయకులు అన్నారు. స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన సిలిండర్ల పంపిణీ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు అధికారులు, నాయకులు సిలిండర్లు పంపిణీ చేశారు. ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అమలు జేస్తోందన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు శ్రీనివాస్, ఎంపీడీవో రాజ్‌కుమార్, ఈవోపీఆర్డీ రామసుబ్బయ్య, టీడీపీ నాయకులు వలరాజు, ఎం.శ్రీనివాసరెడ్డి, డి.చలమయ్య, జీవీ.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం : ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ పోల్ మేనేజిమెంట్ క్లస్టర్ ఇన్‌చార్జ్ కందుల రామిరెడ్డి అన్నారు. స్థానిక ఉదయ్ భారత్ గ్యాస్ ఏజెన్సీలో శుక్రవారం మధ్యాహ్నం సూపర్ సిక్స్‌లో ఒకటైన దీపం-2 పథకాన్ని ప్రారంభించారు. గ్యాస్ బుక్ చేసుకున్న లబ్ధిదారులకు సిలిండర్‌ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ చిరంజీవి, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ అర్జున్‌రెడ్డి, గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు ఎస్.పరమేశ్వరరెడ్డి, పీఎల్‌పీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్ద దోర్నాల : స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో తహసీల్దారు కిన్నెర శాంతి ఆధ్వర్యంలో దీపం పథకం లబ్ధిదారులకు శుక్రవారం గ్యాస్ సిలెండర్లను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు అవసరమయ్యే వంట గ్యాస్‌ను దీపావళి కానుకగా ఉచితంగా అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు సాలమ్మ, పంచాయతీ కార్యదర్శి శివకోటేశ్వరరావు, టీడీపీ నాయకులు చంటి, బట్టు సుధాకర్‌రెడ్డి, షేక్ మంజూర్ భాష, జనసేన మండల అధ్యక్షులు కేతి మోహన్ మురళి, నాయకులు గుర్రాల ప్రసాద్ పాల్గొన్నారు.



ఎర్రగొండపాలెంలో సిలెండర్ల పంపిణీలో పాల్గొన్న ఎరిక్షన్‌బాబు, పొదిలిలో సిలెండర్ల పంపిణీ చేస్తున్న తహసీల్దార్ కృష్ణారెడ్డి

రైతులు ప్రత్యామ్నాయ పంటలవైపు మొగ్గు చూపాలి

కృషి విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్త వెంకటేశ్వరరెడ్డి



మాట్లాడుతున్న శాస్త్రవేత్త వెంకటేశ్వరరెడ్డి

పొదిలి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): పొగాకు రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగువైపు మొగ్గుచూపాలని కృషివిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పొగాకు వేలంకేంద్రంలో పొగాకుకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. మూడు సంవత్సరాలుగా పొగాకుకు లభిస్తున్న ధరలు శాశ్వతం కాదన్నారు. ఎప్పుడైనా ధరలు అమాంతం పడిపోయే ప్రమాదం ఉంటుందన్నారు. అంతర్జాతీయంగా వివిధ దేశాల్లో పొగాకు సాగు, ఉత్పత్తి మొదలగు అంశాలు దేశంలో పొగాకు ధరలను ప్రభావితం చేస్తాయన్నారు. అంతేకాకుండా రైతులు అత్యాశకు పోకుండా అనుమతించిన మేరకే సాగుచేయాలని సూచించారు. అనధికారిక సాగును నియంత్రించాలన్నారు. వ్యవసాయాధికారి జైన్‌లుబ్దిన్ మాట్లాడుతూ పొగాకు పైరును కూడా ఈ-క్రాప్ నమోదు చేయించుకోవడం ద్వారా ప్రకృతి విపత్తుల సమయంలో ప్రభుత్వ సాయం అందుతుందన్నారు. కార్యక్రమంలో కనిగిరి పొగాకు బోర్డు సూపరిండెంట్ కోటేశ్వరావు, వేలం నిర్వహణ అధికారి గిరిరాజకుమార్, ఉద్యానవనశాఖ అధికారి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

● సత్తాచాటిన కొమరోలు విద్యార్థులు



సిరల్‌కుమార్, అనుప్రియ

కొమరోలు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): అథ్లెటిక్స్‌లో రాష్ట్రస్థాయి పోటీలకు కొమరోలు సర్వైట్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ ఎస్తేరు తెలిపారు. కందుకూరు టీఆర్ఆర్ కళాశాలలో 2024-25కు గాను జిల్లా అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించగా అందులో అండర్ -17 విభాగంలో కొమరోలు సర్వైట్ ఉన్నత పాఠశాలకు చెందిన సోంపల్లి సిరల్ కుమార్ హమ్మెర్‌త్రోలో మొదటిస్థానం సాధించారు. హైజంప్ విభాగంలో ఇసుకల అనుప్రియ మొదటి స్థానంలో నిలిచారు. వీరు ఈ నెల 3, 4 తేదీలలో శ్రీకాకుళంలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయులు షైలగాని వెంకటసత్యంను, విద్యార్థులు సిరల్‌కుమార్, అనుప్రియలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి


గిద్దలూరులో నివాళి అర్పిస్తున్న వస్త్రవ్యాపారులు

గిద్దలూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని పొట్టిశ్రీరాములు విగ్రహానికి వస్త్ర వ్యాపారులు పాలాభిషేకం చేశారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలుగు రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన పొట్టిశ్రీరాములు జీవితాన్ని నేటితరం రాజకీయ నాయకులు తెలుసుకోవాలని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లాత్‌మర్చెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ముప్పూరి శ్రీనివాసులు, కార్యదర్శి జిల్లెల్ల సంతప్‌కుమార్‌రెడ్డి, కోశాధికారి కె.శివ శంకర్, సంఘ ప్రతినిధులు అన్నా మురళి, ఐజి క్రిష్ణ, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. కాగా రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురష్కరించుకుని ఆవోపా అధ్యక్షులు దారా రాములు ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు అమరజీవి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆవోపా, ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మార్కాపురం : ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు శుక్రవారం పట్టణంలోని పలు కళాశాలలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి కరస్పాండెంట్ అన్నా కృష్ణచైతన్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన త్యాగాలను కొనియాడారు. కార్యక్రమాల్లో కళాశాలల యాజమాన్యాలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


శ్రీరాములు చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న కిట్స్ సిబ్బంది

గిద్దలూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : రాచర్లలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టిశ్రీరాములు, మహాత్మగాంధీ విగ్రహాలకు వాసవిక్లబ్ ప్రతినిధులు ఏర్పాటు చేసిన రేకులషెడ్‌ను ఎంఈవో వి.గిరిధరశర్మ ప్రారంభించారు. కార్యక్రమంలో దాత చక్కా రామాంజనేయులు, వాసవిక్లబ్ ప్రతినిధులు మాగులూరి శ్రీకాంత్, కందగట్ల వెంకటరమణ, ఆరవీటి చంద్రశేఖర్, పాఠశాల హెచ్‌ఎం రామానాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సత్ప్రవర్తన అలవరచుకోవాలి


విద్యార్థులకు బహుమతి అందజేస్తున్న మేనేజర్

మార్కాపురం రూరల్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు సమాజంలో మంచి నడవడికను అలవర్చుకోవాలని ఏపీజీబీ తిప్పాయపాలెం బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు కోరారు. మండలంలోని మిట్టమీదిపల్లి గ్రామం వద్ద ఉన్న మోడల్ స్కూల్‌లో ఆంధ్రప్రగతి బ్యాంకు విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు వక్తృత్వ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ విద్యార్థులు దేశీయ చట్టాలను గౌరవిస్తూ, వక్తిగత ప్రవర్తన నిజాయితీగా ఆదర్శవంతంగా ఉండాలని సూచించారు. వక్తృత్వ పోటీలలో విజేతలుగా నిలిచిన సీనియర్ విభాగం విద్యార్థులు మొదటిస్థానంలో యస్.జోత్న, రెండవస్థానంలో బ్లెస్సీ, జూనియర్ విభాగంలో మొదటి, రెండవ బహుమతులను ఈశ్వర్, దివ్యలు సాధించారు. గెలుపొందిన విద్యార్థులకు విద్యాసామాగ్రిని బ్యాంకు అధికారులు అందజేశారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బి.వేణుగోపాల్‌రావు, ఉపాధ్యాయులు, సిబ్బంది, బ్యాంకు అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయ్‌కుమార్‌రెడ్డి జయంతి వేడుకలు

గిద్దలూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : మాజీ ఎమ్మెల్యే పిడతల విజయ్‌కుమార్‌రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గిద్దలూరులోని ఆయన సమాధి వద్ద సతీమణి మాజీ ఎమ్మెల్యే పిడతల సాయికల్పనరెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వివేకానంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.పోలిరెడ్డి, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా దీపావళి పర్వదినం



గిద్దలూరు కంభంలో లక్ష్మి పూజలు

గిద్దలూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : గిద్దలూరు మండలంలో దీపావళి పర్వదిన వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ప్రజలు తమ ఇళ్లలో లక్ష్మీపూజలు నిర్వహించుకున్నారు. టపాసులు పేల్చి ఆనందం పంచుకున్నారు. పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో అమ్మవారు దీపాల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ దేవాలయాలలో ప్రత్యేక లక్ష్మీపూజలు నిర్వహించారు.

లక్ష్మీదేవి కుంకుమార్చన


కంభం : దీపావళి పండుగ సందర్భంగా గురువారం సాయంత్రం, శుక్రవారం వేంకటేశ్వరస్వామి ఆలయంలో లక్ష్మీదేవి సన్నిధిన కుంకుమార్చనలు పలువురు మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. పాల్గొన్న భక్తులకు పసుపు, కుంకుమ తదితర సామాగ్రి అందచేశారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి


తాటిచర్లలో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎంపీడీవో

కొమరోలు, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో సయ్యద్ మస్తాన్‌వలి అన్నారు. మండలంలోని తాటిచర్ల గ్రామంలో శుక్రవారం పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మస్తాన్‌వలి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఇంటి నుంచి వచ్చే మురుగునీటిని రోడ్లపై పారనీయకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. తాగునీరు కలుషితం కాకుండా మురుగునీటి కాలవల్లో తాగునీటి పైపులైన్లను ఏర్పాటు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ట్యాంకుల్లోని నీటిని ఎప్పటికప్పుడు పంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయించాలన్నారు. కార్యాక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఇంటింటికి వెళ్లి పింఛన్ల పంపిణీ


పింఛన్ పంపిణీ చేస్తున్న ఎంపీడీవో

పెద్దారవీడు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): పేదల అభ్యున్నతి టీడీపీ ప్రభుత్వ లక్ష్యం అని టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని తరంగిరాలపల్లిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు కార్యక్రమంలో పాల్గొని వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటింటికి తిరిగి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో సీఎం చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం నెలకు రూ.4 వేల పింఛన్ అందజేస్తున్నారన్నారు. దివ్యాంగులకు రూ.6 వేలు ఇచ్చి మాటను నిలబెట్టుకున్నారని అన్నారు. తంగిరాలపల్లి ఎస్సీ కాలని వరకు రూ.54 లక్షలతో రోడ్డు, గ్రామంలో రూ.20 లక్షలతో అంతర్గత రోడ్లు మంజూరు అయ్యాయని అన్నారు .దరిమడుగు నుంచి తంగిరాలపల్లికి గుంతలు అయ్యాయని త్వరలోనే వాటిని మరమత్తులు చేస్తామని అన్నారు నియోజకవర్గంలో రోడ్డుల మరమత్తులకు 1.43 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు మెట్టు శ్రీనివాసరెడ్డి ,జిల్లా కమిటీ సభ్యులు గుమ్మ గంగరాజు,జడ్డారవి,వెన్న బోడిరెడ్డి,నాగేశ్వరరావు,నక్కా శ్రీను,తోకల చిన్న పుల్లయ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పొదిలి : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీడీవో శోభన్‌బాబు శుక్రవారం ఉప్పలపాడు గ్రామంలో ప్రారంభించారు. గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి శేషగిరి ఆధ్వర్యంలో తెల్లవారుజామునుండి పంపిణీ కార్యక్రమం చేపట్టారు. శుక్రవారం ఒక్కరోజే 98శాతం పింఛన్‌ల పంపిణి పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. కొద్దిమందికి మాత్రమే ఇవ్వాల్సి ఉందన్నారు. వారికి కూడా అందజేస్తామన్నారు.

కంభం : కంభం మండలంలో శుక్రవారం సాయంత్రానికి 90 శాతానికి పైగా ఫింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో వీరభద్రాచారి తెలిపారు. కంభం మండల ప్రత్యేక అధికారి సైమన్‌విక్టర్, తాను మండలంలోని ఎల్‌కోట, లింగోజీపల్లి గ్రామాలను సందర్శించి పింఛన్ల పంపిణీని పరిశీలించామన్నారు. పలుచోట్ల ఆధార్ సర్వర్లు పనిచేయకపోవడంతో ఫింఛన్ల పంపిణీ ఆలస్యమైందన్నారు. ఎల్.కోటలో ప్రైమరీ స్కూల్‌ను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి టీచర్, ఆయాలు రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించకపోవడంతో హెచ్చరించామన్నారు.

మార్కాపురం రూరల్: ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదు ప్రతి నెల ఒకటవ తేదీన తెలవారక ముందే లబ్ధిదారుల ఇంటివద్దకే అందించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని వేమలకోట గ్రామ పంచాయతీ జే.ఆర్.కాలనీలో శుక్రవారం పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు పాల్గొని లబ్ధిదారునికి పింఛన్ నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో తెల్లవారుజాము నుంచే అధికారులతో పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ చందన, పంచాయతీ సెక్రటరీ పెద్ది రాజు, అధికారులు పాల్గొన్నారు.

11,12తేదీల్లో ఎల్ఐసీ ఏజెంట్ల రాష్ట్ర సమావేశాలు

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : ఎల్ఐసీ ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా కౌన్సిల్ సమావేశాలు ఈనెల 11,12వ తేదీల్లో ఒంగోలులో నిర్వహిస్తున్నట్లు డివిజన్ అధ్యక్షుడు బెజవాడ శివయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ రంగంలో అనేక మార్పులను తెచ్చేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. దీనివల్ల ఎల్ఐసీకి, ఏజెంట్లకు అనేక నష్టాలు జరుగుతాయని చెప్పారు. వీటికి వ్యతిరేకంగా ఏజెంట్ల రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏజెంట్లు, పాలసీదారులు, దాతలు తమవంతు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, యూనియన్ నాయకులు కె.బాలచంద్రం, బి.వెంకట్రావు, బి.వెంకటరమణయ్య, ఎం.తిరుపతినాయుడు పాల్గొన్నారు.

అవీ ఇవీ



నేరేడుపల్లిలో షెడ్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

పశువుల షెడ్లను పటిష్టంగా నిర్మించాలి

పీసీపల్లి, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మిస్తున్న పశువుల షెడ్లను పటిష్టంగా నిర్మించాలని ఎంపీడీవో ప్రభాకర శర్మ అన్నారు. మండలంలోని నేరేడుపల్లి, పోతవరం గ్రామాల్లో జరుగుతున్న నిర్మాణాలను ఏపీవో సుబ్బారావుతో కలిసి శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మేకలు, గేదెలు తదితర పశువులకు షెడ్ల ఏర్పాటుకోసం ప్రభుత్వం ఉపాధి హామీ నిధులు మంజూరు చేసిందన్నారు. లబ్ధిదారులుగా ఎంపికైన పశుపోషకులు ఉపాధిహామీ అధికారులు ఇచ్చిన కొలతల మేరకు షెడ్లను నిర్మించుకోవాలన్నారు. ఆయన వెంట ఈసీ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

శరవేగంగా 'మోపాడు' ప్రధాన కాలువ కాంక్రీట్ పనులు



మోపాడు ప్రధాన కాలువకు జరుగుతున్న సిమెంట్ గోడ కాంక్రీట్ పనులు

పామూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మోపాడు రిజర్వాయర్‌కు జైకో నిధులతో జరుగుతున్న ఆధునీకరణ పనుల్లో భాగంగా ప్రధాన కాలువ సిమెంట్ గోడల నిర్మాణ కాంక్రీట్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. రిజర్వాయర్ తూము వద్ద నుంచి ఆయకట్టు పరిధిలోని నెల్లూరు జిల్లా కొండాపురం పరిధి వరకు కాలువ పొడవు 27 కిలో మీటర్లు ఉంది. ప్రధాన కాలువకు 46 చోట్ల బ్రాంచ్ కాలువలు ఉన్నాయి. బ్రాంచ్ కాలువల దగ్గర గేటులకు ఇరువైపులా సిమెంట్‌తో కాంక్రీట్ పనులు చేస్తున్నారు. అలాగే, పామూరు మండల ఆయకట్టు పరిధిలో నాలుగుచోట్ల, కొండాపురం ఆయకట్టు పరిధిలో మూడు చోట్ల కాలువపై బ్రిడ్జిల నిర్మాణ పనులను ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాలతో పూర్తి చేసినట్టు ఇరిగేషన్‌శాఖ అధికారులు తెలిపారు.

బాధితుడికి ఆర్థికసాయం

పామూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): సీఎస్‌పురం మండలం కోవిలంపాడుకు చెందిన గొంట్ల తిరుపతయ్య క్యాన్సర్ బారినపడి ఆర్థికసాయం కోసం పామూరు మానవత సేవా సంస్థను ఆశ్రయించారు. ఈసందర్భంగా సంస్థ తరుపున సభ్యులు బాధితుడి కుమారుడు నారాయణకు రూ.5 వేలు సాయం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన తిరుపతయ్యను ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఆదుకోవాలని మానవత సంస్థ చైర్మన్ కె.రామిరెడ్డి, అధ్యక్షుడు ఎం.ముసలయ్య కోరారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

పీసీపల్లి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఉష అన్నారు. శుక్రవారం మండలంలోని 139మంది లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లను పంపిణీచేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య, ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధి రాంబాబు, టీడీపీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడిని పరామర్శించిన డాక్టర్ లలితసాగర్

దొనకొండ, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దన్నపాలెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు కటారు గోపాల్ పొలం పనులు చేస్తుండగా పాము కాటుకు గురయ్యారు. వెంటనే బంధువులు హుటాహుటిన స్థానికంగా వైద్యం చేయించి నరసరావుపేటలోని ప్రైవేట్ వైద్యశాలలో చేర్పించారు. సమాచారం తెలుసుకున్న టీడీపీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ లలితసాగర్ నరసరావుపేటలోని వైద్యశాలకు వెళ్లి గోపాల్‌ను పరామర్శించారు.

ఆతని ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట టీడీపీ మండల అధ్యక్షుడు నాగులపాటి శివశ్రీ జోశ్వర రావు, నాయకులు శృంగారపు నాగముణ్యారెడ్డి, గొలమారి మంగిరెడ్డి, సీహెచ్ శ్రీను తదితరులు ఉన్నారు.

కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

దర్శి, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): స్థానిక కనకదుర్గమ్మ ఆలయంలో మాలలు ధరించిన స్వాములకు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్ దంపతులు శుక్రవారం అన్నదానం చేశారు. దర్శి ప్రాంతంలో అయ్యప్పస్వామి, వెంకటేశ్వరస్వామి, భవానీ, శివమాలలు ధరించిన స్వాములు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను అందుకున్నారు. కార్యక్రమంలో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల ఆకస్మిక తనిఖీ

తాళ్లూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రభుత్వ ప్రభుత్వ గుర్తింపుపొందిన పాఠశాలల్లో ఆపార్(ఆటో మేటిక్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ), ఎఫ్ఏ-1 మార్కుల నమోదు విధానాలను శుక్రవారం ఎంఈవో సుదాకర్ రావు పరిశీలించారు. తాళ్లూరులో సరస్వతీ హైస్కూల్, ఏపీమోడల్ హైస్కూల్‌లను ఎంఈవో -2 సుదాకర్‌రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆపార్, ఎఫ్ఏ-1 మార్కుల నమోదును పరిశీలించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నమోదును వేగవంతంగా చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో సుబ్బయ్య హెచ్‌ఎం శ్రీరామమూర్తి, కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు పంపిణీ

ముండ్లమూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలో శుక్రవారం అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. మండలంలోని పెద ఉల్లగల్లులో ఎంపీడీవో ఆర్.జనార్దన్ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మిగిలిన గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు, కార్యదర్శులు, టీడీపీ నేతలు పంపిణీ చేశారు. మండలంలో 97 శాతం మేర పంపిణీ జరిగినట్టు ఎంపీడీవో తెలిపారు.

గుడిలో చోరీకి పాల్పడిన వ్యక్తికి సామాజిక సేవా శిక్ష

కనిగిరి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): గుడిలో దొంగతనం కేసుకు సంబంధించి కనిగిరి జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయాధికారి కె.భరత్‌చంద్ర శుక్రవారం సామాజిక సేవాశిక్ష (కమ్యూనిటీ సర్వీస్)ను విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈనెల 10న కనిగిరి దొరువు వద్ద ఉన్న అయ్యప్పస్వామి ఆలయం ప్రాంగణంలో భక్తులు పూజలో ఉన్నారు. సాయంత్రం సమయంలో కనిగిరికి చెందిన పోలా అంకయ్య ప్రవేశించి మూడు ఇత్తడి కలశాలను తస్కరించి పరారవుతుండగా పోలీసులు పట్టుకున్నారు. దర్యాప్తు అనంతరం కనిగిరి ఎస్ఐ టి.శ్రీరాం నిందితుడిపై బీఎన్ఎస్ (భారతీయ న్యాయ సన్హిత) సెక్షన్ 303 (2), 324 (3) కింద కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు చేశారు. దీంతో న్యాయాధికారి నిందితుడు పోలా అంకయ్యకు ఈనెల 2 నుంచి డిసెంబరు 31వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 6 నుంచి 9గంటల వరకు కనిగిరిలో ప్రధాన కూడళ్లు, వీధులను శుభ్రపరిచే పనులు చేయాలని, కనిగిరి మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షించాలనిలాగా ఆదేశిస్తూ తీర్పు ఇచ్చారు.

నూతన సేర న్యాయ చట్టాలు అమలులోకి వచ్చిన తర్వాత ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే తొలి తీర్పుగా వెలువడటం చర్చనీయాంశంగా మారింది.

రైల్వే స్థలంలో గోడ నిర్మాణం

» సుదీర్ఘకాలంగా ఈ మార్గంలో రాకపోకలు

» ఎంపీ మాగుంట సిఫార్సును లెక్కచేయని అధికారులు

» అడ్డుకున్న ప్రజలు



దర్శి నుంచి రైల్వే రోడ్డు మీదుగా చందవరం వెళ్లే మార్గం

దొనకొండ, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): దొనకొండలో సుదీర్ఘకాలం నుంచి ప్రజలు రాకపోకలు జరుపుకుంటున్న రహదారికి రైల్వే అధికారులు అడ్డుగా గోడ నిర్మాణం చేపట్టారు. ఈక్రమంలో నిర్మాణం జరగకుండా శుక్రవారం స్థానికులు అడ్డుకున్నారు. దొనకొండలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న స్థలానికి గతంలో నిర్మించిన గోడలకు ఏర్పడిన కంతలను పూడ్చే కార్యక్రమం ఐదేళ్లుగా రైల్వే అధికారులు చేపట్టారు. ఈ నేపథ్యంలో దర్శి నుంచి బ్రిటీష్ కాలం నుంచి ఉన్న రైల్వే రహదారి గుండా రాకపోకలు సాగిస్తున్నారు. ప్రఖ్యాత బౌద్ధక్షేత్రమైన చందవరంకు ఈదారి గుండానే వెళుతుంటారు. పూర్వం నుంచి ఉన్న ఈ రహదారిలో రాకపోకలు సాగనీయకుండా రైల్వే అధికారులు అడ్డుగా గోడకట్టేందుకు సిద్ధమయ్యారు.

ఈ రహదారి గుండా దాదాపు 250 కుటుంబాలకు చెందిన ప్రజలు రైల్వేస్టేషన్, బస్టాండ్, హస్పటల్, తదితర ప్రదేశాలకు వెళుతుంటారు. అంతేకాకుండా బాదాపురం, రామిరెడ్డిపల్లి, పోలేపల్లి చందవరం మీదుగా త్రిపురాంతకం వెళ్లే ప్రజలు ఈ రహదారిపై రాకపోకలు జరుపుతుంటారు. అటువంటి ప్రధాన రహదారికి అడ్డుగా గోడ నిర్మాణం జరిగితే రాకపోకలు జరుపుకు నేందుకు తాము తీవ్ర ఇబ్బందులు పడతామని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సమస్య పరిష్కారం కోసం పదిహేను రోజుల క్రితం ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, రైల్వే ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కరిస్తానని తెలపడంతో ఊపిరిపీల్చుకున్నామని పలువురు పేర్కొన్నారు. అయితే ఎంపీ సిఫార్సును సహితం రైల్వే అధికారులు లెక్కచేయకుండా గోడ నిర్మాణం చేపట్టేందుకు ముందుకు రావటంతో ప్రజలు ఆందోళన చెందుతూ అడ్డుకున్నారు. దీంతో స్థానిక రైల్వే అధికారులు తాత్కాలికంగా పనులు నిలిపివేశారు. అయితే, సోమవారం నుంచి పనులు చేపడతామని అడ్డుకుంటే చట్టపరంగా ముందుకు పోతామని హెచ్చరించారు. ఇప్పటికైనా పాలకులు స్పందించుకొని దాదాపు 250 గృహాల ప్రజల రాకపోకల ఇబ్బందులను గుర్తించి పరిష్కరించాల్సిన అవసరం ఉంది. రికార్డుల మేరకు పూర్వం నుంచి ఉన్న రహదారికి అడ్డుగా గోడ నిర్మాణం జరగకుండా నిలుపుదల చేయాలని ప్రజలు కోరుతున్నారు.



రహదారిపై గోడ నిర్మాణం జరగకుండా అడ్డుకున్న ప్రజలు



పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు

ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

పామూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులు అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు అని టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. ఆంధ్రరాష్ట్ర అవతరణ సందర్భంగా స్థానిక వాసవీమాత దేవస్థానం వద్ద ఉన్న అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్‌బాషు, షేక్ ఖాజారహంతుల్లా, ఇర్రి కోటిరెడ్డి, వందిటి హరీష్, మెంటా నరసింహారావు, బి.సత్యం, చిన్న హజరత్, దేవస్థాన అధ్యక్షుడు యేల్చూరి బాలకొండలు, ముడికంటి సత్యం, వేణు, కె.హరగోపాల్, పి.శీనయ్య, ఎస్.నరసింహారావు, ఆర్యవైశ్య పురప్రముఖులు పాల్గొన్నారు.

పీసీపల్లిలో..

పీసీపల్లి: మండలంలోని వడమనపల్లిలో శుక్రవారం అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహానికి తహసీల్దార్ సీహెచ్ ఉష పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు బాష మాట్లాడేవారందరికీ బాషా సంయుక్త రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహారదీక్ష చేసి శ్రీరాములు అశువులు బాశారన్నారు. ఆయన పోరాట ఫలితంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కురిచేడులో..

కురిచేడు: స్థానిక పాత పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి శుక్రవారం లయన్స్ క్లబ్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణకు శ్రీరాములు చేసిన ఆత్మత్యాగం గురించి లయన్స్ క్లబ్ ఆఫ్ కురిచేడు అధ్యక్షుడు రమణారావు వివరించారు. కార్యక్రమంలో జోన్ చైర్మన్ జేవీ రామారావు, పెద్దేటి ప్రసాదరావు, ఎలిశెట్టి రంగనాయకులు, ఎస్ఎస్ గుప్తా, సూరె నాగయ్య గుప్తా, కొత్త అయ్యప్పరెడ్డి, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుల రవాణా ఖర్చులకు సాయం

పామూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన 9 మంది విద్యార్థులు ఒంగోలులో జరిగిన జిల్లాస్థాయి యోగా పోటీల్లో అత్యుత్తమ ప్రతిభచూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెలలో నెల్లూరులో జరిగే పోటీలకు వెళ్లేందుకు అవసరమైన ప్రయాణ ఖర్చుల కోసం హిందీ ఉపాధ్యాయుడు కె.ప్రభాకర్ ఆర్థికసాయం చేశారు. అలాగే, రవాణా ఛార్జీల అవసరాలకు టీడీపీ నాయకుడు మిరియం నారాయణ యాదవ్, అర్హులు మహంకాళి శివప్రసాద్, కళాశాల పిన్నరి చైర్మన్ రమణయ్య, ఎస్ఎంసీ చైర్మన్ కొండలరావు శుక్రవారం రూ.వెద వేల నగదు అంద జేశారు. ఈసందర్భంగా దాతలను హెచ్ఎం ఎం.రామస్వామి, వ్యాయామ ఉపాధ్యాయుని సుధాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

వ్యాపారుల చేతులు కాల్చిన టపాసులు

» వర్షం కారణంగా సాగని అమ్మకాలు

కనిగిరి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): దీపావళి వ్యాపారస్తుల చేతుల్ని కాల్చింది. వ్యాపారంతీక నష్టం చవి చూశామని ఆవేదన చెందుతున్నారు. కేవలం దీపావళి (గురువారం) ఒక్కరోజు అమ్మకాలపైనే ఆశలు పెట్టుకున్నారు. అయితే, వర్షం రూపంలో వారి ఆశలు అడి యాశలయ్యాయి. కనిగిరి నియోజకవర్గంలో 45 షాపులకు అగ్నిమాపక అధికారులు అనుమతులు మంజూరు చేశారు. వాటిలో కనిగిరి పట్టణంలో 23, ఆర్టీసీడిపోలో 2 షాపులకు అనుమతులిచ్చారు. పామూరులో 9, పీసీపల్లిలో 2, వెలిగండ్లలో 3, సీఎస్‌పురంలో 3, హెచ్ఎంపాడు (వేముపాడు)లో ఒక షాపుకు అధికారులు అనుమతులిచ్చారు. లైసెన్సు మంజూరులో కూడా సంబంధిత శాఖల అధికారులు వ్యాపారస్తుల నుంచి ఒక్కో శాఖకు మామూళ్ళు ముట్ట చెప్పినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అటు అధికారులకు మామూళ్ళు ముట్టచెప్పి, ఇటు వ్యాపారం లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పండుగ మరుసటి రోజు (శుక్రవారం) ఉదయానికి టీఎస్ఏ ఆశిష్ వద్ద వ్యాపారులు రూపాయికే షాపులను తీసివేశారు. తీవ్రనష్టం చవిచూసిన వ్యాపారస్తులు మాత్రం చేసేది లేక మా వద్ద తక్కువ ధరకు టపాసులు ఉన్నాయంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేసు కోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బాలికపై వృద్ధుడు అసభ్యకర ప్రవర్తన

కురిచేడు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నమస్యాయేశివపురం గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో ఒకటో తరగతి చదువుతున్న బాలికపై 75 సంవత్సరాల వృద్ధుడు అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటన శుక్రవారం సాయంత్రం వెలుగుచూసింది. రోజుమాదిరి మధ్యాహ్నం పాఠశాలకు వెళ్లిన బాలిక 3.15 గంటలకు విరామ సమయంలో బయటకు వచ్చింది. పాఠశాల బయట టికెట్ కొట్టు నడిపే వృద్ధుడు పాపను కొనిపెడతానని ఆశచూపి షాపులోకి తీసుకెళ్లి అసభ్యకరంగా ప్రవర్తించారు. అదేసమయంలో అో తరగతి చదువుతున్న బాలిక అక్క ఆమెను వెదుక్కుంటూ అక్కడికి వచ్చింది. అదిచూసిన వృద్ధుడు బాలికను వదిలి వెళ్ళిపోయాడు. జరిగిన విషయాన్ని ఇంటికి వెళ్లిన బాలిక చెప్పడంతో విషయం బయటపడింది. సాయంత్రం నాలుగు గంటలకు పాఠశాల వదిలిపెట్టిన తర్వాత ఇంటికి వెళ్లినాక ఈ విషయాన్ని తల్లిదండ్రులకు తెలిపారు. దీంతో పాప తండ్రి కురిచేడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ శివ పోక్సో కేసు నమోదు చేశారు. త్రిపురాంతకం సీఐ హసన్ పాపను, తల్లిదండ్రులను విచారించారు.

పింఛన్ సొమ్ము మాయమైనట్లు డ్రామా!

ముండ్లమూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పోలవరంలో పింఛన్ల సొమ్ము విషయంలో నాటకీయ పరిణామం చోటు చేసుకుంది. గ్రామ సచివాలయానికి చెందిన వెల్ఫేర్ అసిస్టెంట్ జగన్నాథం జస్వంత్ దర్శిలోని కెనరా బ్యాంక్‌లో బుధవారం పింఛన్ల సొమ్ము రూ.32 లక్షల 17 వేల 500 నగదును డ్రా చేసుకుని తన బావ లింగాలతో రవికిషోర్ కారులో ఒంగోలు వెళ్ళారు. ఒంగోలులో తన ఇంటికి వచ్చిన శంకరాపురం వెల్ఫేర్ అసిస్టెంట్ చంద్రశేఖర్‌కు రూ.13 లక్షల 86వేల 500 పింఛన్ నగదును అందజేశారు. సొమ్ము అందుకున్న చంద్రశేఖర్ అక్కడినుంచి వెళ్లిపోతుండగా కొంత సమయానికే జగన్నాథం జస్వంత్ ఫోన్ చేసి రూ.5 లక్షలు అదనంగా ఇచ్చానని, తిరిగి ఇవ్వాలని కోరారు. దీంతో చంద్రశేఖర్ జరిగిన విషయాన్ని ఎంపీడీవో ఆర్‌.జనార్దన్‌కు ఫిర్యాదు చేశారు. ఎంపీడీవో ఎస్ఐ నాగరాజుకు ఫిర్యాదు చేయడంతో ఆయన విచారించారు. నిరదు రూ.ఐదు లక్షలు తనవద్దే ఉందని అంగీకరించిన తనతప్పు ఒప్పుకున్న జగన్నాథం జస్వంత్ శుక్రవారం పోలవరంలో పింఛన్లను యథావిధిగా పంపిణీచేశారు.

మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

» ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి



మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): మహిళా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. అందులోభాగంగా ఉచిత గ్యాస్ పంపిణీ పథకం అమలుచేస్తుందని చెప్పారు. శుక్రవారం స్థానిక గార్లపేట రోడ్డులోని 1వ సచివాలయంలో ఈ పథకాన్ని ప్రారంభించి మాట్లాడారు. గత ప్రభుత్వంలో గ్యాస్ ధరలను అమాంతం పెంచేసి పేదల నెత్తిన భారం మోపారని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం పేదింటి గ్యాస్ సిలిండర్ల ధర నుంచి మహిళలకు ఊరట కల్పించే విధంగా పథకాన్ని అమలు చేస్తుందన్నారు. దీపావళి కానుకగా ఏడాదికి మూడు సిలిండర్లను అందించి మహిళకళ్లలో సీఎం చంద్రబాబు కాంతులు నింపారన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో కేశవర్ధనరెడ్డి, తహసీల్దార్ ఆశోక్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ దానియేలు, టీడీపీ సీనియర్ నాయకులు వీబీ జోర్ మనోహరరావు (చిరంజీవి), నాయకులు నంబుల వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, కేబీఎస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ షేక్ వాజిదాబేగం, దొరసాని తదితరులు పాల్గొన్నారు.

నాగులచెరువు సందర్శన

గత వైసీపీ ప్రభుత్వంలో నిరుపయోగంగా మారిన నాగుల చెరువును ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని అభివృద్ధి చేశారు. చెరువు సాటు వాగులను, కొండ వాగుల ఆక్రమణలను తొలగింపు కార్యక్రమం చేపట్టారు. అలాగే, చెరువులోని పిచ్చిచెట్లను తొలగించి చుట్టూ గట్టు ఏర్పాటు చేయించారు. దీంతో జలకళ కురిసిన వర్షాలకు నాగులచెరువుకు నీరు చేరుకుంది.

శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నాగులచెరువును సందర్శించారు. ఆయన వెంట టీడీపీ నాయకులు బాలు ఓబులరెడ్డి, షరీఫ్, నజీముద్దీన్, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

హామీలను అమలుచేస్తున్న కూటమి ప్రభుత్వం

» టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పకుండా అమలుచేస్తుందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పేర్కొన్నారు. స్థానిక ఆర్ అండ్‌బీ అతిథి గృహ ఆవరణలో శుక్రవారం సాయంత్రం లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఎన్నికల సందర్భంగా ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే వృద్ధులకు, వితంతువులకు ప్రతినెలా ఒకటో తేదిన పింఛన్లు అందిస్తున్న విషయం తెలిసిందేనన్నారు. తాజాగా మహిళలకు ఇచ్చిన హామీ మేరకు ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించటం ఆనందదాయకమన్నారు. త్వరలో మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించటంతో మిగిలిన హామీలను కూడా అమలుచేయటం జరుగుతుందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ సారథ్యంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను గతంలో ఎన్నడూలేని విధంగా అమలుచేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వ పాలకులు ఆందుకుంటున్నారని ఆర్థికంగా, వివిధ పాట్లీకు దిక్కుతోచని స్థితిలో విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి పాలన పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.

అంతకుముందు దర్శిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రారంభించారు. అవ్వతాతలకు పింఛన్లు తీసుకునే సమయంలో వారి కళ్లల్లో ఆనందం చూస్తున్నామన్నారు. అందరికీ ఒకేరోజు పూర్తిగా పింఛన్లు పంపిణీ చేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో దర్శి తహసీల్దార్ ఎం.శ్రావణ్‌కుమార్, ఎంపీడీవో కృష్ణమూర్తి, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, కమిషనర్ వై.మహేశ్వరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు దీపావళి కానుక

దొనకొండ, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా మహిళలకు దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని టీడీపీ మండల అధ్యక్షుడు నాగులపాటి శివశ్రీజోశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక సాయిరాం ఇండేన్ గ్యాస్ ఏజన్సీలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని శుక్రవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి టీడీపీ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కామేపల్లి చెంచయ్య, కందుల నారాయణరెడ్డి, సింగమనేని హనుమంతు, కొమ్మతోటి సుబ్బారావు, షేక్ తౌహిద్, పోతిపోగు చెన్నయ్య, పరుచూరి రామలింగయ్య, షేక్ మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



పింఛన్లను పంపిణీ చేస్తున్న పువ్వాడి వెంకటేశ్వర్లు

పామూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): అర్హులైన అబ్ధిదారులందరికీ కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందజేస్తుందని టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. ఎమ్మెల్యే ఆదేశం కింద ఉచిత సామాజిక పింఛన్లను శుక్రవారం పలువురు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకా అర్హులైన లబ్ధిదారులు ఉంటే గ్రామ సచివాలయంలో సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కొత్త సంవత్సరంలో ప్రభుత్వం మంజూరు చేస్తుందని చెప్పారు. దీపం పథకం కింద ఉచిత గ్యాస్ బుక్ చేసుకొన్న లబ్ధిదారులకు ఉచితంగా సిలిండర్లను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. గ్యాస్ బుక్ చేసుకొన్న లబ్ధిదారుల బ్యాంక్ ఆకౌంట్‌లో 48 గంటల్లోనే ప్రభుత్వం గ్యాస్ నగదును జమ చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్‌బాషు, ఇర్రి కోటిరెడ్డి, మండ్ల రమణయ్య, గుత్తి మహేష్, ఆల్లారెడ్డి వెంకటరాజు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

పీసీపల్లిలో 80 శాతం పింఛన్ల పంపిణీ

పీసీపల్లి, నవంబరు1 (ఆంధ్రజ్యోతి): మండలంలో శుక్రవారం చేపట్టిన పింఛన్ల పంపిణీ సర్వర్ సమస్యతో ఆలస్యంగా సాగింది. సచివాలయ ఉద్యోగులు పింఛన్ల పంపిణీ చేసేందుకు గ్రామాలకు ఉదయం ఆరుగంటలకల్లా చేరుకున్నారు. సర్వర్‌లో సమస్య రావడంతో లబ్ధిదారుల ఫింగర్‌ప్రింట్ తీసుకోకపోవడంతో మధ్యాహ్నం వరకు పింఛన్ల పంపిణీ మందకొడిగా సాగింది. మధ్యాహ్నం నుంచి సర్వర్ బాగా పనిచేయడంతో సాయంత్రం 4గంటలవరకు మండలంలో 3807 మందికి పింఛన్లు పంపిణీ చేశారు. ఈక్రమంలో 80 శాతం పంపిణీచేశారు.

తాళ్లూరులో 91శాతం..

తాళ్లూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ శుక్రవారం 91 శాతం జరిగినట్టు ఎంపీడీవో కె.సుంద రరామయ్య తెలిపారు. మండలంలో 6224 మంది పెన్షన్‌దారులు ఉండగా మొదటి రోజు 5700 మందికి పంపిణీ చేసినట్టు తెలిపారు. తాళ్లూరు, నాగంబొట్లపాలెం, తూర్పుగంగవరంలో పెన్షన్ల పంపిణీ తీరును ఎంపీడీవో సుందరరామయ్య పరిశీలించారు. సర్వర్ పనిచేయక పోవటంతో ఉదయం ఆరు గంటల నుంచి పెన్షన్‌దారులు, సచివాలయ సిబ్బంది ఇబ్బందులుపడ్డారు. ఉదయం 11గంటల నుంచి సర్వర్ పనిచేయటంతో యధావిధిగా పెన్షన్ల పంపిణీ జరిగింది. ఆయా కార్యక్రమాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఐవీ రమణారెడ్డి, టీడీపీ నాయకుడు ఐ.శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాగా, పెన్షన్ల పంపిణీ కార్యక్రమాల్లో ఆయా గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులను పిలవలేదు. మండలస్థాయి అధికారులు, పంచాయతీ అధికారులు ఇష్టారీతిగా పెన్షన్ల పంపిణీ చేయటం పట్ల పలువురు ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని జింక మృతి

ముండ్లమూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వేంపాడు, పోలవరం గ్రామాల మధ్య రహదారిపై తెల్లవారుజామున గుర్తుతెలియని వాహనం ఢీకొని జింక మృతి చెందింది. ముండ్లమూరు పోలీసుల ద్వారా విషయం తెలుసుకున్న ఒంగోలు ఫారెస్ట్ అధికారి బీనరసింహారావు తన సిబ్బందితో సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతి చెందిన జింకను ముండ్లమూరులోని పశువైద్యశాలకు తరలించారు. పశువైద్యాధికారి ఎ.విజయలక్ష్మి ఆధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహించారు. మృతిచెందిన జింకను అటవీశాఖ అధికారులకు అప్పగించగా వారు ఖననం చేశారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్‌ఓ మోహనరావు, దర్శి సెక్షన్ బీట్ అధికారి ఎఫ్.అమర్, ముండ్లమూరు కానిస్టేబుల్ మహేష్ పాల్గొన్నారు. మృతి చెందిన జింక పోలవరంలోని సుబాబుల్ తోట నుంచి ప్రధాన రహదారి పైకి చేరుకుని మృత్యువాత పడినట్టు అధికారులు తెలిపారు.



మృతి చెందిన జింకను పరిశీలిస్తున్న ఫారెస్ట్ అధికారులు





దీపావళి

వెలుగుల జిలుగులు.. దీపాలంకరణలతో నిండిన లోగిళ్లు.. టపాకాయల మోతలతో దద్దరిల్లిన పరిసరాలు.. చిన్నా పెద్ద కేరింతలు.. దీపావళి ఆనందాల కేళిగా హోరెత్తింది. శుక్రవారం పల్లెపట్టణం అన్న తేడా లేకుండా దీపావళి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. వ్యాపారులు తమ దుకాణాలను పూలతో తీర్చిదిద్ది ప్రత్యేకపూజలు చేశారు. సాయంత్రం ఆరు గంటల నుంచి అర్ధరాత్రి వరకు టపాసుల మోతలు మిన్నంటాయి.


- బాపట్ల

అమల్లోకి.. అమృత్ 2.0


నరసరావుపేట మున్సిపాల్టీలో ఐదేళ్లుగా నిర్మాణంలో ఓవర్‌హెడ్ ట్యాంక్

అమృత్ పనులకు వైసీపీ ప్రభుత్వ హయాంలో పట్టిన గ్రహణం వీడింది. అమృత్ 2.0తో తిరిగి అమృత్ లక్ష్యాలను సాధించనున్నారు. గత వైసీపీ పాలనలో మున్సిపాల్టీల్లో ఎక్కడికక్కడ నిలిచిపోయిన అమృత్ పనులు తిరిగి పట్టాలెక్కనున్నాయి. గతంలో కేంద్ర ప్రభుత్వం పురపాలక సంఘాల్లోని ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు, మెరుగైన మురుగునీటి పారుదల వ్యవస్థలను అందించాలని లక్ష్యంగా అమృత్ పథకాన్ని ప్రవేశపెట్టింది. అయితే వైసీపీ హయాంలో నిధుల లేమితో పనులు పూర్తి కాలేదు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమృత్ పథకంపై సమీక్షించింది. గతంలో నిలిచిపోయిన పనుల పూర్తి చేయడంతో పాటు ఆయా గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల పరిధిలోని మున్సిపాలిటీల్లో తాగునీటి పథకాలు, బలహీనవర్గాల కాలనీల్లో ఇళ్లకు కుళాయి కనెక్షన్లు, మురుగునీటి శుద్ధి ప్లాంట్ల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించింది. వీటికి కేంద్రం నుంచి ఆమోదం రావడంతో మున్సిపాలిటీలకు మహర్దశ పట్టింది. త్వరలో ఆయా పనులు ప్రారంభించనున్నట్లు సమాచారం.

- గ్రహణం వీడి.. మున్సిపాల్టీలకు మహర్దశ
- తాగునీరు, పారిశుధ్యం మెరుగునకు ప్రణాళికలు
- బలహీనవర్గాల కాలనీల్లో నీటి సరఫరాకు ప్రాధాన్యం
- వైసీపీ హయాంలో నిలిచిన పనుల పూర్తికి చర్యలు
- పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాలకు రూ.513.58 కోట్లు



(బాపట్ల, ఆంధ్రజ్యోతి) పుర ప్రజల తాగునీటి, మురుగునీటి సమస్యలు పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమృత్ పథకం తిరిగి పట్టాలెక్కనున్నది. అమృత్ పథకానికి వైసీపీ హయాంలో పట్టిన గ్రహణం వీడనున్నది. అమృత్ పనులను తిరిగి ప్రారంభించేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారు. తాగునీరు, పారిశుధ్యం మెరుగుదలతో ప్రజలకు మెరుగైన ఆరోగ్యం కల్పించాలన్న అమృత్ పథకం లక్ష్యానికి అనుగుణంగా ప్రతిపాదనలను తయారు చేశారు. అమృత్ 2.0 పథకం కింద పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని మున్సిపాల్టీలలో రూ.513.58 కోట్లతో పనులు చేపట్టేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. మురుగునీటిశుద్ధి ప్లాంట్లు, నీటి సరఫరా కోసం ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం, తాగునీటి సరఫరాకు పైపులైన్లు, తాగునీటి నిల్వ చెరువుల అభివృద్ధి, పేదల గృహాలకు కుళాయి కనెక్షన్లు తదితర పనులు చేపట్టనున్నారు. ప్రతి మున్సిపాల్టీలో మురుగునీటిని శుద్ధి చేసి ఆ నీటిని ఇతర అవసరాలకు వినియోగించాలన్నది అమృత్ ప్రధాన లక్ష్యం. అమృత్ పనులు పూర్తయితే పట్టణాల్లో తాగునీరు, మురుగు నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనున్నది.

అమృత్ తొలివిడత పనులు ఇలా..

చిలకలూరిపేట, నరసరావుపేట, తెనాలి మున్సిపాల్టీల్లో అమృత్ తొలివిడత కింద 2015, 2016 ఆర్థిక సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఈ నిధులతో ఆయా మున్సిపాలిటీలలో రక్షిత మంచి నీటి పథకాల విస్తరణ, మురుగునీటి వ్యవస్థ అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ పనులు ఇంకా పూర్తి కాలేదు. నరసరావుపేటలో రూ.13.53 కోట్లతో తాగునీటి పథకం పనులు చేపట్టగా రూ.5.08 కోట్లతో పైపులైన్ నిర్మాణాన్ని పూర్తి చేశారు. తాగునీటి కుళాయిలు, నీటి సరఫరా పైపులైన్, ఓవర్ హెడ్ ట్యాంకు పనులు సాగదీస్తునే ఉన్నారు. తెనాలిలో రూ.9.09 కోట్లతో చేపట్టిన పనులు ఇంకా పూర్తి కాలేదు. 24,329 కుళాయి కనెక్షన్లు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 10,873 కనెక్షన్లు మాత్రమే ఇచ్చారు. నీటి పంపిణీ పైపులైన్ల పనులు పూర్తయాయి. చిలకలూరిపేటలో రూ.149.92 కోట్ల పనులు చేపట్టగా నిధుల కొరతతో చాలావరకు పనులు నిలిచిపోయాయి. రూ.7.70 కోట్లతో 4975 కుళాయి కనెక్షన్లు ఇవ్వాలన్న లక్ష్యం నెరవెరలేదు. పంపింగ్ మెయిన్, డిస్ట్రిబ్యూషన్ పైపులైన్లు, తదితర తాగునీటి పథకం పనులు పూర్తి చేయలేక పోయారు. రూ.132.11 కోట్లతో సాగర్ ప్రధాన కాల్వ నుంచి పట్టణానికి నీటి సరఫరాకు పైపులైన్ నిర్మాణాన్ని చేపట్టగా అవి 37 శాతమే పూర్తయ్యాయి. తాగునీటి విస్తరణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో చిలకలూరిపేట ప్రజలు నీటి కష్టాలను ఎదుర్కొంటున్నారు. మురుగునీటి వ్యవస్థ అభివృద్ధిలో భాగంగా రూ.10.10 కోట్లతో 5 ఎంఎల్‌డీ సామర్థ్యంతో చేపట్టిన ఎస్‌టీపీ పనులు కూడా నిలిచిపోయాయి. మున్సిపల్ వాటా చెల్లించే పరిస్థితి లేకపోవడంతో మున్సిపల్ ఆస్తులు తనఖా పెట్టి రూ.43 కోట్లు ఏపీయూఎఫ్ఐడీసీ నుంచి రుణం తీసుకున్నారు.

పల్నాడులో రూ.275.55 కోట్లతో పనులు

పల్నాడు జిల్లాలోని మున్సిపాల్టీల్లో రూ.182.42 కోట్ల వ్యయంతో తాగునీటి పథకాల విస్తరణ, రూ.93.13 కోట్లతో మురుగునీటి వ్యవస్థ అభివృద్ధి చేసేందుకు అంచనాలను రూపొందించారు. గురజాల నగర పంచాయతీలో రూ.28.28 కోట్లతో తాగునీటి పథకాన్ని విస్తరించనున్నారు. మాచర్ల మున్సిపాల్టీలో రూ.32.30 కోట్లతో తాగు నీటి పథకం అభివృద్ధి చేయనున్నారు. పిడుగురాళ్ల మున్సిపాల్టీలో రూ.20.96 కోట్లు, దాచేపల్లి నగర పంచాయతీలో రూ.24.08 కోట్లు, వినుకొండ మున్సిపాల్టీలో 25.80 కోట్లు, చిలకలూరిపేట మున్సిపాల్టీలో రూ.37.40 కో ట్ల వ్యయంతో తాగునీటి పథకాల అభివృద్ధికి ప్రణా ళికలు సిద్ధం చేశారు. చిలకలూరిపేట మున్సిపాల్టీ లో మురుగునీటి సమస్యల పరిష్కారానికి రూ.69.53 కోట్లతో మురుగునీటి శుద్ధిప్లాంట్ నిర్మిం చాలని నిర్ణయించారు. రూ.23.60 కోట్లతో నరసరావు పేటలో ప్రస్తుతం అమల్లో ఉన్న భూగర్భ డ్రెయినేజి పథకం విస్తరణకు ప్రణాళిక సిద్ధం చేశారు.

గుంటూరు జిల్లాకు రూ.157.95 కోట్లు

గుంటూరు జిల్లా పరిధిలోని గుంటూరు నగర పాలక సంస్థ, పొన్నూరు, తెనాలి మున్సిపాలిటీలకు 157.95 కోట్లతో అమృత్ 2.0 పనులు చేయనున్నారు. తాగునీటి పథకాల అభివృద్ధి రూ.47.14 కోట్లు, మురుగునీటి సమస్యల పరిష్కారానికి రూ.110.81 కోట్లు వెచ్చించేందుకు ప్రణాళికలు రూపొందించారు. గుంటూరు కార్పొరేషన్‌లో రూ.27.21 కోట్ల వ్యయంతో బలహీన వర్గాల కాలనీలకు తాగునీటి పథకాన్ని విస్తరించనున్నారు. పొన్నూరు పురపాలక సంఘంలో రూ.9.90 కోట్లతో తాగునీటి పథకం విస్తరణ, రూ.7.80 కోట్లతో బలహీన వర్గాల కాలనీలకు తాగునీటి వసతి కల్పించనున్నారు. తెనాలిలో రూ.2.23 కోట్లతో పేదల ఇళ్లకు కళాయి కనెక్షన్లు ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. మురుగునీటి వ్యవస్థ అభివృద్ధిలో భాగంగా మురుగునీటి శుద్ధి ప్లాంట్ నిర్మాణానికి రూ.35.10 కోట్లతో అంచనాలు తయారు చేశారు.

బాపట్ల జిల్లాలో రూ.80.08 కోట్లు వ్యయం

బాపట్ల జిల్లాలో నాలుగు మున్సిపాల్టీలకు రూ.80.08 కోట్లు కేటాయించారు. అద్దంకి మున్సిపాల్టీలో బలహీన వర్గాలు నివసించే కాలనీలకు తాగునీటి సరఫరా వ్యవస్థ అభివృద్ధికి రూ.4.82 కోట్లు కేటాయించారు. తాగునీటి పథకాలకి చీరాలకు రూ.23.82 కోట్లు, బాపట్లకు రూ.15 కోట్లు కేటాయించారు. రూ.5.24 కోట్లతో బాపట్లలోని బలహీనవర్గాల కాలనీలకు తాగునీటిని సరఫరా చేయనున్నారు. రేపల్లెలో రక్షిత మంచినీటి పథకం అభివృద్ధికి రూ.26.46 కోట్లు, బలహీన వర్గాలకాలనీల్లో తాగునీటి వసతికి రూ.4.74 కోట్ల వ్యయం చేయనున్నారు.

ధరల నియంత్రణకు.. కమిటీ

- నిర్వీర్యమైపోయిన కమిటీల పునరుజ్జీవం
- చైర్‌పర్సన్‌గా కలెక్టర్, మరో 16 మంది నియామకం
- నూతన విధివిధానాలను ఖరారు చేసిన ప్రభుత్వం
- మొక్కుబడి సమావేశాలు కాకుండా ధరల పర్యవేక్షణకు ఆదేశాలు

రేపల్లె, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): ధరల పర్యవేక్షణ, నియంత్రణ, మార్కెట్ ఇంటర్‌వెన్షన్ జిల్లా కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కొన్నేళ్ల నుంచి నిర్వీర్యమై పోయిన ధరల నియంత్రణ కమిటీకి పునరుజ్జీవం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయిం చింది. అందులో భాగంగానే నూతన కమిటీని నియమించి విధివిధానాలను ఖరారు చేసింది. కమిటీకి కలెక్టర్ చైర్‌పర్సన్‌గా నియమించింది. వైస్‌చైర్మన్‌గా జాయింట్ కలెక్టర్, కన్వీనర్‌గా జిల్లా పౌరసరఫరాల అధికారి, సభ్యులుగా వ్యవసాయాధికారి, ఉద్యాన జేడీ/డీడీ, రైతుబజార్ల ఎస్టేట్ అధికారి, వాణిజ్యపన్నుల శాఖ అధికారి, మార్కెటింగ్ డీడీ/ఏడీ, లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కంట్రోలర్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు, వంటనూనెల మర్చంట్స్ పప్పు మిల్లుల సంఘాల అధ్యక్షులు, రైతు సంఘాలు, రైస్‌మిల్లర్లు, హోల్‌సేల్ తిండి గింజల వ్యాపారుల నుంచి ఒక్కొక్కరిని నియమించాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. వీరితో పాటు రిటైలర్స్ నుంచి ఒకరు, పరిస్థితిని బట్టి ఇతర సరుకులు విక్రయించే వ్యాపారుల నుంచి ఒకరిని నియమించుకోవాలని సూచించింది. ఇటీవల కాలంలో తరచుగా నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ప్రస్తుతం వంటనూనెల ధర లీటర్‌కు రూ.25కి పైగా పెరిగింది. ఉల్లిపాయలు కేజీ రూ.60 వద్ద కొనసాగుతున్నాయి. వెల్లుల్లి ధర కేజీ రూ.300 పైమాటే. కందిపప్పు రూ.150కి పైగా ఉన్నది. బియ్యం ధరలు కేజీ రూ.50 నుంచి రూ.65 వరకు ఉన్నాయి. ఇకపై మొక్కుబడిగా మూడు, నాలుగు నెలలకు సమావేశాలు నిర్వహణకు పరిమితం కాకుండా నిత్యవసర సరుకుల ధరలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించింది. ధరల పరిస్థితి, మార్కెట్‌లో సరుకుల లభ్యతపై ప్రతీ వారం సమీక్షించాలని సూచించింది. ఏదైనా సరుకు ధర పెరిగితే అందుకు దారి తీస్తున్న కారణాలను విశ్లేషించాలి. ఆ వెంటనే ధరలను తగ్గించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలి. సరుకుల బ్లాక్‌మార్కెటింగ్, నిల్వ చేసి కృత్రిమ కొరత సృష్టించడం వంటి చర్యలను అరికట్టాలి. ధరల స్థిరీకరణ ప్రణాళిక రూపొందించి ఎగ్జిక్యూటివ్ కమిటీకి నివేదించాలి. కాగా ప్రణాళికా శాఖ మండల స్థాయిలో కొన్ని ఎంపిక చేసిన సరుకుల ధరలను సేకరించి కన్స్యూమర్ ప్రైస్ మొబైల్ అప్లికేషన్(సీపీ యాప్)లో అప్‌లోడింగ్ చేయాలి. అలానే రైతుబజార్ల ఎస్టేట్ అధికారి కూరగాయల ధరలను ఇదే యాప్‌లో అప్‌లోడింగ్ చేయాలని ప్రభుత్వం సూచించింది.

కాదంటే.. ఔననిలే


స్వర్ణలో గోప్యంగా నిర్వహిస్తున్న బెల్ట్ దుకాణం


వేటపాలెం కాలువకట్ట వద్ద నిర్వహిస్తు బెల్ట్ దుకాణం

- యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా
- మళ్లీ పుట్టుకొస్తున్న బెల్ట్ దుకాణాలు
- పట్టించుకోని అధికారులు

చీరాల, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా, మద్యం అధిక ధరలకు విక్రయాలు, బెల్ట్ దుకాణాల నిర్వహణ జరగకూడదు.. అని సీఎం చంద్రబాబు హెచ్చరిస్తున్నారు. అయితే చీరాల, పర్చూరు నియోజకవర్గాల పరిధిలో అందుకు విరుద్ధంగా జరుగుతున్నా అధికారులు కన్నెత్తి చూడక పోవడం విమర్శలకు తావిస్తోంది. దీంతో సీఎం చంద్రబాబు చెప్పిన మాటలు కాదంటే.. అవుననిలే అన్న చందంగా ఉన్నాయని ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు. చీరాల, వేటపాలెం, చినగంజాం మండలాల పరిధిలో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాపై ప్రతి పక్షాలతో పాటు కూటమి శ్రేణుల సైతం విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. కలెక్టర్ ఏర్పాటు చేసిన మండల స్థాయి కమిటీల క్షేత్రస్థాయి కార్యాచరణ లేకపోవడమే ఇందుకు కారణమని తెలుస్తోంది. ఇటీవల మైనింగ్ అధికారులు ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకుని టూటౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించిన వారి కార్యకలాపాలు ఆగడంలేదు. ఈ క్రమంలో కలెక్టర్, ఎస్పీలు నిర్దిష్టమైన చర్యలు చేపడితే తప్ప ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా ఆగవనడంలో ఎలాంటి సందేహం లేదు.

కనిపించని మండల లెవల్ కమిటీలు

ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాను అరికట్టేందుకు కలెక్టర్ జె.వెంకటమురళి మండలస్థాయి కమిటీలను ఏర్పాటుచేశారు. అయితే ఆ కమిటీలు నామమాత్రంగా కూడా పనిచేయడం లేదనే విమర్శలున్నాయి. అక్రమతవ్వకాలుఎక్కువగా ప్రభుత్వభూముల్లో జరగడం విశేషం.

గుట్టుచప్పుడు కాకుండా బెల్ట్ దుకాణాలు

చీరాల, పర్చూరు ఎక్సైజ్ సర్కిళ్ల పరిధిలో పలుచోట్ల గుట్టుచప్పుడు కాకుండా మద్యం బెల్ట్ దుకాణాలను నిర్వహిస్తున్నారు. పైకి కిరాణా, కూల్‌డ్రింక్స్ విక్రయించే దుకాణంగా చెప్పుకుంటూ గుట్టుగా మద్యం సీసాలను విక్రయిస్తున్నారు. వైన్ షాప్‌లు దూరంగా ఉండే ప్రాంతాల్లో బెల్ట్ దుకాణాలకు గిరాకీ పెరుగుతోంది.


హైవేలో అనధికారికంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్

మూడు కేసులు నమోదు

చీరాల సర్కిల్ పరిధిలో ఇప్పటి వరకు బెల్ట్ దుకాణాలు నిర్వహిస్తున్న ముగ్గురిపై కేసులు నమోదు చేశాం. బెల్ట్ షాపులు ఎవరు నిర్వహించినా ఉపేక్షించేది లేదు. బెల్ట్ షాపుల నిర్వహణకు సంబంధించి ప్రజలు సమాచారం అందించాలని కోరుతున్నాం. వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం.

- నాగేశ్వరరావు, ఎక్సైజ్ సీఐ, చీరాల

ఒక కేసు నమోదు

కొత్త మద్యం పాలసీ వచ్చాక బెల్ట్ దుకాణం నిర్వహిస్తున్న ఒకరిపై కేసు నమోదు చేశాం. బెల్ట్ దుకాణాలు నిర్వహించడం చట్టరీత్యా నేరం. అక్రమంగా మద్యం విక్రయాలు నిర్వహించేవారిని ఉపేక్షించం. దాడులు నిర్వహిస్తున్నాం.

- భుజంగరావు, ఎక్సైజ్ సీఐ, పర్చూరు

అక్రమ తవ్వకాలు వాస్తవం

ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా జరుగుతున్నాయనేది వాస్తవం. మాకు సిబ్బంది కొరత ఉంది. ఒక టెక్నికల్ అసిస్టెంట్, ఒక ఇన్స్‌పెక్టర్ మాత్రమే ఉన్నారు. మా వంతు బాధ్యతగా అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లు పట్టుకుంటున్నాం. పట్టా భూముల్లో ఎవరివనేది తెలుస్తుంది. తర్వాతైనా చర్యలు చేపట్టవచ్చు. ప్రభుత్వ భూముల్లో కూడా అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. కలెక్టర్‌తో మాట్లాడి కట్టడి చేస్తాం. ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాను ఏ మాత్రం ఉపేక్షించం.

- రాజేష్, మైనింగ్ ఏడీ, బాపట్ల

దుకాణాలకు 7 వరకు గడువు

- మద్యం షాపుల ప్రొవిజనల్ లైసెన్సు వ్యాలిడిటీ పెంపు
- నవంబరు 8 నుంచి పర్మినెంట్ లెసెన్సుతోనే వ్యాపారం
- లోకేషన్‌తో పాటు బ్యాంకు గ్యారెంటీల విషయంలో జాప్యం



(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

మద్యం షాపుల ప్రొవిజనల్ లైసెన్సుల గడువు మరో వారం రోజుల పాటు పెంచుతూ ఎక్సైజ్ శాఖ నిర్ణయం తీసుకుంది. తొలుత అక్టోబరు 31తో ప్రొవిజనల్ లైసెన్సుల గడువు ముగుస్తుందని, నవంబరు 1 నుంచి పర్మినెంట్ లైసెన్సు ఉంటేనే వ్యాపారం చేయాలని ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. కానీ నిర్ణీత గడువు అక్టోబరు 31 నాటికి మద్యం షాపుల లైసెన్సు దారుల నుంచి పర్మినెంట్ లైసెన్సుల కోసం పెద్దగా స్పందన లేదు. ఈ క్రమంలో ఈ నెల 7 వరకు ప్రొవిజనల్ లైసెన్సు వ్యాలిడీటీ పెంచడంతో పాటు నవంబరు 8 నుంచి పర్మినెంట్ లైసెన్సు ఉంటేనే మద్యం వ్యాపారాలు చేసే వీలుంటుందని ఎక్సైజ్ శాఖ తెలిపింది. జిల్లాలో 117 మద్యం షాపులకు ప్రొవిజనల్ లైసెన్సులను అక్టోబరు 15న ఎక్సైజ్ శాఖ సదరు యజమానులకు అందించింది. తొలుత ప్రకటించిన అక్టోబరు 31 గడువు నాటికి 117 షాపులలో పది మంది కూడా పర్మినెంట్ లైసెన్సు ప్రొసీజర్ పూర్తి చేయలేదని సమాచారం. చాలా షాపుల లోకేషన్ విషయంలో యజమానులు ఓ అంచనాకు రాకపోవడం తోడు బ్యాంకు గ్యారెంటీలు సమర్పించడంలో కూడా జాప్యం జరగడంతో గడువును పొడిగించారు. పెంచిన గడువును ఉపయోగించుకుని నిర్ణీత తేదీలోగా మద్యం షాపులకు పర్మినెంట్ లైసెన్సు పొందాలని ఎక్సైజ్ శాఖ అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. లోకేషన్ ఎంచుకునేటప్పుడు ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచిస్తున్నారు. క్షేత్రస్థాయి తనిఖీలో భాగంగా షాపు లోకేషన్ విషయంలో నిబంధనలు పాటించలేదని తమ దృష్టికి వస్తే పర్మినెంట్ లైసెన్సు ఇవ్వడం జరగదని అధికారులు తెలిపారు. దీనితో పాటు బ్యాంకు గారెంటీ, కౌంటర్‌పార్టీ అగ్రిమెంట్, షాపు లీజు అగ్రిమెంట్ ఇతరత్రా డాక్యుమెంట్లన్నీ కూడా ఆయా ఎక్సైజ్ స్టేషన్లలో అందించి నవంబరు 7 కల్లా పర్మినెంట్ లైసెన్సులు పొందాలని మద్యం షాపుల యజమానులను ఎక్సైజ్ శాఖ అధికారులు కోరుతున్నారు.

- ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ ప్రారంభం
- 3,53,461 మందికి లబ్ధి.. ఏడాదికి రూ.87.48 కోట్లు వ్యయం

పేదింట.. దీపం

బాపట్ల, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): పేదల ఇంట ఉచిత గ్యాస్ సిలిండర్‌ను ప్రభుత్వం దీపావళి తర్వాత రోజే వెలిగించింది. ఎన్నికల్లో ఉచిత గ్యాస్ సిలిండర్లపై ఇచ్చిన హామీ అమలును జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ప్రారంభించారు. జిల్లాలో దీపం-2 పథకం ద్వారా 3,53,461 మంది లబ్ధి పొందనున్నారు. ఒక్కో సిలిండర్ ధర ప్రస్తుతం రూ.825లు ఉన్నందున ఏడాదికి మూడు అంటే ఒక్కో కుటుంబానికి రూ.2,475లు ఆదా అవనున్నాయి. ఐదేళ్లలో ఈ మొత్తం ఒక్కో కుటుంబానికి రూ.12,375 ప్రయోజనం దక్కనుంది. ఈ పథకం ద్వారా ఏడాదికి ప్రభుత్వం మీద జిల్లా వ్యాప్తంగా రూ.87.48 కోట్ల భారం పడనుంది. అదే ఐదేళ్ల వ్యవధిలో జిల్లావ్యాప్తంగా రూ.437 కోట్లను లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయనుంది. దీపం-2 పథకాన్ని కలెక్టర్ వెంకటమురళి, చీరాల ఎమ్మెల్యే ఎంఎం. కొండయ్యతో కలిసి చీరాల మండల పరిధిలోని ఈపూరుపాలెంలో శుక్రవారం ప్రారంభించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, జవాబుదారీతనం, చిత్తశుద్ధితో ప్రభుత్వం పాలన సాగిస్తోందని కలెక్టర్ తెలిపారు. మహిళలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి దీపం-2 పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని ఎమ్మెల్యే కొండయ్య తెలిపారు. కూటమి పాలనలో రాబోయే రోజులన్నీ సుభిక్షంగా ఉంటాయన్నారు

అన్ని నియోజకవర్గాల్లో....

దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్ల పంపిణీలో యంత్రాంగంతో కలిసి కూటమి పార్టీల నేతలు పాలు పంచుకున్నారు. అమర్తలూరు మండలం ఇంటూరు గ్రామంలో జరిగిన ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీలో ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు పాల్గొన్నారు. మహిళల ఆర్థిక స్వావలంభనకు ముఖ్యమంత్రి చంద్రబాబు కట్టుబడి ఉన్నారని తెలిపారు. రేపల్లె మండలం పరిధిలోని గుడికాయలంక, అద్దంకి, బాపట్ల, పర్చూరు నియోజకవర్గాల్లో జరిగిన సిలిండర్ల పంపిణీ కార్యక్రమంలో నేతలు పాల్గొన్నారు.


ఈపురుపాలెం గ్రామంలో మహిళలకు సిలిండర్లు అందిస్తున్న కలెక్టర్ వెంకటమురళి, చీరాల ఎమ్మెల్యే కొండయ్య

ఎన్టీఆర్ భరోసా పెన్షన్

నిరుపేదలకు కొండంత అండ



పొంచి ఉన్న ప్రమాదం

పర్చూరు, నవంబరు 1(ఆంధ్రజ్యోతి) : వందల మంది ప్రయాణికులు, ప్రజలతో రద్దీగా ఉండే పర్చూరు బొమ్మల సెంటర్ కూడలిలో హైటెన్షన్ విద్యుత్ వైర్లతో ఉన్న ఇనుప విద్యుత్ స్తంభం కూలటానికి సిద్ధంగా ఉంది. దీనికి తోడు వైర్లు సైతం కిందకు జారిపోయి ఉన్నాయి. ఎప్పుడు ఎలాంటి ప్రమాదం చోటుచేసుకుంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. భారీ వాహనాలు రాకపోకలు సాగించే సమయంలో వైర్లు తగిలి తరచూ మంటలు చెలరేగుతున్నా పట్టించుకోవడంలేదు.

మహిళలకు గ్యాస్ సిలిండర్ల పంపిణీ

మార్టూరు,నవంబరు1(ఆంధ్రజ్యోతి): సూపర్ సిక్స్‌లో భాగంగా దీపం 2 పథకం కింద మహిళలకు గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేసే కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం తహసీల్దారు కార్యాలయం వద్ద తెలుగు దేశం పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల తహసీల్దారు టి. ప్రశాంతి చేతుల మీదుగా మహిళలకు గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ వెంకట మురళి

కారంచేడు(పర్చూరు)నవంబరు 1(ఆంధ్రజ్యోతి) : ఎన్టీఆర్ భరోసా పథకం నిరుపేదలకు కొండంత అండగా నిలుస్తుందని బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి అన్నారు. కారంచేడులోని అంబేడ్కర్ కాలనీలో నిర్వహిస్తున్న పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం కలెక్టర్ పరిశీలించారు. స్వయంగా లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేసి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో నిరాదరణకు గురిఅయిన నిరుపేదలకు భరోసా కల్పించటం అభినందనీయం అన్నారు. వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులు, కిడ్నీ వ్యాధి గ్రస్తులకు ప్రతినెలా ప్రభుత్వం పింఛన్లు అందజేస్తుందన్నారు. జిల్లాలో 2,29,635 మంది లబ్ధిదారులకు రూ.95.61 కోట్ల నిధులు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఈకార్యక్రమంలో చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, మండల ప్రత్యేక అధికారి స్యామ్సన్, తహసీల్దార్ జి.అనిత, ఎంపీడీవో గాంధీ, సిబ్బంది పాల్గొన్నారు.



కారంచేడు అంబేద్కర్ నగర్‌లో పింఛన్ పంపిణీ చేస్తున్న కలెక్టర్ వెంకట మురళి

పెన్షన్ల పంపిణీని పరిశీలించిన ఎంపీడీవో

చినగంజాం, నవంబరు 1(ఆంధ్రజ్యోతి) : మండలపరిధిలో జరుగుతున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీడీవో ఏ.శ్రీనివాసమూర్తి పరిశీలించారు. చినగంజాం, కడవకుదురు, గొనసపూడి, పెదగంజాం, కొత్తపాలెం, రాజుబంగారుపాలెం తదితర గ్రామాల్లో జరుగుతున్న పెన్షన్ల పంపిణీని ఆయన పరిశీలించారు. మండల పరిధిలో 96 శాతం పంపిణీ పూర్తి చేసినట్లు తెలిపారు. మిగిలిన వారికి శనివారం అందజేయనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

పింఛన్ల పంపిణీ సక్రమంగా జరిగేలా చూడాలి

అద్దంకిటౌన్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పింఛన్ల పంపిణీ అన్ని గ్రామాలలో సక్రమంగా చేయాలని మండల ప్రత్యేక అధికారి ఎల్. భీమయ్య తెలిపారు. శుక్రవారం మండలంలోని బొమ్మనంపాడు గ్రామంలో జరుగుతున్న పింఛన్ల పంపిణీ ప్రక్రియను ఆయన పరిశీలించారు. అనంతరం గ్రామంలో జ్వరాలు ఎక్కువగా ఉన్నట్లు సమాచారం ఉందని, పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టాలని సూచించారు. శుక్రవారం నాటికి మండలంలో 98శాతం పింఛన్‌ల పంపిణీ పూర్తి చేశామని ఎంపీడీవో బత్తిని సింగయ్య తెలిపారు.



శింగరకొండలో కదళీఫలార్చన

అద్దంకి, నవంబరు1(ఆంధ్రజ్యోతి): శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో అమవాస్య సందర్భంగా శుక్రవారం10 వేల అరటిపండ్లతో దశ సహస్ర కదళీఫల పూజ నిర్వహించారు. దేవాలయంలో శుక్రవారం ఉదయం నిత్య పూజల అనంతరం వేదపండితులు, పూజారులు 11 ఆవృత్తములుగా దశసహస్ర కదళీఫల పూజ నిర్వహించారు.ఉభయదాతలుగా గుంటూరుకు చెందిన న్యూమార్నింగ్ స్టార్ ట్రావెల్స్ అధినేత పొనకాల శ్రీనివాసరావు, యశోద దంపతులు పాల్గొన్నారు.

రేపటి నుంచి స్వాములకు అన్నదానం

ఇంకొల్లు, సెప్టెంబరు 1(ఆంధ్రజ్యోతి) : ఇంకొల్లు అయ్యప్ప సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 3వ తేదీ నుంచి స్థానిక పోలేరమ్మ గుడిలో దీక్షధారణ చేసిన స్వాములకు 41 రోజుల పాటు అన్నదానం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

కాగా,విజయనగరం జిల్లా కుంటినవలస గ్రామానికి చెంది న ఇద్దరు అయ్యప్పలు లావేటి శివ, యామన సింహాచలంలు శబరిమలకు చేపట్టిన పాదయాత్ర శుక్రవారం ఇంకొల్లుకు చేరింది.

పింఛన్ పంపిణీకి సర్వర్ కష్టాలు

పింఛన్ల పంపిణీకి అవస్థ

పర్చూరు, నవంబరు 1(ఆంధ్రజ్యోతి) : పెన్షన్‌ల ప్రక్రియను త్వరిత గతిన సమర్థవంతంగా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేయటంతో అధికారులు ఉరుకులు పరుగులు పెట్టారు. శుక్రవారం ఉదయం 5గంటలకే పంపిణీ కార్యక్రమంలో పాల్గొన అధికారులకు సర్వర్ మొరాయించటంతో ప్రక్రియ అరకొరాగా సాగింది. తరుచూ సర్వర్ మొరాయింటంతో అధికారుల్లో ఒకింత ఆందోళన నెలకొంది. ఉదయం పంపిణీ కార్యక్రమం మందకొడిగా సాగినా మధ్యాహ్నం సర్వర్ పనిచేయటంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. పర్చూరు మండల పరిధిలో 96శాతం వరకు పెన్షన్లను పంపిణీ చేసినట్లు ఎంపీడీవో ప్రద్యుమ్నకుమార్ తెలిపారు. ఈవోఆర్డీ కొసనా సత్యనారాయణ పర్యవేణలో సిబ్బంది పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

ఇబ్బందులు పడిన ఉద్యోగులు

బల్లికురవ, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ఒకటో తేదీనే పింఛన్ల సొమ్ము వృద్ధుల చేతికి అందించాలని ఆదేశాలు ఇచ్చినా సర్వర్ డౌన్ సమస్య కొంప ముంచింది. దీపావళి పండగ సందర్భంగా 31వ తేదీన బ్యాంకులకు సెలవు ఉండటంతో పింఛన్ల సొమ్ముకు ఇబ్బంది లేకుండా 30వ తేదీన నగదు డ్రా చేసి సిబ్బందికి ప్రభుత్వం అందించింది. శుక్రవారం ఉదయం 6 గంటల నుంచే సచివాలయ ఉద్యోగులు గ్రామాలకు చేరి పింఛన్ల పంపిణీ ప్రారంభించారు. కానీ ఉదయం 8 గంటల నుంచే సర్వర్ రాకపోవటంతో పింఛన్‌దారులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. మధ్యాహ్నం రెండు గంటల వరకు సర్వర్ పనిచేయలేదు. ఆ తర్వాత పనిచేయటంతో 85 శాతం మాత్రమే పింఛన్ల పంపిణీ జరిగింది.



ముక్తేశ్వరంలో సర్వర్ డౌన్‌తో పింఛన్ల కోసం సచివాలయం వద్ద ఎదురు చూస్తున్న వృద్ధులు

పెండింగ్ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

బల్లికురవ. నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని యూటీఎఫ్ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం బల్లికురవలో యూటీఎఫ్ స్వర్ణోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా సంఘ బలోపేతానికి విశేష కృషి చేసిన రిటైర్డ్ ఉపాధ్యాయులు, సర్వీసు ఉపాధ్యాయులైన లేమాటి భావన్నారాయణ, జంధ్రాసుపల్లి మోషే, చంటి పుల్లారెడ్డి, చెన్నారెడ్డి, గరిమిడి శ్రీనివాసరావులను ఘనంగా సత్కరించారు. అనంతరం మండల శాఖ సమావేశం జరిగింది. ఈసందర్భంగా నూతన కమిటీని ఎన్నుకొన్నారు. అధ్యక్షులుగా వేణుబాబు, ప్రధాన కార్యదర్శిగా భాస్కరరావు, గౌరవాధ్యక్షులుగా సాంబశివారెడ్డి, ఉపాధ్యక్షులుగా ముంతాజ్, శ్రీనివాసరావులను ఎన్నుకొన్నారు. అదేవిధంగా జిల్లా కౌన్సిలర్లుగా దూళిపాళ్ల శేషగిరి, చంటి శ్రీనివాసరెడ్డి, గాలం వీరాంజనేయులు, అవుల పెద్దబ్బాయిలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.



యూటీఎఫ్ స్వర్ణోత్సవాలలో సీనియర్ ఉపాధ్యాయులను సత్కరిస్తున్న మండల శాఖ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నిధులు మంజూరు కాగానే ఎత్తిపోతల పనులు

బల్లికురవ. నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నాలుగు గ్రామాలలో ఉన్న ఎత్తిపోతల పథకాలు అలంకార ప్రాయం అని గత నెల 30 వ తేదీన వచ్చిన కథనానికి చీరాల ఐడీసీ కార్యనిర్వాహక ఇంజనీరు హజరత్తయ్య స్పందించారు. ఈ మేరకు శుక్రవారం అయన ప్రకటన విడుదల చేశారు. ఉప్పుమాగులూరు ఎత్తిపోతల పథకం పైపులైన్ మోటార్లు మరమ్మతులకు గురయ్యాయని, రూ. 4 కోట్ల నిధుల కోసం ప్రతిపాదనలు పంపామని, అవి మంజూరు కాగానే పనులు చేపడతామన్నారు. అలానే నక్కబొక్కలపాడు ఎత్తిపోతల పథకానికి 400 కేవీపీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ అవసరం అని నివేదిక పంపామన్నారు. అలానే గుంటుపల్లి ఎత్తిపోతల పథకానికి విద్యుత్ లైన్ మరమ్మతులకు గురైందని, ఈ విషయాన్ని విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేశామని ఆయన తెలిపారు.

వీధి లైట్ల నిర్వహణ అస్తవ్యస్తం

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కొత్త స్తంభాలు, లైన్లు ఏర్పాటు

వీధిలైట్లు ఏర్పాటు, నిర్వహణలో మున్సిపాలిటీ విఫలం

అద్దంకి, నవంబరు1(ఆంధ్రజ్యోతి): అద్దంకి మున్సిపాలిటీ పరిధిలో విద్యుత్ లైట్ల నిర్వహణ, కొత్తవి ఏర్పాటులో అధికారులు విఫలమయ్యారని, పలు ప్రాంతాలలో చీకట్లో ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొందని ఆయా ప్రాంతాల ప్రజల తో పాటు ప్రజా ప్రతినిధులు విమర్శిస్తున్నారు. అద్దంకి ఎమ్మెల్యేగా ఉన్న గొట్టిపాటి రవికుమార్ విద్యుత్‌శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో అద్దంకి పట్టణంలో పలు కాలనీలలో కొత్త విద్యుత్ లైన్ల ఏర్పాటుతో పాటు అవసరమైన అన్ని చోట్ల కొత్తగా విద్యుత్ స్తంభాల ఏర్పాటు జరిగింది. అయితే అద్దంకి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలకు వీధిలైట్లు ఏర్పాటు చేయటం అలా ఉంచితే మరమ్మతులకు గురైన వాటిపై పూర్తి నిర్లక్ష్యం కొనసాగుతుంది. ఈ విషయాన్నే ఇటీవల జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో టీడీపీ, వైసీపీ కౌన్సిలర్‌లు మూకుమ్మడిగా ప్రశ్నించారు. రాత్రి సమయాలలో ఆయా కాలనీలలో ప్రజలు వీధుల వెంట నడిచి వెళ్లాలంటే చీకట్లో ఇబ్బంది పడే పరిస్థితి నెలకొంది. ఇక పట్టణంలో ప్రధాన కూడలిగా ఉన్న భవానీ సెంటర్‌లో ఉన్న హైమాస్ట్ లైట్లు కూడా వారం రోజులుగా మరమ్మతులకు గురై వెలగటం లేదు. కూడలి ప్రాంతంలో వాహనచోదకలు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి వీధిలైట్ల మరమ్మతులు వెంటనే చేపట్టడంతో పాటు, అవసరమైన చోట్ల వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



భవానీసెంటర్‌లో వెలగని హైమాస్ట్ లైట్లు

అవినీతికి అండదండలు

మొన్న సస్పెన్షన్.. నేడు పోస్టింగ్..

అటు రాజకీయ ఇటు ఉద్యోగ సంఘ నేతల పైరవీలే కారణం అన్న విమర్శలు

రచ్చకెక్కుతున్న ఖజానా కార్యాలయ భాగోతం

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

అక్కడ అవినీతి వ్యవహారాలు జోరుగా సాగాయి. డబ్బులు ఇస్తేనే బిల్లులు ఓకే చేశారు. లేదంటే నెలల తరబడి పెండింగ్‌లో పెట్టారు. కార్యాలయాన్ని తక్షణం ప్రక్షాళన చేయాల్సిందే.. ఇది విచారణాధికారి నివేదిక. తదనుగుణంగా స్పందించిన కలెక్టర్, ఉన్నతాధికారులు ఇద్దరు అధికారులను సస్పెండ్ చేశారు. మిగిలిన ఉద్యోగులు మొత్తాన్ని అక్కడి నుంచి బదిలీ చేశారు. అవినీతికి నిలయంగా మారిన ఉమ్మడి జిల్లాలోని ఖజానా కార్యాలయానికి సంబంధించి కథాకమామీషు ఇది. అయితే అంతలోనే ఖజానా కార్యాలయంలో కొందరు ఉద్యోగులు ఒక పక్క, ఉద్యోగ సంఘం నాయకులు మరోపక్క రంగంలోకి దిగారు. అవినీతి ఉద్యోగులను కాపాడుకునేందుకు విశ్వప్రయత్నం చేశారు. కుదరకపోవటంతో సదరు ఉద్యోగుల ద్వారా ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తెచ్చారు. ఉన్నతాధికారులపై ఇటు ఉద్యోగ నాయకులు, అటు రాజకీయ నాయకుల ఒత్తిడి పెరగటంతో సస్పెండైన ఉద్యోగులకు తిరిగి పోస్టింగ్‌లు లభించాయి. తదనుగుణంగా చీరాలలో సస్పెండ్ అయిన ఖజానా కార్యాలయ ఉద్యోగి శుక్రవారం ఒంగోలులోని జిల్లా ఖజానా కార్యాలయంలో తిరిగి ఉద్యోగంలో చేరారు.

అవినీతి వ్యవహారాల రచ్చ

ఇటీవల చీరాల ట్రెజరీ కార్యాలయంలో ఉద్యోగుల అవినీతి వ్యవహారాలు తదనుగుణంగా బిల్లుల చెల్లింపులు నిలిచిపోవటం తెలిసిందే. అదే సమయంలో చీరాల ఉపఖజానా కార్యాలయంలో అవినీతికి ఆస్కారం ఉన్న పోస్టింగ్‌ల్లో ఉద్యోగుల బాధ్యతల మార్పు రచ్చకెక్కింది. అప్పటి ఎస్టీవో భాగ్యలక్ష్మీ కార్యాలయంలోని ఉద్యోగుల బాధ్యతలను అకస్మాత్తుగా మార్చేశారు. దానిపై కొందరు ఉద్యోగులు చీరాల ఎమ్మెల్యే కొండయ్యయాదవ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో కొందరికి అన్యాయం జరిగింది, వెంటనే సరిచేయండి అంటూ ఎమ్మెల్యే కొండయ్య జిల్లా అధికారితో పాటు ఉన్నతాధికారులకు లేఖ రాశారు. ఇదే సమయంలో చీరాల ఖజానా కార్యాలయంలో లంచం ఇవ్వందే బిల్లులు మంజూరు కావటం లేదంటూ కొందరు ఫిర్యాదులు చేశారు. దీంతో ఉన్నతాధికారులు దృష్టిసారించారు. బాపట్ల కలెక్టర్ ఆగమేఘాలపై దర్యాప్తునకు ఆదేశించారు. ఆర్డీవో ఒకటి రెండు రోజులు కార్యాలయంలో తిష్టవేసి విచారణ చేశారు. నెలల తరబడి బిల్లుల చెల్లింపులు నిలిచిపోవటం నిజమేనని తేల్చారు. అందుకు అవినీతి వ్యవహారాలే కారణంగా భావించారు. అలాగే ఉద్యోగుల మధ్య అంతర్గత పోరు నడుస్తున్నమాట నిజమేనని ఆ విచారణలో తేల్చిచెప్పారు. అదే సమయంలో విభేదించుకుంటున్న ఉద్యోగులు పోటాపోటీగా రచ్చకెక్కారు. విషయాన్ని గుర్తించి ఉన్నతాధికారులు వారిపై చర్యలు తీసుకున్నారు. చీరాల ఎస్టీవో భాగ్యలక్ష్మీతోపాటు మరో ఉద్యోగిని సస్పెండ్ చేశారు. ఆ కార్యాలయంలోని మిగిలిన ఉద్యోగులందరినీ ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ఇతర సబ్ ట్రెజరీలకు బదిలీ చేశారు.

ఉన్నత స్థాయిలో ఒత్తిళ్లు

సబ్ ట్రెజరీ ఉద్యోగులకు అండగా నిలిచే ఒక ఉద్యోగ సంఘం నాయకుడు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకుని రంగంలోకి దిగినట్లు తెలిసింది. అనుకున్న విధంగా పనులు జరగకపోవటంతో సస్పెండ్ అయిన ఉద్యోగులు బాపట్ల జిల్లాలోని కీలక ప్రజాప్రతినిధికి తెలిపారు తమ సొంతూరి టీడీపీ నాయకులను తీసుకొని ప్రజాప్రతినిధులను కలవటంతో ఆయన కిమ్మనకుండా వారికి మద్దతు తెలిపినట్లు తెలిసింది. సదరు ప్రజాప్రతినిధి వాళ్లకు పోస్టింగ్ ఇవ్వాలని ఉన్నతాధికారులకు సిఫార్సు చేశారు. అందుకనుగుణంగా ఉద్యోగ సంఘం నాయకులు రాష్ట్ర అధికారిపై వత్తిడి పెంచారు.విచారణ అధికారి ఇచ్చిన నివేదికను పక్కన పెట్టి సదరు ఉద్యోగులకు పోస్టింగ్‌లు ఇచ్చా రు. భాగ్యలక్ష్మీతో పాటు మరో ఉద్యోగిని ఒంగోలులోని జిల్లా ట్రెజరీ కార్యాలయానికి పంపారు. ఉద్యోగ సంఘం నాయకుల ఆదేశాల మేరకే ముందుకు సాగే ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంటనే వారికి వారు కోరిన చోట పోస్టింగ్‌లు ఇచ్చేశారు. ఈ వ్యవహారం ఉమ్మడి ప్రకాశం జిల్లాతోపాటు రాష్ట్రస్థాయిలో చర్చనీయాంశంగా మారింది.

సోకిలేరు ఉధృతిలో కొట్టుకుపోయి యువకుడు మృతి

చింతూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం సోకిలేరు వ్యూ పాయింట్ వద్ద వాగు ఉధృతిలో కొట్టుకుపోయి అమినిగడ్డ సాయికృష్ణ(29) మృతిచెందాడు. శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ ఘటనకు సంబంధించి మృతుడి సోదరుడు రవీంద్ర తెలిపిన వివరాలు ఇలా వున్నాయి... ప్రకాశం జిల్లా కాకుటూరివారిపాలేనికి చెందిన సాయికృష్ణ, నాగసాయి, నాగార్జున, రవీంద్ర, వంశీ హైదరాబాద్‌లోని ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగాలు చేస్తున్నారు. వీరిలో వంశీ మినహా మిగిలిన నలుగురూ అన్నదమ్ముల పిల్లలు. వంశీ వీరందరికీ స్నేహితుడు. కాగా దీపావళి సందర్భంగా వచ్చిన సెలవుల నేపథ్యంలో వీరంతా పర్యాటక ప్రదేశాలను సందర్శించాలనుకున్నారు. ఈ క్రమంలో మూడు ద్విచక్ర వాహనాలపై హైదరాబాద్ నుంచి ఈ ఐదుగురు గురువారం బయల్దేరారు. శుక్రవారం ఉదయం భద్రాచలం చేరుకుని సీతారామచంద్ర స్వామి దర్శనం చేసుకున్నారు. అనంతరం అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి వెళ్లేందుకు నిర్ణయించుకున్నారు. దీంతో ప్రయాణం వయా చింతూరు మండలం మీదుగా సాగింది. మార్గమధ్యంలో సోకిలేరు వ్యూ పాయింట్ వద్ద ఆగారు. అప్పటికే పలువురు పర్యాటకులు సోకిలేరు వాగు నీటిలో స్నానం చేసున్నారు. అది చూసిన యువకులు కూడా వాగులో స్నానం చేయాలనుకున్నారు. ఈ క్రమంలో సాయికృష్ణ, నాగసాయి, నాగార్జున కూడా వాగులోకి దిగారు. నీటి ఉధృతికి సాయికృష్ణ కొట్టుకుపోయాడు. దీనిని గమనించిన అక్కడున్న పర్యాటకుల సహకారంతో సాయికృష్ణ మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చారు. అక్కడి నుంచి మిగిలిన నలుగురూ సాయికృష్ణ మృతదేహాన్ని చింతూరు ఏరియా ఆసుపత్రికి ఆటోలో తరలించారు. ఆసుపత్రి వైద్యులు పోలీసులకు సమాచారం అందించారు.



సాయికృష్ణ మృతదేహం

యథేచ్ఛగా కొండభూమి కబ్జా

బోరు వేసి మొక్కలు నాటేందుకు గుంతలు తీసిన అక్రమార్కులు

అడ్డుకున్న చందలూరు గ్రామస్థులు

దర్శి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ భూముల ఆక్రమణకు అక్రమార్కులు తెగబడుతున్నారు. తమకు పట్టాలు ఉన్నాయని యథేచ్ఛగా బోర్లు వేసి మొక్కలు నాటే ప్రయత్నం చేస్తున్నారు. తాజాగా మండలంలోని చందలూరులో కొండభూమిలో 50 ఎకరాలను పాత గుంటూరు జిల్లాకు చెందిన కొంతమంది ఆక్రమించి చదునుచేశారు. చందలూరు రెవెన్యూలోని సర్వేనంబర్ 757లో సుమారు 1,050 ఎకరాల కొండభూమి ఉంది. అందులో చుట్టుపక్కల గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు పశువులు, గొర్రెల మేత అవసరాలకు వినియోగించుకుంటున్నారు. కొన్నిచోట్ల ప్రభుత్వం మొక్కలు కూడా నాటింది.

50 ఎకరాలు అన్యాక్రాంతం

గుంటూరు జిల్లాకు చెందిన ఒకరు కొండ భూమిలో 50 ఎకరాలు ఆక్రమించి దీర్ఘకాలిక పైర్లు వేసేందుకు గుంతలు తీశారు. నీటి అవసరాల కోసం బోరు వేశాడు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు గురువారం అక్కడకు వెళ్లి అడ్డుకున్నారు. భూమి చదును చేస్తున్న ఎక్స్‌కవేటర్‌ను ముందుకు సాగకుండా మహిళలు అడ్డుపడ్డారు. ఈ భూమిపై తనకు హక్కులు ఉన్నాయని, గతంలో తాను పట్టాలు తీసుకున్నానని ఆన్‌లైన్ కూడా తన పేరుమీద ఉందని ఆ అక్రమార్కుడు బుకాయించాడు. అయినప్పటికీ గ్రామస్థులు లెక్కపెట్టలేదు. కొండ భూమికి ఎవరు పట్టాలు ఇస్తారని, నకిలీవి సృష్టించి ప్రభుత్వ భూమి స్వాహా చేసే ప్రయత్నం చేస్తున్నారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో అక్రమార్కుడు తాత్కాలికంగా పనులు నిలిపివేశాడు.



చందలూరు కొండభూమిలో వేసిన బోరు

గత ప్రభుత్వంలో నకి'లీల'లు

గత ప్రభుత్వ హయాంలో అనేక మంది అక్రమార్కులు ప్రభుత్వ స్థలాలకు నకిలీ పట్టాలు సృష్టించి ఆక్రమించే ప్రయత్నంచేసిన విషయం విదితమే. ప్రస్తుతం కొండ భూమిని ఆక్రయించిన వ్యక్తి కూడా చెబుతున్న ప్రకారం ఆ పట్టాలు ఎవరు ఇచ్చారనే విషయం తేలాల్సి ఉంది. నిబంధనల ప్రకారం కొండభూమికి పట్టాలు ఇచ్చే వీలులేదు. ఈవిషయంపై దర్శి తహసీల్దార్ ఎం.శ్రావణ్‌కుమార్‌ను వివరణ కోరగా.. రికార్డులు పరిశీలించి పట్టాలు ఇచ్చారా లేదా అనే విషయాన్ని నిగ్గు తేల్చుతామన్నారు. ప్రభుత్వ భూములను పూర్తిగా పరిరక్షిస్తామన్నారు. ఆక్రమణకు ఎవరు ప్రయత్నించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



కొండభూమిలో మొక్కలు వేసేందుకు తవ్విన గుంతలు

అవీ..ఇవీ


ఆందోళన చేస్తున్న మహిళలతో మాట్లాడుతున్న ఎస్ఐ వెంకటేశ్వర్లు

మద్యం దుకాణం వద్దని ఆందోళన

వేటపాలెం(చీరాల), నవంబరు 1(ఆంధ్రజ్యోతి) : మా ప్రాంతంలో మద్యం దుకాణం వద్దని పలువురు మహిళలు ఆందోళనకు దిగారు. వేటపాలెం రావూరిరోడ్డులో గురువారం రాత్రి ఈ ఘటన జరిగింది. మద్యం దుకాణంతో ఎదురయ్యే సమస్యలను వివరిస్తూ వారు నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న ఎస్సై వెంకటేశ్వర్లు ఆ ప్రాంతానికి వెళ్లి ఆందోళనకు దిగినవారితో మాట్లాడారు. ఆర్డీవోకు, కలెక్టర్‌కు అర్జీలు పెట్టుకోవాలని సూచించారు. తమకు రాతపూర్వకంగా తెలపాలని చెప్పారు. దీంతో వారు ఆందోళన విరమించారు. శుక్రవారం అధికారులకు తమ ప్రాంతంలో మద్యం దుకాణం వద్దని అర్జీలు ఇచ్చినట్లు ఆ ప్రాంత మహిళలు తెలిపారు.


బల్లికురవ ప్రాంతంలోని గ్రానైట్ క్వారీ

4 నుంచి గ్రానైట్ క్వారీలలో

భద్రత వారోత్సవాలు

బల్లికురవ. నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) :గనులలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ఏటా భద్రత వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా బల్లికురవ మండల పరిధిలో ఉన్న గ్రానైట్ క్వారీలలో భద్రత వారోత్సవాలు నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రకాశం జిల్లా చీమకుర్తి వద్ద ఉన్న వీటీసీ అధికారుల పర్యవేక్షణలో భద్రత వారోత్సవాల నిర్వహణకు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేశారు. క్వారీలలో అనుభవం కలిగిన ఫస్టు క్లాస్ మేనేజర్లతో పలువురిని కమిటీ సభ్యులుగా నియమించి అన్ని గ్రానైట్ క్వారీలలో తనిఖీలు చేపట్టి భద్రత పరంగా ఎవరు ఎలాంటి చర్యలు చేపడుతున్నారో నివేదికలను తయారు చేసి పటిష్ట చర్యలు చేపడుతున్నారు. వారోత్సవాలు నిర్వహించేందుకు గ్రానైట్ క్వారీలను ముస్తాబు చేస్తున్నారు.


అనమనమూరు గ్రామసభలో అధికారులకు అర్జీ ఇస్తున్న రైతు

రీసర్వేలో అందరికీ న్యాయం

మేదరమెట్ల, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వంలో గ్రామాలలో సర్వేలో ఏర్పడిన సమస్యలను రీ సర్వేలో పరిష్కారిస్తామని రీ సర్వే డీటీ రవికాంత్ తెలిపారు. శుక్రవారం అనమనమూరులో జరిగిన రీ సర్వే గ్రామ సభకు సర్పంచ్ జంపు హరిబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా 120 మంది రైతులు అధికారులకు అర్జీలు ఇచ్చారు. సర్వే అంతా తప్పుల తడకగా ఉందని రైతులు అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ మహేష్‌బాబు, వీఆర్వో మారుతి సుబ్రహ్మణ్యం , గ్రామ సర్వేయర్‌లు, రైతులు పాల్గొన్నారు.


పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో విజయమ్మ

యద్దనపూడి పీహెచ్‌సీ పరిశీలన

యద్దనపూడి, నవంబరు1 (ఆంధ్రజ్యోతి): యద్దనపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఉదయం డీఎంహెచ్‌వో ఎస్. విజయమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన ఆస్పత్రి భవనాన్ని ఆమె పరిశీలించారు. పాత ప్రభుత్వ ఆస్పత్రి భవనంలోనే ఆస్పత్రి నిర్వహించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో ఉన్న ఏడబ్ల్యూసీ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. తదుపరి మార్టూరు మండలంలో ఉన్న ద్రోణాదుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని విజయమ్మ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి దివ్య లహరి, సూపర్ వైజరు ఆంజనేయులు, సీహెచ్‌వో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చినకాశీగా ఖ్యాతికెక్కిన మణికేశ్వరం

కార్తీక మాసంలో పూజలకు ప్రత్యేక ఏర్పాట్లు


మణికేశ్వరంలోని శివాలయం పక్కనే ప్రవహిస్తున్న గుండ్లకమ్మ నది (వ్యూ)

అద్దంకి, నవంబరు1(ఆంధ్రజ్యోతి): అద్దంకి మండలంలోని మణికేశ్వరం చిన కాశీగా ఖ్యాతికెక్కింది. కాశీలో ఉన్న విధంగానే శివాలయం ముందే శ్మశానం ఉండటం, పక్కనే ఉన్న గుండ్లకమ్మ నది తూర్పు నుంచి పడమరకు ప్రవహించటం విశేషం. కార్తీక మాసంలో మణికేశ్వరంలోని శివాలయానికి ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి గుండ్లకమ్మ నదిలో స్నానాలు చేసి మల్లేశ్వరస్వామిని దర్శించుకుంటారు. శనివారం నుంచి కార్తీక మాసం ప్రారంభం కానుండటంతో దేవాలయం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఈవో గుంటుపల్లి వాసుబాబు, పూజారి నడింపల్లి లక్ష్మీనారాయణలు తెలిపారు.


మణికేశ్వరంలోని శివాలయం

4 వ తేదీ మొదటి సోమవారం, 5 వ తేదీ నాగులచవితి, 9 వ తేదీ కోటి సోమవారం, 11 వ తేదీ 2 వ సోమవారం, 12 వ తేదీ చిలుక ఏకాదశి, 15 వ తేదీ కార్తీక పౌర్ణమి,16 వ తేదీ 3వ సోమవారం, 28 వ తేదీ 4 వసోమవారం,29 వ తేదీ మాస శివరాత్రి, డిసెంబరు2 వ తేదీ పోలి స్వర్గం సందర్భంగా ప్రత్యేక పూజలు జరుగుతాయని తెలిపారు. కార్తీక మాసం ఏర్పాట్లను ఈవో వాసుబాబు, గ్రామ టీడీపీ నేతలు అంజయ్య, బలరామిరెడ్డి తదితరులు పరిశీలించారు.

న్యూజిలాండ్‌కు ఏలూరి, వేగేశన

- టీడీపీ విజయోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు

పర్చూరు, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): ఆంధ్ర తెలుగు అసోసియేషన్ ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, వేగేశన నరేంద్ర వర్మలు శుక్రవారం న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధించిన నేపథ్యంలో అక్కడ తెలుగుదేశం పార్టీ శ్రేణులు విజయోత్సవ సంబరాలు నిర్వహించనున్నారు. అక్కడి అసోసియేషన్ ఆహ్వానం మేరకు ఇరువురు ఎమ్మెల్యేలు న్యూజిల్యాండ్ వెళ్లారు. ఈనెల మూడు, నాలుగో తేదీల్లో జరిగే వేడుకల్లో వారు పాల్గొననున్నారు. భారీ ఎత్తున వేడుకలను నిర్వహించేందుకు మన ఆంధ్ర తెలుగు అసోసియేషన్ విస్తృత ఏర్పాట్లు చేస్తున్నది.


విమానాశ్రయంలో ఎమ్మెల్యేలు ఏలూరి, వేగేశన

ముగిసిన ఉమ్మడి జిల్లా బాలుర ఖోఖో జట్టు శిక్షణ

పంగులూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : అండర్ -17 రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఖోఖో పోటీలలో పాల్గొనే ఉమ్మడి ప్రకాశం జిల్లా బాలుర జట్టుకు శిక్షణ శుక్రవారంతో ముగిసింది. పంగులూరు ఎంఎస్‌ఆర్ అండ్ బీఎస్ఎం జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఎస్‌ఆర్ఆర్ ఖోఖో అకాడమీ ఆధ్వర్యంలో 10 రోజుల పాటు ఈ శిక్షణ జరిగింది. స్కూల్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన శిక్షణలో కంచర్లవారిపల్లి ఉన్నత పాఠశాల పీడీ భవనం కాశీ విశ్వనాథరెడ్డి, రుద్రవరం ఉన్నత పాఠశాల పీడీ కె. హనుమంతరావులు శిక్షకులుగా వ్యవహరించారు. శిక్షణ పొందిన జిల్లా జట్టు ఈ నెల 2వ తేదీ నుంచి 4వ తేదీ వరకు అనకాపల్లి జిల్లా తుమ్మపాలులో జరిగే అండర్ -17 రాష్ట్రస్థాయి బాలుర ఖోఖో పోటీలలో పాల్గొంటారని రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి ఎం.సీతారామిరెడ్డి తెలిపారు.

జట్టులో పాల్గొనే క్రీడాకారులు

ఈ నెల 2వ తేదీ నుంచి అనకాపల్లి జిల్లా తుమ్మపాలులో జరిగే రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలలో పాల్గొనే జిల్లా బాలుర జట్టులో పి.నవీన్, సయ్యద్ షాన్‌వాజ్, టి.మనోజ్, ఎం.అక్షయ్‌కుమార్, ఎం.ఆంజనేయులు (జడ్.పి.హెచ్.ఎస్. పంగులూరు), డి.వినయ్, ఎం.సాగర్‌నాయక్, పి.నరేష్,సి.హెచ్.నాగవర్ధన్ (ఎం.ఎస్.ఆర్. బి.ఎస్.ఎం. జూనియర్ కళాశాల, పంగులూరు), పి.అభిలాష్ (జడ్.పి.హెచ్.ఎస్. రుద్రవరం), ఎస్.రఘుపతి, ఎ.నవనీత్‌కుమార్ (జడ్.పి.హెచ్.ఎస్, కె.వి.పల్లి) పాల్గొంటారని సీతారామిరెడ్డి తెలిపారు. జట్టు మేనేజర్లుగా ఎస్.ఆర్.ఆర్. అకాడమీ సీనియర్ జాతీయ క్రీడాకారులు ఎన్.అజయ్, పి.శివగణేష్‌రెడ్డి వ్యవహరిస్తారని తెలిపారు.


శిక్షణ పూర్తి చేసుకున్న ఉమ్మడి జిల్లా ఖోఖో జట్టు

ఎమ్మెల్యే ఏలూరి కృషితో రెండు అండర్‌పాస్‌ల మంజూరు

మార్టూరు, నవంబరు1(ఆంధ్రజ్యోతి):జాతీయరహదారిపై మార్టూరు మండల పరిధిలో రాజుపాలెం క్రాస్ రోడ్డు , జొన్నతాళి క్రాస్ రోడ్డు వద్ద రెండు అండరుపాస్‌ల మంజూరుకు కృషి చేసిన పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబ శివరావుకు మార్టూరు ప్రాంత ప్రజానీకం తరపున అభినందనలు తెలుపుతున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు ఒంగోలు నుంచి విజయవాడ వెళ్లే 16 వ నంబరు జాతీయరహదారి ఆరులైన్లుగా విస్తరించిన తర్వాత రాజుపాలెం, జొన్నతాళి క్రాస్ రోడ్ల వద్ద అండరుపాస్‌లు ఏర్పాటుచేయకపోవడంతో రోడ్డు ప్రమాదాలు జరిగి ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారన్నారు. విషయాన్ని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నేషనల్ హైవే అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో నేషనల్ హైవే అథారిటీస్ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) రాజుపాలెం రోడ్డు వద్ద పెద్ద అండరుపాస్, జొన్నతాళి వద్ద మినీ అండరుపాస్‌ల నిర్మాణానికి రూ.66.58 కోట్లు మంజూరు చేశారని వారు తెలిపారు. టెండర్ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ రజాక్, తాటి నాగేశ్వరరావు, కామినేని జనార్దన్,పోలూరి సింగయ్య, కాకోలు వెంకటేశ్వర్లు,కన్నెగంటి శ్రీనివాసరావు, సకల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు .


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన

- కలెక్టర్ వెంకటమురళి, ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, నవంబరు 1(ఆంధ్రజ్యోతి) : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని కలెక్టర్ జె. వెంకటమురళి, ఎమ్మెల్యే కొండయ్యలు చెప్పారు. మండల పరిధిలోని ఈపురుపాలెంలో శుక్రవారం ఉచిత సిలిండర్ల పంపిణీని వారు ప్రారంభించారు. లబ్ధిదారులకు సిలిండర్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారన్నారు. రహదారుల అభివృద్ధి, మరమ్మతులకు గాను మొదట విడతగా రూ.15 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఈపురుపాలెంలో ఒకే ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు ఉంటున్నాయని, అలాంటి వారిని గుర్తించి అర్హులైన ప్రతి ఒక్కరికీ నివేశన స్థలాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కొండయ్య కలెక్టర్‌ను కోరారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.6.37 లక్షల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖరనాయుడు, తహసీల్దార్ గోపీకృష్ణ, ఎంపీడీవో శివ సుబ్రమణ్యం, కూటమి నాయకులు నాతాని ఉమామహేశ్వరరావు, గుద్దంటి చంద్రమౌళి, గూడూరి శివరామకృష్ణ పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు పొట్టి శ్రీరాములు

ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడని ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక కామధేను కాంప్లెక్స్ సమీపంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య, పక్కన కలెక్టర్ వెంకటమురళి

బ్యాంకు లింకేజీపై అవగాహన

చీరాలటౌన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : బ్యాంకు లింకేజీ రుణాలపై పొదుపు సంఘాలకు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని సెర్ప్ ఐబీ డైరక్టర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం చీరాల మండల పరిధిలోని వెలుగు కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. మండల సమాఖ్యకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అలాగే బుక్ కీపింగ్‌పై ఆరా తీశారు.

అమరజీవికి నివాళి

చీరాల, నవంబరు 1(ఆంధ్రజ్యోతి) : ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ప్రాణాలను పణంగా పెట్టిన అమరజీవి పొట్టి శ్రీరాములు మరవలేని వ్యక్తని మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం అమరజీవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఎరువు .. దరువు

- కాంప్లెక్స్ ఎరువులు తీసుకుంటేనే యూరియా
- కొన్ని చోట్ల అధిక ధరలకు విక్రయాలు

చీరాల, నవంబరు 1(ఆంధ్రజ్యోతి) : ప్రస్తుతం వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. చీరాల, పర్చూరు వ్యవసాయ సబ్‌డివిజన్ల పరిధిలో సాగులో ఉన్న పైర్లకు ఎరువులు వేస్తున్నారు. శనగ దుక్కులలో కూడా కొందరు ఎరువులను వెదపెడుతున్నారు. దీంతో ఎరువులకు గిరాకీ పెరిగింది. రైతులకు అవసరమైన మేర యూరియా దొరకటం లేదు. కొన్ని చోట్ల కాంప్లెక్స్ ఎరువులు తీసుకుంటేనే యూరియా బస్తాలు ఇస్తామని ముడిపెడుతున్నారని రైతులు చెప్తున్నారు. ఇదిలా ఉంటే కొన్ని చోట్ల ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఫలితంగా రైతుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి తగిన చర్యలు తీసుకుని యూరియా కొరత లేకుండా చూడటంతో పాటు, అధిక ధరలను నియంత్రించాలని రైతులు కోరుతున్నారు.


మోపెడ్‌లపై ఎరువుల బస్తాలను తీసుకెళ్తున్న రైతులు

క్రైం కార్నర్

ఇద్దరు నిందితుల అరెస్ట్

- రూ.2.57 లక్షల విలువ గల సొత్తు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన రూరల్ సీఐ శేషగిరిరావు

ఈపూరుపాలెం(చీరాలటౌన్), నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : పొలాల్లోని విద్యుత్ మోటార్‌లు, పలు గేదెలను చోరీ చేసిన ఇద్దరు నిందితులను ఈపూరుపాలెం పోలీసులు అరెస్ట్ చేశారు. రూరల్ సీఐ శేషగిరిరావు ఈపూరుపాలెం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. చీరాల మండల పరిధిలోని తోటవారిపాలెం కృపానగర్‌కు చెందిన బుద్దాపు కిషోర్, దాసరి రాంబాబు చెడు వ్యసనాలకు బానిసలుగా మారారు. ఈక్రమంలోనే గ్రామంలో రెక్కీ నిర్వహించి పొలాల్లోని పలు విద్యుత్ మోటార్‌లు, గేదెల చోరీలకు పాల్పడుతున్నారు. ఈక్రమంలో అందిన ఫిర్యాదు మేరకు రెండు బృందాలుగా ఏర్పడిన పోలీసులు నిందితులు ఇద్దరినీ శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. అలాగే 13 మోటార్‌లు, 2 గేదెలు, 2 దూడలను స్వాధీనం చేసుకున్నారు. కేసులోని మరి కొందరు అనుమానితుల కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. నిందితులపై కర్నూలు, చీరాల, కర్లపాలెం, కొత్తపట్నం, దర్శి టూటౌన్ స్టేషన్‌లో కేసులు ఉన్నట్లు సీఐ తెలిపారు. కేసును వేగవంతంగా ఛేదించిన ఎస్సై శివకుమార్, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు.


వివరాలు వెల్లడిస్తున్న సీఐ

టీడీపీ, వైసీపీ వర్గాల కొట్లాట

బల్లికురవ. నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఉప్పుమాగులూరు ఎస్సీ కాలనీలో దీపావళి బాణసంచా కాల్చే విషయమై టీడీపీ, వైసీపీ వర్గీయుల మధ్య గురువారం రాత్రి కొట్లాటకు దారి తీసింది. అందిన సమాచారం మేరకు టీడీపీకి చెందిన మేరిబాబు బాణ సంచా కాల్చుతుండగా అదే కాలనీకి చెందిన వైసీపీ వర్గీయుడు యోహాన్ వచ్చి టపాయసులు తన ఇంటి మీద పడ్డాయని ఘర్షణకు దిగాడు. ఇద్దరి మధ్య వాదనలు జరుగుతుండగా వారి మధ్యలోకి వెళ్లిన టీడీపీకి చెందిన జొన్నలగడ్డ కరుణకు గాయాలు అయ్యాయి. వెంటనే టీడీపీ వర్గియులను గుంటూరు వైద్యశాలకు తరలించారు. తమపై యోహాన్, నాగరాజు వెంకటస్వామి దాడి చేశారని టీడీపీ వారు ఫిర్యాదు చేశారు. వైసీపీకి చెందిన యోహాన్ కూడా వైద్యశాలలో చేరినట్లు సమాచారం. శుక్రవారం ఇరు వర్గాలకు చెందిన వారు బల్లికురవ పోలీసుస్టేషన్‌కు చేరారు. వారం రోజుల వ్యవధిలోనే ఉప్పుమాగులూరు ఎస్సీ కాలనీలో ఘర్షణలు జరగటం రెండో సారి.

కారునుంచి మంటలు

పంగులూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని 16వ నెంబరు జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న కారులో మంటలు చెలరేగాయి. ఈ ఘటన శుక్రవారం భగవాన్ రాజుపాలెం సమీపంలో పెట్రోలు బంక్ ఎదురుగా జరిగింది. నేషనల్ హైవే సిబ్బంది అందించిన సమాచారం మేరకు ఒంగోలు కోర్టు సెంటర్‌కు చెందిన కారు షోరూమ్ మేనేజర్ డి.శివకుమార్ శుక్రవారం ఉదయం ఒంగోలు వైపు నుంచి గుంటూరు వైపు కారులో వెళుతున్నాడు. మండలంలోని భగవాన్‌రాజుపాలెం వద్ద ఫ్లై ఓవర్ దిగుతుండగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కారులో మంటలు చెలరేగాయి. దీంతో శివకుమార్ రోడ్డు మార్జిన్‌లో కారు ఆపి దిగిపోయాడు. అద్దంకి ఫైర్ స్టేషన్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పారు. కారులో ప్రయాణిస్తున్న శివకుమార్ మంటలు గుర్తించి దిగిపోవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదని హైవే సిబ్బంది తెలిపారు.


మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

డివైడర్‌ను ఢీ కొన్న కారు

మేదరమెట్ల, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): అత్యవసర రన్‌వేలో కారు డివైడర్‌ను ఢీ కొన్న సంఘటనలో ఇరువురికి స్వల్ప గాయాలు అయ్యాయి. శుక్రవారం గుంటూరు వైపు నుంచి ఒంగోలు వెళుతున్న కారు పి. గుడిపాడు-కొరిశపాడు మధ్య అత్యవసర రన్‌వేపై డివైడర్‌ను ఢీ కొంది. ఈ సంఘటనలో కారులోని ఇరువురికి స్వల్ప గాయాలు అయ్యాయి. కారు ఢీ కొన్న సిమెంటు దిమ్మె ఒంగోలు , గుంటూరు రోడ్డు మధ్యకు వచ్చింది.

సంక్షిప్తంగా..

ఏఎస్ఐ సైదాకు ఎస్ఐగా ఉద్యోగోన్నతి

మార్టూరు, నవంబరు1 (ఆంధ్రజ్యోతి):మార్టూరు పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న షేక్ సైదాకు ఎస్ఐ గా ప్రమోషన్ లభించింది. గత రెండేళ్లు నుంచి ఆయన స్టేషన్‌లో ఏఎస్ఐగా పనిచేస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన స్టేషన్ నుంచి రిలీవ్ అయ్యారు. అనంతరం జిల్లా కేంద్రం బాపట్ల ఎస్పీ కార్యాలయంలో సైదా రిపోర్టు చేశారు.

పేదల అభ్యున్నతికి దీపం - 2 పథకం దోహదం

అద్దంకి, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): పేదకుటుంబాల అభ్యున్నతికి దీపం 2 పథకం దోహద పడుతుందని తహసీల్దార్ శ్రీచరణ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని చిన్నకొత్తపల్లిలో దీపం - 2 పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శంకరరావు, టీడీపీ నేతలు కరి పరమేష్, మానం మురళీమోహన్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని ఇందిరకు నివాళి

అద్దంకిటౌన్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఉక్కు మహిళ అని రోటరీ క్లబ్ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య అన్నారు. ఆమె 40వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఇందిరా నగర్‌లోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రోటరీ కార్యదర్శి సీహెచ్ మురళి సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, పీఎల్‌వీ నరసింహారావు, వెంకటేశ్వర్లు స్థానికులు పాల్గొన్నారు.


అద్దంకి పట్టణంలో దీపావళి సందర్భంగా బాణసంచా వెలుగులు

ఉత్సాహంగా దీపావళి

అద్దంకి, నవంబరు1(ఆంధ్రజ్యోతి): దీపావళిని ప్రజలు ఉల్లాసంగా, ఉత్సాహంగా జరుపుకున్నారు. గురువారం రాత్రి పిల్లలు, పెద్దలు, యువకులు మహిళలు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. ప్రధాన రోడ్ల వెంబడి షాపుల వద్ద కూడా పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు.

చీరాలలో ఘనంగా


చీరాలటౌన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : చీరాల నియోజకవర్గ పరిధిలో గురువారం ఘనంగా దీపావళి పర్వదినాన్ని ప్రజలు నిర్వహించారు. బాణసంచా కాల్చుతూ వేడుకలు నిర్వహించారు. అలాగే స్థానిక ఎంజీసీ కాలనీలో 15 అడుగుల నరకాసురుని ప్రతిమను ఊరేగించి దహనం చేశారు. మరోవైపు ధరలు పెద్ద ఎత్తునే పేలినా కొనుగోలుకు ప్రజలు బాగానే ఉత్సాహం చూపారు.


వెలుగులీనిన లోగిళ్లు

చినగంజాం : మండల పరిధిలోని ప్రజలు దీపావళి పండుగను సందడిగా నిర్వహించారు. పెద్దలు, మహిళలు, యువతీ యువకులు, చిన్నారులు ఆనందోత్సాహాల మధ్య బాణసంచా కాల్చారు. మహిళలు తమ ఇళ్ల లోగిళ్లలో ప్రమిదలను వెలిగించారు. గ్రామాలు టపాసుల మోతతో మారుమోగాయి.

- చీరాల ఎంజీసీ కాలనీలో
- 15 అడుగుల నరకాసురుని ప్రతిమ దహనం


చీరాలలో రిక్షాపై నరకాసురుని ప్రతిమను ఊరేగిస్తున్న స్థానికులు





'సోమశిల'లో 69.125 టీఎంసీల నిల్వ

అనంతసాగరం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : సోమశిల జలాశయానికి ఎగువ నుంచి 19,434 క్యూసెక్కుల ప్రవాహం కొనసాగుతోంది. డ్యాం పూర్తి సామర్థ్యం 77.988 టీఎంసీలు కాగా 69.125 టీఎంసీల నీరు నిల్వ ఉంది. దిగువ డెల్టాకు 2100, కండలేరుకు 10,000, ఉత్తర కాలువకు 300 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు.

4 నుంచి ఎస్ఏఎంపీ-2 పరీక్షలు

నెల్లూరు (విద్య), నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఈ నెల 4వ తేదీ నుంచి సెల్ఫ్ అసెస్మెంట్ మోడల్ పేపర్-2 (ఎస్ఏఎంపీ-2) పరీక్షలు నిర్వహిస్తున్నట్లు డీఈఓ ఆర్.బాలాజీరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఈఆర్టీ తయారు చేసిన ప్రశ్నపత్రాలను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు కాంప్లెక్స్‌ల ద్వారా, ఉన్నత పాఠశాలలకు ఎంఆర్‌సీల ద్వారా ఏ రోజుకారోజు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ఆయా యాజమాన్యాలు వారి సొంత ప్రశ్నపత్రాలతోనే పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. అలాగే జిల్లాలోని రెండు పాఠశాలలకు మాత్రమే 4వ తేదీన సంస్కృతం పరీక్ష ఉంటుందని, మిగిలిన అన్ని పాఠశాలలకు 6 నుంచి 8వతేదీ వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. విద్యార్థులంతా పరీక్షలకు సన్నద్ధమయ్యేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



నెల్లూరులోని మూలస్థానేశ్వరుడి ఆలయంలో భక్తుల సందడి



నోములు నోచుకుంటున్న భక్తులు

సంబరంగా దీపావళి

- ఇంటింట లక్ష్మీపూజ... టపాకాయల మోత

నెల్లూరు (సాంస్కృతికం, ఆంధ్రజ్యోతి) : దీపాల పండుగ దీపా వళిని జిల్లావాసులు గురువారం సంబ రంగా జరుపుకున్నారు. ఇళ్లు, దేవాల యాలు, వ్యాపార సంస్థలు దీపాల వెలుగులో కళకళలాడాయి. ఉదయం లక్ష్మీదేవిని పూజించి నోరు తీపి చేసు కున్నారు. సాయంత్రం ఇంటింట దీపకాంతులకుతోడు చిన్నారుల కేరింతలు, టపాకా యల మోతతో సందడి చేశారు. ఆలయాల్లో విశేష అలంకరణ, పూజలు జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కేదారేశ్వర నోములు నోచారు. ఇక, జిల్లాలోని మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి కుటుంబ సభ్యులతో, పొంగూరు నారాయణ జనం మధ్య దీపావళి జరుపుకున్నారు. ఈ దీపావళి సందర్భంగా జిల్లాలో రూ.కోట్లలో బాణసంచా వ్యాపారం జరిగింది.



బాణసంచా కాల్చుతున్న నగరవాసులు

రేపు డీఆర్సీ సమావేశం

నెల్లూరు (హరనాథపురం), నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల మూడవ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు నగరంలోని జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా సమీక్ష మండలి (డీఆర్సీ) సమావేశం జరగనుంది. వాస్తవంగా శనివారమే ఈ సమావేశంలో జరగాల్సి ఉండగా అనివార్య కారణాల వల్ల మరుసటి రోజుకు వాయిదా వేశారు. కాగా, ఆదివారం జరిగే ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌తోపాటు జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొంటారు. సమావేశ అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు మైనారిటీ అధికారులతో సమీక్ష, 4 గంటలకు వివిధ వర్గాల ప్రజాప్రతినిధులతో మంత్రి ఫరూక్ పాల్గొంటారు. అనంతరం నంద్యాలకు బయలు దేరి వెళతారు.

గుంతల రోడ్లకు మహర్దశ

- 'గుంతలు లేని రోడ్లు' కార్యక్రమం నేడు ప్రారంభం
- జిల్లాకు రూ.18.42 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- మరో రూ.64.77 కోట్లకు ప్రతిపాదనలు పంపిన ఆర్అండ్‌బీ

నెల్లూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : గుంతలమయంగా మారిన రోడ్లను బాగు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించింది. రానున్న రెండున్నర నెలల్లో గుంతలు కనిపించ కుండా ఉండేలా చర్యలు మొదలుపెట్టింది. అందుకుగానూ 'గుంతలు లేని రోడ్లు' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించింది. శనివారం ఈ కార్యక్రమాన్ని విజయనగరం జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారం భించనుండగా జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు ప్రారంభించ నున్నారు. ఇందుకుగాను జిల్లాకు రూ.18.42 కోట్లు కేటాయించగా, ఇందులో రూ.17.50 కోట్లు గుంతలు పూడ్చేందుకు, మరో రూ.92 లక్షలు రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్ల తొలగింపునకు (జంగిల్ క్లియరెన్స్) ఖర్చు చేయనున్నారు. వెంటనే టెండర్లు పిలిచి జనవరి 15లోపు రోడ్లపై గుంతలు పూడ్చాలని జిల్లా అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. మొత్తంగా జిల్లాలో 82 ప్రధాన రోడ్లపై గుంతలను పూడ్చనున్నారు. కాగా జిల్లాలో మరో 24 ప్రధాన రోడ్లను పూర్తిగా బాగు చేసేందుకు జిల్లా ఆర్అండ్‌బీ అధికారులు రూ.64.77 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. త్వరలోనే ఈ ప్రతిపాదనలకు కూడా ఆమోదం లభించే అవకాశాలు ఉన్నట్లు భావిస్తున్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక 45 రోడ్లపై ఏర్పడ్డ గుంతలను అత్యవసరంగా పూడ్చేందుకు 4.16 కోట్లు కేటాయించిన విషయం తెలిసిందే. కాగా 'గుంతలు లేని రోడ్లు' కార్యక్రమంపై ఆర్అండ్‌బీ ఎస్ఈ ఎం గంగాధర 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా శనివారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, జనవరి 15లోపు రోడ్లపై గుంతలన్నీ పూడుస్తామని వెల్లడించారు.



కార్తీకం.. ముక్తి దాయకం!

- ఆధ్యాత్మిక కార్యక్రమాలతో చక్కని ఆరోగ్యం
- ఉపవాసాలు, శాకాహార భోజనంతో చక్కని ఫలితాలు
- నేటి నుంచి కార్తీక మాసం

శివకేశవులకు అత్యంత ప్రీతికరమైన కార్తీక మాసం ఆరంభమైంది. జన్మజన్మల పాపాలను పటాపంచలు చేసి మానవుడికి మోక్షం కలిగించే మాసంగా ప్రసిద్ధి చెందిన కార్తీక మాసంలో చేసే స్నాన, పూజ, జపాదులు, దానం, దీప దానం, వనభోజనాలు వంటివి విశేషం. శైవ, వైష్ణవ ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతాయి. వేకువజామున చన్నీటి స్నానాలు.. శివ, వైష్ణవ ఆలయ దర్శనాలు, ఉపవాసాస దీక్షలు, ఇంటి ముంగిట, ఆలయ ప్రాంగణాలు దీపకాంతులతో కళకళలాడతాయి. ఇంతటి పవిత్రమై మాసంలో చేసే ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా చక్కటి ఆరోగ్యం పొందడంతోపాటు ప్రజల్లో భక్తిభావాలు పెంపొందుతాయి.

6

రేషనలైజేషన్ పేరుతో వీఏఏల బదిలీలు

వరికుంటపాడు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): రైతుసేవా కేంద్రాల్లో విధులు నిర్వర్తించే వీఏఏలను రేషనలైజేషన్ పేరుతో బదిలీలు చేసేందుకు కూటమి ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. అదే జరిగితే ప్రస్తుతం మండలాల్లో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగుల సంఖ్య భారీగా తగ్గిపోయే అవకాశం ఉంది. మెట్ట ప్రాంతమైన ఉదయగిరి సబ్ డివిజన్‌లో అలాంటి పరిస్థితి మరీంత ఎక్కువ కానుంది. వరికుంటపాడులో 12మందికి గాను ఆరుగురు, సీతారామపురంలో 9మందికి ఆరుగురు, దుత్తలూరులో 11మందికి ఏడుగురు, మర్రిపాడులో 17మందికి ఏడుగురు, ఉదయగిరిలో 12మందికి 9మందిని బదిలీ చేసేందుకు ఉన్నతాధికారులు ప్రక్రియ ప్రారంభించారు. అయితే మెట్ట ప్రాంతాల్లోని వరి పంటను ప్రామాణికంగా తీసుకొని ఇక్కడి ఉద్యోగులను డెల్టా ప్రాంతాలకు శాశ్వతంగా బదిలీ చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని రైతులు అంటున్నారు. ఈ ప్రాంతంలో అధికంగా మొక్కజొన్న, జొన్న మినుము, పసుపు, శనగ, సజ్జ, పొద్దుతిరుగుడు వంటి పంటలను సాగే చేసే రైతులు భవిష్యత్తులో వర్షాల తాకిడికి రిజర్వాయర్లు, చెరువుల్లోకి నీరు చేరితే వరి సాగువైపు మొగ్గు చూపుతారు. ఇలాంటి తరుణంలో కేవలం వరి సాగు ఈ-క్రాప్‌ను నిర్ధారించి బదిలీలు చేపడితే భవిష్యత్తులో తమకు సలహాలు ఇచ్చే ఉద్యోగులు కనిపించరేమోనని రైతుల్లో అయోమయం నెలకొంది.

అట్టహాసంగా దీపం-2

- పండుగ వాతావరణంలో ఉచిత సిలిండర్ల పంపిణీ
- జిల్లాలో 4.06 లక్షల మందికి లబ్ధి
- నాలుగు నెలలకోసారి సిలిండర్ అందజేత
- నెల్లూరు, ఆత్మకూరులో పాల్గొన్న మంత్రులు నారాయణ, ఆనం
- నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ఇతర నాయకుల హాజరు

నెల్లూరు (హరనాథపురం), నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : దీపం-2 పథకం ద్వారా జిల్లాలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం పండుగ వాతావరణంలో ప్రారంభమైంది. జిల్లాలో 4,06,522 మంది దీపం-2 పథకానికి అర్హులని సివిల్ సప్లయిస్ అధికారులు తేల్చారు. 4 నెలలకు ఓ సిలిండర్ చొప్పున సంవత్సరానికి మూడు సిలిండర్లను అందచేస్తారు. ప్రస్తుతం సిలిండర్ ధర రూ.840. ఒక్కో కనెక్షన్ కలిగిన కుటుంబానికి సంవత్సరానికి రూ.2,520 లబ్ధి చేకూరుతుంది. మొత్తం కనెక్షన్ల మీద ప్రభుత్వానికి రూ. 102 కోట్ల భారం పడుతుంది. ఉచిత సిలిండర్ల కోసం సాధారణ పద్ధతిలో బుక్ చేసుకున్న వారికి శుక్రవారం సిలిండర్లు అందచేశారు. శుక్రవారం నుంచి మార్చి 2025 లోగా మొదటి సిలిండర్ పొందవచ్చు. బుక్ చేసిన 48 గంటల్లో లబ్ధిదారులకు డీబీటీ ప్రభుత్వం ప్రభుత్వం సబ్సిడీని వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తుంది. రెండో సిలిండర్‌ను ఏప్రిల్ నుంచి జూలైలోగా, 3వ దానిని ఆగస్టు నుంచి నవంబరులోగా లబ్ధిదారులు పొందవచ్చు.

- టోల్ ఫ్రీ నెంబర్ 1967

అర్హత ఉండి ఉచిత సిలిండర్ రాలేదని భావిస్తే 1967 టోల్ ఫ్రీ నంబరుకు (మిగతా 4లో)



ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీకి పచ్చ జెండా ఊపుతున్న మంత్రి నారాయణ, టీడీపీ నేత కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి



ఆత్మకూరులో మహిళలకు సిలిండరు అందజేస్తున్న మంత్రి ఆనం



సిలిండర్ల వాహనాన్ని అడ్డుకున్న స్థానికులు

సిలిండర్లలో చేతివాటం!

- ఒకదానిలో ఉన్న గ్యాస్ మరో సిలిండర్‌లోకి!
- ఏజెన్సీ సిబ్బందిని పట్టుకున్న స్థానికులు



ఖాళీ సిలిండర్‌కు గ్యాస్ లోడు చేసే పరికరాన్ని చూపిస్తున్న రైతు

బుచ్చిరెడ్డిపాళెం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు, డెలివరీ బాయ్‌ల కక్కుర్తి బుచ్చిరెడ్డిపాళెంలో బయటపడింది. వినియోగదారులకు అందజేసే ఫుల్ సిలిండర్‌లోని గ్యాస్ ఖాళీ సిలిండర్‌లోకి నింపుతూ స్థానికులకు అడ్డంగా దొరికిపోయారు. గురువారం మండలంలోని జొన్నవాడలో బైపాస్ రోడ్డు నుంచి తూర్పు వైపు పొలాల్లోకి వెళ్ళే డొంకలో హెచ్‌పీ గ్యాస్ సిలిండర్ల డెలివరీ వాహనం ఆగింది. అందులో ఫుల్ సిలిండర్‌లోని గ్యాస్‌ను ఖాళీ సిలిండర్‌లోకి నింపుతున్న కృష్ణ అనే డెలివరీ అసిస్టెంట్‌ను స్థానిక రైతులు, యువకులు అడ్డుకున్నారు. పోలీసులకు పట్టిస్తామనే సరికి బతిమలాడటం ప్రారంభించాడు. తనది నెల్లూరులోని పద్మావతి సెంటర్ (నిప్పో ఫ్యాక్టరీ వెనుక)లోని హెచ్‌పీ వంట గ్యాస్ లక్ష్మి ఏజెన్సీగా చెప్పి వదిలేయమని ప్రాధేయపడ్డాడు. ససేమిరా (మిగతా 4లో)



అమరజీవి ఆశయాలు కొనసాగిస్తాం

- మంత్రి నారాయణ

ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నెల్లూరులో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహానికి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు నివాళులర్పించారు. పొట్టిశ్రీరాములు ఆత్మబలిదానంతో భాషాప్రయోక్త రాష్ట్రా లు ఏర్పడి తెలుగువారికి గుర్తింపు లభించిందని, ఆ మహనీయుని ఆశయాలు కొనసాగిస్తామని మంత్రి నారాయణ తెలిపారు.

94.01 శాతం పింఛన్ల పంపిణీ

నెల్లూరు(హరనాథపురం), నవంబరు 1(ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ శుక్రవారం పెద్ద ఎత్తున జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ, కలెక్టర్ ఆనంద్, అధికారులు పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. జిల్లాలో 3,08,759 మంది పింఛనుదారులు ఉండగా ఒక్కరోజే 94.01 శాతం మందికి పంపిణీ చేశారు.

22 మండలాల్లో ధాన్యం సేకరణ కేంద్రాలు

నెల్లూరు(హరనాథపురం), నవంబరు1 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల ముగిసిన ఖరీఫ్ పంట కాలానికి సంబంధించి ధాన్యం కొనుగోళ్ల కోసం జిల్లాలో 22 మండలాల్లో 30 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్ ఎల్ లక్ష్మీనరసింహారావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఖరీఫ్ పంట కాలంలో జిల్లాలో మొత్తం 37,978 ఎకరాల్లో 1,29,583 టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని వ్యవసాయశాఖ వారు నివేదిక ఇచ్చారన్నారు. ఇందుకోసం ధాన్యం సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ఆ పంటకు కనీస మద్దతు ధర గ్రేడ్-ఏ రకానికి క్వింటాలుకు రూ.2320గా, సాధారణ రకానికి క్వింటాలుకు రూ.2300గా నిర్ణయించిందని తెలిపారు. ధాన్యం మద్దతు ధర, కొనుగోళ్లపై ఫిర్యాదుల కోసం తమ కార్యాలయంలో 8520879979 టోల్ ఫ్రీ నంబరు ఏర్పాటు చేశామన్నారు. వివరాలకు ఆ నెంబరును సంప్రదించాలని కోరారు.

కందుకూరులో కలకలం

- ఏఎంసీ మాజీ చైర్మన్‌పై ప్రత్యర్థుల దాడి
- టీడీపీలోని మరోవర్గం దాడి చేయడంతో సంచలనం
- ఆనందపురంలో ఉద్రిక్తత

కందుకూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆనందపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, ఏఎంసీ మాజీ చైర్మన్ తల్లపనేని వెంకటేశ్వర్లుపై ఆయన ప్రత్యర్థులు దాడి చేశా రు. గ్రామంలోని ఎస్టీ కాలనీలో మంచినీటి పైప్‌లైను నిర్మాణ పనులను గురువారం రాత్రి ఎనిమిదిన్నర గంటల ప్రాంతంలో వెంకటేశ్వర్లు పరిశీలించి ఇంటికి వస్తుండగా మార్గమధ్యంలో పార్టీలోని ప్రత్యర్థి వర్గీయులు ఆయనపై దాడిచేసి తీవ్రంగా కొట్టారు. నలుగురు వ్యక్తులు దాడి చేసినట్లు సమాచారం. టీడీపీ ఆవిర్భావం నుంచి ఉన్న వెంకటేశ్వర్లు 2015 నుంచి 2019 వరకు కందుకూరు ఏఎంసీ చైర్మన్‌గా రెండు సార్లు పని చేశారు. మాజీ ఎమ్మెల్యే దివి శివరాం ముఖ్య అనుచరుడిగా గుర్తింపు పొందిన వెంకటేశ్వర్లు 2019 ఎన్నికల్లో శివరాం కు టిక్కెట్ ఇవ్వలేదన్న కారణంతో వైసీపీ అభ్యర్థి మహీధరరెడ్డికి మద్దతుగా పనిచేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ గూటికి చేరి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు విజయం కోసం పనిచేశారు. ఆనందపురంలో టీడీపీలోనే మరో వర్గానికి నాయకత్వం వహిస్తున్న తల్లపనేని రవి, ఆయన సోదరుడు, మరో ఇద్దరు పథకం ప్రకారం తనపై దాడిచేశారని వెంకటేశ్వర్లు తెలిపారు. అనంతరం పోలీసులు వచ్చి గ్రామంలో బందోబస్తు ఏర్పాటు చేశారని తెలిపారు. రాజకీయదాడుల ఘటనలు కొన్నేళ్లుగా నియోజకవర్గంలో లేవని ఇటువంటి సంస్కృతి బలపడితే ప్రమాదకరమని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తుండటం విశేషం.



విద్యుత్ సరఫరా చేసి, సాగుకు సహకరించండి!

నిరంతరం విద్యుత్ సరఫరా చేసి, పంటల సాగుకు సహకరించాలని కోరుతూ కావలిలోని విద్యుత్ డీఈ కార్యాలయం వద్ద శుక్రవారం జలదంకి మండలం గట్టుపల్లి చింతలపాలెం రైతులు ఆందోళన చేశారు. అనంతరం డీఈ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గట్టుపల్లి చింతల పాలెం ఫీడర్‌కు జేఎల్ఎం లేనం దున విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం ఏర్ప డుతోందన్నారు. నీరందక సాగు చేసుకోవాలన్నా, నారుమడులు పోసుకోవా లన్నా ఇబ్బందిగా మారిం దన్నారు. జేఎల్ఎంను నియమించి పంటలు పండించుకు నేందుకు సహకరించాలని ఏఈని, డీఈని అనేకమార్లు కోరినా పట్టించు కోలేదని వాపోయారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ డీఈకి లేఖ అందించినా అధికారుల్లో స్పందన లేనందునే ఈ ఆందోళన చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

- కావలి టౌన్ (ఆంధ్రజ్యోతి)

ఓ టీచరు


మంచి మనసు

● టెన్త్ విద్యార్థులకు ఫీజు చెల్లింపు

పిల్లలకు విద్యాబుద్ధులే కాదు.. వారికి ఆర్థిక తోడ్పాటు అందించే గురువులు చాలా అరుదుగా ఉంటారు. అలాంటి అరుదైన ఉపాధ్యాయుల్లో ఒకరిగా నిలిచారు. చల్లా చంద్రశేఖరరెడ్డి, అనంతసాగరం మండలం చిలకలమర్రి ఉన్నత పాఠశాలలో గణిత ఉపా ధ్యాయుడిగా పని చేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి పదో తర గతికి చెందిన 22 మంది విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల ఫీజు మొత్తం రూ.2,750 నగదును హెచ్ఎంకు అందజేశారు. అందరూ పేద విద్యార్థులు కావడంతో తన వంతుగా సాయంగా ఫీజు రుసుం అందజేసినట్లు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన్ను తోటి ఉపాధ్యాయులు, సిబ్బంది, స్థానికులు అభినందించారు.



- అనంతసాగరం (ఆంధ్రజ్యోతి)



కార్తీకం..

ముక్తి దాయకం!

● ఆధ్యాత్మిక కార్యక్రమాలతో చక్కని ఆరోగ్యం
● ఉపవాసాలు, శాకాహార భోజనంతో చక్కని ఫలితాలు
● నేటి నుంచి కార్తీక మాసం

ఆత్మకూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : కార్తీక మాసం శనివారం ప్రారంభం కానుండగా, ఈ మాసంలో నాలుగు సోమవారాలు (4, 11, 18, 25 తేదీలు) వస్తాయి. అదే క్రమంలో ఈ నెల 5న నాగులచవితి, 6న నాగులపంచమి, 9న కోటి సోమవారం, 15న కార్తీక పౌర్ణమి వస్తాయి. శివ భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ మాసంలో పరమే శ్వరుడిని ఆరాధిస్తారు. ఏ ఇల్లు చూసినా ధూపదీపాలతో ఆధ్యాత్మిక శోభను సంతరిం చుకుని కనిపి స్తుంది. కార్తీకమాసంలో పట్టణాలు మొదలు పల్లెల్లోని ఆలయాల్లో భక్తుల సందడి నెలకుం టుంది. కార్తీక మాసంలోనే ఎక్కువగా ప్రజలు ఏటా అయ్యప్ప దీక్ష మాలను ధరిస్తారు.

● ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ

కార్తీక మాసం ప్రారంభంతో జిల్లాల్లోని ప్రముఖ శైవాలయాలు ఆధ్యాత్మికశోభను సంతరించుకున్నాయి. నెల్లూరులోని మూలస్థానేశ్వరుడు, రాజరాజేశ్వరి అమ్మవారి ఆల యాలతోపాటు జొన్నవాడలోని కామాక్షితాయి, సంగంలోని కామాక్షిదేవి సమేత సంగ మేశ్వరస్వామి, విడవలూరు మండలం రామతీర్థంలోని రామలింగేశ్వరుడు, ఇందుకూరు పేట మండలం మైపాడు తీరంలోని శివాలయాల్లో కార్తీకమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు, పలు కార్యక్రమాలు జరగనున్నాయి.

● చక్కని ఆరోగ్యం

కార్తీక మాసంలో సూర్యోదయానికి ముందు చన్నీటి స్నానం ఎంతో ఆరోగ్యదాయకం. చల్లని నీటిలో అధిక ఉష్ణం ఉండటం వలన వివిధ రకాల అంటురోగాలు దూరమవుతాయని వైద్యనిపుణులు చెబుతున్నారు. ప్రాతఃకాలంలో చన్నీటి స్నానాలు ఆచరించడం, ఇంటి ముంగిళ్లలో ఆవుపేడను కలిపిన నీటిని చల్లడంతోపాటు బియ్యపు పిండితో ముగ్గులు వేస్తారు. ఇంటి ద్వారాలకు పసుపు కుంకుమను పూయడంతో తెలుగుదనం ఉట్టిపడడంతో పాటు యాంటిబయాటిక్‌గా ఉపయోగపడి క్రిమికీటకాలు ఇంటిలోకి రానివ్వకుండా ఉపకరిస్తాయి.

● దీప దానం ముఖ్యం



సంగంలోని కామాక్షిదేవి సంగమేశ్వరాలయం

కార్తీకంలో చేయాల్సిన మొట్టమొదటి పనుల్లో ఉండేది దీప దానం అని పెద్దలు చెబుతుంటారు. అలాగే తులసి కోట దగ్గర తప్పనిసరిగా ఉద యం, సాయంత్రం దీపం వెలి గించాలి. ఈ మాసంలో చేసే దీపారాధనకు విశేషమైన ప్రా ముఖ్యత ఉంటుంది. ఎవరైనా తెలిసీ తెలియక చేసిన పాపాలు దీపదానం చేయడం వల్ల తొలగి పోతాయని భక్తులు విశ్వసిస్తారు. ఇంటి ముందు వెలిగించే దీపాలు ఎంతో ఆహ్లాదాన్ని నింపుతాయి. దీపాలకు వినియోగించే నెయ్యి, నువ్వులనూనె నుంచి వచ్చే వాసనకు ఇంట్లోకి క్రిమికీటకాలు రాకుండా నివారించబడతాయి. ఈ వాసనలు మనం పీల్చడం ద్వారా ఉదర సంబంధిత వ్యాధులు వారికి కొంత ఉపశమనం లభించే అవకాశాలు ఉన్నాయి.

● ఉపవాసాలు, శాకాహార భోజనం

కార్తీకమాసంలో ఉపవాసాలు, శాకాహార భోజనంతో చక్కని ఫలితాలు కలుగుతాయి. ఉపవాసాల కారణంగా వివిధ రకాల రుగ్మతలను నివారించుకో వచ్చని వైద్యులు చెబుతున్నారు. ఉల్లిపాయలు, గుమ్మడి, పసుపు, ఉప్పు, కారం ఈ మాసంలో నిషేధితాలుగా చెప్పబడుతున్నాయి. తద్వారా ఆరోగ్య సమస్యలకు కొంత మేరకు ఉపశమనం లభిస్తుందని వైద్యశాస్త్రాలు చెబుతున్నాయి. ఉపవాసంతో శరీరంలోని కొవ్వును తగ్గించుకునే అవకాశాలు ఉన్నాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులు మాత్రం ఉపవాసాలకు దూరంగా ఉండటమే మంచిది.



నెల్లూరు: విద్యుద్దీప వెలుగుల్లో మూలస్థానేశ్వరుడి ఆలయం

● వన భోజనాలు

ఈ మాసంలో పట్టణాల్లో, పల్లెల్లో ఏర్పాటు చేసే సహపంక్తి భోజనాలు ప్రజల్లో సమైఖ్యతను పెంపొందిస్తా యనడంలో సందేహం లేదు. ఈ మాసంలో వనభోజనాలు ఏర్పాటు చేయడం ఆనవాయితీ. గ్రామాల్లోని చిన్నాపెద్ద ఒక చోట చేరి కలసి భోజనం చేయడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుంది. వాటికితోడు దైవ కార్యక్రమాల్లో పాల్గొనడంతో తమలో ఉన్న ద్వేషభావాలు తొలిగిపోయి స్నేహభావంతో మసులుకొనే అవకాశాలున్నాయి.

● **భగినీ హస్త భోజనం (అన్నా చెల్లెళ్ల పండుగ)** : ఈ నెల 3వ తేదీన భగినీ హస్త భోజనం (అన్నా చెల్లెళ్ల పండుగ) వస్తుంది. ఈ రోజున సోదరులు తమ సోదరీమణుల ఇం టికి వెళ్లి భోజనం చేసి వారిని ఆశీర్వ దించి తగిన బహుమతి ఇచ్చివచ్చి నట్లయితే సోదరులకు ఏమైన యమగండాలు ఉంటే తొలిగిపోతా యని పురాణాలు చెబుతున్నాయి. అంతే కాదు అన్నాతమ్ముళ్లు, అక్కా చెల్లెళ్ల మధ్య అనుబంధం బలపడుతుంది.

కార్తీక మాసంలో ముఖ్యమైన రోజులు

తేదీ	వారం	ప్రత్యేకత
2	శనివారం	కార్తీకమాసం ప్రారంభం
3	ఆదివారం	భగినీ హస్త భోజనం
4	సోమవారం	మొదటి కార్తీక సోమవారం
5	మంగళవారం	నాగుల చవితి
6	బుధవారం	నాగుల పంచమి
9	శనివారం	కోటి సోమవారం
11	సోమవారం	2వ కార్తీక సోమవారం
15	శుక్రవారం	కార్తీక పౌర్ణమి
18	సోమవారం	3వ కార్తీక సోమవారం
25	సోమవారం	4వ కార్తీక సోమవారం
26	మంగళవారం	సర్వ ఏకాదశి

● **కోటి సోమవారం** : ఈ నెల 9వ తేదీన కోటి సోమవారం వస్తుంది. ఇదే రోజు గోపాష్టమి (గోపూజ) పర్వదినంగా కూడా పరిగణిస్తారు.

● **కార్తీక పౌర్ణమి** : 15వ తేదీన శుక్రవారం కార్తీక పౌర్ణమి. ఆ రోజున పరమశివుడికి ప్రీతిపాత్రమైన జ్వాలాతోరణ ఉత్సవం జరుగుతుంది.

ఇటు పర్యాటకం.. అటు ఆధ్యాత్మికం

● భైరవుని రూపాంతరమే భైరవకోన ● శైవక్షేత్రం ఘటిక సిద్ధేశ్వరం

ఉదయగిరి రూరల్/సీతారామపురం (ఆంధ్రజ్యోతి) : భక్తులను, పర్యాటకులను ఆనంద పరవశానముంచే వెలుగొండ అడవుల్లో కొలువైన శైవక్షేత్రాలు భైరవకోన, ఘటిక సిద్ధేశ్వరం. ఓ వైపు భక్తులు.. మరోవైపు పర్యాటకుల మదిని దోచే ప్రకృతి రమణీయ దృశ్యాలు.. ఎత్తయిన కొండలు.. దుమికే జలపాతాలు.. పారే సెలయేళ్లు.. పక్షుల కిలకిలరావాలు.. ఎటుచూసినా పచ్చదనం.. భక్తులను తన్మయాన అలరారించే శివలింగాలు.. ఏడాది పొడవునా నందినోట జాలువారే నీరు.. పరమశివునికి అత్యంత ప్రీతిపాత్రమైన బిల్వపత్రాలు.. నిత్యం శివనామస్మరణతో ఈ క్షేత్రాలు మారుమోగుతాయి. కడప, ప్రకాశం, నెల్లూరు జిల్లాల సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న ఈ ప్రాంతానికి భక్తులు తరలి వస్తుంటారు.

● కోటిలింగాలకోన, భైరవకోన: మూడు పర్వతాలకు మధ్యనున్న ఈ ప్రాంతంలో ఎంతో ప్రశాంతంగా ప్రకృతి అందాలతో రమణీయంగా ఉంటుంది. బ్రహ్మ, రుద్ర, విష్ణు పర్వతాలుగా ఆ మూడు కొండలను పిలుస్తారు. వాటి నడుమున్న భైరవకోనకు క్షేత్రపాలకుడిగా బాలభైరవుడని చెబుతారు. భైరవుడు బాలుడు కావడంతో దుర్గాదేవి అక్కడికి వచ్చిందని, భార్గవముని తపస్సు మూలంగా శివుడు భర్గేశ్వరుడిగా వెలిశాడని చెపుతారు. భైరవ, దుర్గ, భర్గులకు 128 ఆలయాలు నిర్మించారని, కోటి లింగాలను అక్కడ ప్రతిష్ఠించారని చారిత్రక కథనం. ఈ ప్రాంతాన్ని పూర్వం ధర్మారణ్యం అని పిలిచేవారని అంటారు. అప్పట్లో వెలిసిన 128 ఆలయాలు కాలగర్భంలో కలిసినా ఏకశిలలో తొలిచిన గుహలో ఉన్న అష్టలింగాల ఆలయాలు నేడు దర్శనమిస్తాయి. శశినాగలింగం, రుద్రలింగం, నగరికేశ్వరలింగం, విశ్వేశ్వరలింగం, భర్గేశ్వరలింగం, రామేశ్వరలింగం, మల్లికార్జునలింగం, భైరవలింగం అనే ఈ అష్టలింగాలను భక్తులు దర్శనం చేసుకుంటారు.



భైరవకోనలో కనువిందు చేస్తున్న సొనవాన జలపాతం

● **శైవక్షేత్రం ఘుటికసిద్ధేశ్వరం** : ఈ క్షేత్రం అత్యంత ప్రాచీనమైంది. దక్షిణ కాశిగా పిలవబడుతోంది. త్రేతాయుగంలో అగస్త్యముని తపస్సు చేస్తుంటే ఘుటక మింగేలోపు స్వామి, అమ్మవారు ప్రత్యక్షమవుతారు. అందువల్ల స్వామివారిని ఘుటికసిద్ధేశ్వరస్వామిగా, అమ్మవారిని సిద్ధేశ్వరదేవిగా పిలవబడతారు. ఘుటికసిద్ధేశ్వరంలో శివునికి అత్యంత ఇష్టమైన బిల్వపత్రాలు, నాగలింగ పుష్పాలు ఉన్నాయి. ఈ పత్రాలు, పువ్వులతో భక్తులు స్వామివారికి పూజలు నిర్వహిస్తుంటారు. ఘుటికసిద్ధేశ్వర్యంలో ప్రతిరోజు రాత్రి సమయాల్లో శివుని విగ్రహం చుట్టూ ఓ సర్పం ప్రదక్షణ చేస్తుంటుందని చరిత్ర చెబుతోంది. క్షేత్రంలో ఏడాది పొడవునా నందినోట జలధార వస్తుండడం, ఏకశిల ధ్వజస్తంభం ప్రతిష్ఠించి ఉండడం మరో విశేషం. దీనికిడోడు ఘుటికసిద్ధేశ్వరంలో ఉన్న నిత్యాన్నదాన సత్రాన్ని దాతల సహకారంతో 1971లో ఏర్పాటు చేశారు. సద్గురు కాశినాయన నిత్యాన్నదాన క్షేత్రంలో భక్తులు ఏ సమయంలో వెళ్లినా భోజనం వడ్డిస్తారు.



సీతారామపురం : ఒకే రాతిలో మలిచిన అష్టలింగాలయాల వద్ద భక్తులు

సిలిండర్లలో చేతివాటం!

(3వ పేజీ తరువాయి)

అన్న స్థానికులు ఏజెన్సీ మనోజ్‌కు ఫిర్యాదు చేశారు. వెంటనే అక్కడకు చేరుకున్న మనోజ్‌ను నిలదీశారు. గ్యాస్ డౌన్‌లోడు చేసిన రాడ్‌ను చూసి ఫిర్యాదు చేశాడు. తప్పుచేసిన డెలివరీ అసిస్టెంట్‌ను విధుల్లో నుంచి తొలగిస్తామని తెలిపారు. స్థానికులు శాంతించడంతో వాహనాన్ని తీసుకెళ్లారు.

● గ్యాస్ మోసం వెలుగులోకి..

గ్యాస్ సిలిండర్లలో ఏజెన్సీ నిర్వాహకులు, డెలివరీ బాయ్స్ చేతివాటంతో వినియోగదారులు మోసపోతున్నారు. నెలరోజులకుపైగా రావాల్సిన సిలిండర్‌లోని గ్యాస్ 15, 20 రోజులకో వస్తుండటంతో స్టౌ బాగోలేదనే వేరే కారణాలు చెప్పి తప్పించుకుంటున్నారు. అయితే, జొన్నవాడలో జరిగిన ఘటనను పరిశీలిస్తే వారి మోసం బట్టబయలు అయింది. నిత్యం ఇలా జరుగుతన్నా పౌరసరఫరాల శాఖ అధికారులు మిన్నకుండిపోవడంపై విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్యాస్ వినియోగదారులు కోరుతున్నారు.

అట్టహాసంగా దీపం-2

(3వ పేజీ తరువాయి)

ఫోన్ చేసి వివరాలు అడగవచ్చు. ఫిర్యాదు కూడా చేయవచ్చు. ఉచిత సిలిండర్ల కోసం ఏవిధమైన దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. సాధారణ బుకింగ్ మాదిరి గానే ఉచిత సిలిండర్ కోసం బుక్ చేయవచ్చు. క్రియాశీలకంగా ఉన్న ఎల్‌పీజీ కనెక్షన్లు, ఆధార్ నంబరు అనుసంధానం, తెల్లరేషన్ కార్డు, ఇతర శాఖ డేటాబేస్‌తో సరిపోలిన ఎల్‌పీజీ కనెక్షన్ ఉన్నవారికి ఈ పథకం వర్తిస్తుంది. అర్హులైన లబ్ధిదారులకు ఫోన్‌లో మెసేజ్ ద్వారా సమాచారం అందిస్తున్నారు.

● పండుగలా ప్రారంభం

నెల్లూరులోని బంగ్లాతోట ప్రాంతంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఉచిత సిలిండర్ల పంపిణీని జెండా ఊపి ప్రారంభించారు. లబ్ధిదారులకు సిలిండర్లను అందజేశారు. కలెక్టర్ ఆనంద్, కమిషనర్ సూర్యతేజ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, సివిల్ సప్లయిస్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే, ఆత్మకూరులో రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి లబ్ధిదారులకు సిలిండర్లను అందజేశారు. మనుబోలులో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కోవూరులో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, నెల్లూరు రూరల్‌లో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి మహిళలకు ఉచిత సిలిండర్లను పంపిణీ చేశారు.

'ఆంధ్రజ్యోతి'కి నటి వాణిశ్రీ అభినందనలు

నెల్లూరు రూరల్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : తాను చేసిన ఆర్థిక సాయంతో నెల్లూరు రూరల్ మండలం సౌత్‌మోపూరులో నిర్మించిన జడ్పీ హైస్కూల్‌లో చదువుకున్న ఎంతో మంది ఉద్యోగులుగా ఎదగడంపై సినీ నటి వాణిశ్రీ హర్షం వ్యక్తం చేశారు. 'ఉద్యోగుల ఊరు సౌత్‌మోపూరు' శీర్షికతో ఇటీవల ఆంధ్రజ్యోతి దిన పత్రిక ప్రచురించిన ప్రత్యేక కథనంపై ఆమె స్పందించారు. శుక్రవారం ఆంధ్రజ్యోతి ప్రతినిధికి ఫోన్ చేసి సంతోషాన్ని వ్యక్తం చేశారు. తన దాతృత్వం వల్ల ఒక ఊరిలో ఇంతమంది ఉద్యోగులు కావడం గర్వంగా ఉందన్నారు. చుట్టుపక్కల 11 గ్రామాల్లో ఎక్కడా లేనంతగా సౌత్‌మోపూరులోనే ఇంతమంది ఉద్యోగులుగా స్థిరపడటానికి వాణిశ్రీ జడ్పీ హైస్కూల్ కారణం కావడం తన జీవితంలో మరుపురానిదని తెలిపారు. ఇలాంటి స్ఫూర్తిదాయకమైన కథనాన్ని వెలుగులోకి తెచ్చినందుకు 'ఆంధ్రజ్యోతి' అభినందనలు తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళకు తీవ్రగాయాలు

● చిన్నారికి తప్పిన ప్రమాదం

బుచ్చిరెడ్డిపాళెం, నవంబరు1(ఆంధ్రజ్యోతి): పసిబిడ్డను చంకన వేసుకుని రోడ్డు దాటుతున్న ఓ గిరిజన మహిళను పామూరు నుంచి నెల్లూరుకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు బుచ్చిరెడ్డిపాళెంలోని రాఘవరెడ్డి కాలనీవ ద్ద ఢీకొంది. దీంతో ఆ మహిళకు తీవ్రగాయాల య్యాయి. చంకలోని సుమారు 2ఏళ్ల పసిబిడ్డ రోడ్డు పక్కన పడిపోయినా ప్రమాదం తప్పింది. బాధిత మహిళను చికిత్స నిమిత్తం 108లో బుచ్చి ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు ప్రాథమిక చికిత్స అనంతరం మెరు గైన వైద్యం కోసం నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళ

ప్రయాణికుడిపై ట్రావెల్స్ బస్ డ్రైవర్ దాడి

● డ్రైవర్‌ను చుట్టుముట్టిన బాధితుడి బంధువులు
● పోలీసుల జోక్యంతో సర్దుమణిగిన వివాదం



బస్సు వద్ద గుమిగూడిన బాధితుడి బంధువులు, ప్రయాణికులు



గాయాలతో బాధితుడు లాజర్

కావలిరూరల్, నవంబరు1(ఆంధ్రజ్యోతి): ఓ ప్రయాణికుడిపై హైదరాబాద్ వెళ్తున్న చెర్రీ ట్రావెల్స్ బస్ డ్రైవర్ దాడి చేసిన ఘటన శుక్రవారం రాత్రి కావలి ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా జరిగింది. బాధితుడు వివరాల మేరకు... పట్టణంలోని అరుంధతీయ వాడకు చెందిన మన్నేపల్లి లాజర్ హైదరాబాద్ వెళ్లేందుకు చెర్రీ ట్రావెల్స్ బస్‌లో టికెట్ బుక్ చేసుకున్నాడు. ఆయన కావలిలో బస్ ఎక్కబోగా లాజర్ మద్యం సేవించి ఉన్నందున బస్ ఎక్కవద్దని ట్రావెల్ బస్ డ్రైవర్ కొండేటి శ్రీకాంత్ వారించాడు. దీంతో తన టికెట్ నగదు తనకు ఇవ్వాలని లాజర్ అడగడంతో డ్రైవర్ శ్రీకాంత్ కాలితో తన్ని దాడి చేశాడు. దీంతో ప్రయాణికుడికి పన్ను విరిగి గాయాల య్యాయి. ఈ ఘటనతో బాధితుడు రోడ్డుపై బైఠాయించాడు. విషయం తెలుసుకున్న బాధితుడి బంధువులు అక్కడకు చేరుకున్నారు. విషయం తెలుసుకున్న 1వ పట్టణ ఎస్ఐ సుమన్ అక్కడకు చేరుకుని ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా జనాలను చెదరగొట్టి బాధితుడిని చికిత్స నిమిత్తం ఏరియా వైద్యశాలకు పంపి డ్రైవర్ శ్రీకాంత్‌ను అదుపులోకి తీసుకుని రెండవ పట్టణ పోలీసులకు అప్పగించడంతో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేటి నుంచి రాష్ట్ర యోగా పోటీలు

● పకడ్బందీ ఏర్పాటు చేయాలి : డీఈవో

నెల్లూరు(విద్య), నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : పాఠశాలల క్రీడా సమాఖ్య (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో 68వ రాష్ట్రస్థాయి అండర్-14, 17 బాల, బాలికల యోగా పోటీల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు ఎస్‌జీఎఫ్ ప్రతినిధులు తెలిపారు. నెల్లూరులోని దర్గామిట్ట జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శని, ఆదివారాల్లో జరిగే ఈ పోటీలకు రాష్ట్రంలోని పాత జిల్లాల ప్రాతిపదికన 13 జిల్లాల నుంచి 400 మంది క్రీడాకారులు హాజరవుతున్నారు. వీరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా బాలుర పాఠశాలలో బాలురకు, బాలికల పాఠశాలలో బాలికలకు వసతి, భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాల ఆవరణలో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి ఆర్ బాలాజీరావు మాట్లాడుతూ రాష్ట్ర పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు, ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా పకడ్బందీగా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోటీల నిర్వహణకు సంబంధించిన పలు అంశాలపై ఎస్‌జీఎఫ్ సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. పోటీల ప్రారంభో త్సవానికి మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, కలెక్టర్ ఆనంద్, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధు లు, అధికారులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఎస్ విజయ, జిల్లా వ్యాయామ ఉపా ధ్యాయ సంఘం నేతలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి కళ్యాణం

నెల్లూరు (సాంస్కృతికం), నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని బాలాజీనగర్ సీతారామ మందిరంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి ఆల యంలో శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. వికాస్ ప్రజాహిత సేవా సమితి ఆధ్వర్యంలో సమితి వ్యవస్థాపకు డు కర్తం ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పాల్గొన్న భక్తు ల్లో ఐదుగురిని లాటరీ ద్వారా ఎంపిక చేసి వస్త్రాలు అందజేశారు. కార్పొరేటర్ వేనాటి శ్రీకాంత్‌రెడ్డి, కిషోర్, అమరా మోహన్‌రావు, రత్నం, తన్నీరు మస్తాన్ రావు, ఎంపీ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

అంకమ్మ ఆలయ ఈవోగా కార్తీక్

కందుకూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కందుకూరు గ్రామదేవత అంకమ్మ దేవాలయం ఈఓగా పి కార్తీక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ అంకమ్మ ఆలయ అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు.





అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం

కావలిటౌన్, నవంబరు1 (ఆంధ్రజ్యోతి): పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగంతోనే ఆంధ్ర రాష్ట్ర అవ తరణ జరిగిందని, ఆయన త్యాగం చిరస్మరణీయమని ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి పేర్కొ న్నారు. శుక్రవారం ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ట్రంకురోడ్డులోని శ్రీరా ములు విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తటవర్తి రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి రామకృష్ణ, టీడీపీ నేతలు గుత్తికొండ కిషోర్, మలిశెట్టి వెంకటేశ్వర్లు, తిరివీధి ప్రసాద్, జ్యోతి బాబురావు, తటవర్తి వాసు, అర్షియా పాల్గొన్నారు.



కావలిటౌన్: పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి, తదితరులు

● బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ సీవీసీ సత్యం, పట్టణ అధ్యక్షుడు బ్రహ్మానందం, ఏపీ జీఎస్టీ మెంబరు అమరా సుబ్బారావు, బెల్లంకొండ మాల్యాద్రి, కిరణ్ తదితరులు పాల్గొని శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైసీపీ కార్యాలయంలో నేతలు శ్రీరాములు చిత్రపటానికి నివాళు లర్పించారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి అళహరి సుధాకర్ నివాళులర్పించారు. కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి లేళ్లపల్లి సురేష్‌బాబు తదితరులు నివాళులర్పించారు.

●కందుకూరు: స్థానిక టీడీపీ కార్యాల యంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వ ర్యంలో ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వ హించారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ నాయకులతో కలిసి పొట్టిశ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాసవీ క్లబ్ ప్రతినిధులు ఆధ్వర్యంలో పట్టణం లోని బండ్ల మిట్ట సెంటర్‌లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నివాళులు అర్పించారు.

● ఆత్మకూరు: ఆత్మకూరు పట్టణంలో ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సత్రం సెంటర్‌లో ఏఎంసీ మాజీ చైర్మన్ ఇందూరు వెంకట రమణరెడ్డి, పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు అమరజీవి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు పొన్నూరు హజరత్తయ్య, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గార్లపాటి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

● సంగం : సంగంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దారు కార్యాలయ ఆవరణలో ఉన్న శ్రీపొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

● దుత్తలూరు (ఉదయగిరి రూరల్) : ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు వై నాగరాజు, ఉద్యోగులు శ్రీపొట్టి శ్రీరాములకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సందానీ, ఆర్ఐ గులాం, వీఆర్వోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాళ్లపాడు ఆయకట్టుకు నీరందిస్తాం : ఎమ్మెల్యే ఇంటూరి

లింగసముద్రం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : రాళ్లపాడు ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలో వరి పైరు సాగుకు నీరందిస్తామని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు. శుక్రవారం పెంట్రాల పంచాయతీ పరిధిలోని రాళ్లపాడు అతిథి గృహం వద్ద పలు గ్రామాల ఆయకట్టు రైతులు, అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రాజెక్టులో 17.3 అడుగుల నీరు ఉందని, అధికారులతో చర్చించి ఈ సీజన్‌లో ఆయకట్టు రైతులు వరి నారుమళ్లు సాగు చేసుకొనేందుకు నీరు విడుదల తేదీని నిర్ణయిస్తామని చెప్పారు. ఆయకట్టు పరిధిలోని చివరి ఎకరాకు నీరందించే బాధ్యత తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఈలు వెంకటేశ్వరరావు, మధుసూదనరావు, ఏఈలు చంద్రమౌళి, మనోహర్, ఏడీఏలు రామిరెడ్డి, అనసూయ, ఏఓ అబ్రహాంలింకన్, ఆయకట్టు మాజీ చైర్మెన్ వరదయ్య, మాజీ సర్పంచు కిలారి కొండయ్య, మండల తెలుగు రైతు అధ్యక్షులు మద్దాలి రామారావు సుమారు 300 మంది రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి

ఎం సురేష్‌బాబు, వ్యవసాయాధికారి, కలిగిరి



కలిగిరి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి):ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, రాయితీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎం సురేష్‌బాబు కోరారు.

? రైతు సేవాకేంద్రంలో ఏఏ విత్తనాలు అందుబాటులో ఉన్నాయి.

! శనగలు(రెండురకాలు), వరి కేఎన్ఎం 1638, మినుములు వీబీఎన్-8 అందుబాటులో ఉన్నాయి. రాయితీపై కేవలం విత్తనాలు మాత్రమే అందజేస్తున్నాం.

? ఎరువులు, పురుగు మందులు తగినన్ని ఉన్నాయా.

! ప్రైవేటు దుకాణాల్లో అందుబాటులో ఉన్నాయి. అక్కడ కొనుగోలు చేసిన వాటికి రైతులు బిల్లులు తీసిపెట్టుకోవాలి. అందులో ఏమైనా తేడాలుంటే సంబంధిత దుకాణాదారులపై చర్యలు తీసుకొనేందుకు అవకాశం ఉంటుంది.

? ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు ఏమైనా దెబ్బతిన్నాయా.

! ఇటీవల కురిసిన వర్షాలకు ఎటువంటి నష్టం వాటిల్లలేదు.



మొదటి పంటకు సాగునీటికి ఢోకాలేదు

సంగం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కావలి పరిధిలోని చెరువులన్నీ జలకళ సంతరించుకున్నాయి.. మొదటి పంటకు సాగునీటి ఢోకాలేదు. రైతులు ధైర్యంగా సాగు చేసుకోవచ్చని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. గురువారం ఆయన స్థానిక ఇరిగేషన్ అధికారుల, నాయకుల సమక్షంలో సంగం వద్ద హెడ్ రెగ్యులేటర్లు ఎత్తి కావలి (బెజవాడ పాపిరెడ్డి) కాలువకు నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కావలి కాలువ సెక్షన్ అధికారులతోపాటు టీడీపీ నాయకులు జి శ్రీనివాసులు యాదవ్, ఆనం ప్రసాదరెడ్డి, సూరా శ్రీనివాసులు రెడ్డి, బాణా శ్రీనివాసులు రెడ్డి, కోటు వెంకట కరుణాకర్‌రెడ్డి, బాబు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ హామీల అమలులో ముందడుగు : మంత్రి ఆనం



కందుకూరు: సిలిండరు అందజేస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి , ఎమ్మెల్సీ కంచర్ల



కావలి రూరల్ : ఉచిత సిలిండర్ల వ్యానును జెండా ఊపి ప్రారంభిస్తున్న, ఎమ్మెల్యే, ఆర్డీవో



కలిగిరి : ఉచిత సిలిండర్ల పంపిణీలో పాల్గొన్న కంభం, చెంచలబాబు తదితరులు

ఆత్మకూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలను తమ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని రాష్ట్ర దేవదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఆర్డీవో పావనితో కలిసి పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లోని ఇంటింటికి వెళ్లి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి ఆనం మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాల్టీ పరిధిలో ఈ పథకం కింద 23,313 మంది మహిళలు లబ్ధిపొందుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి గంగాప్రసాద్, చైర్‌పర్సన్ జి వెంకటరమణమ్మ, ఎంపీపీ కేతా వేణుగోపాల్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి పాల్గొన్నారు.

● కందుకూరు : పట్టణంలో గ్యాస్ సిలిండర్లు పంపిణీని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. స్థానిక ఎమ్పీడీవో కార్యాలయం వద్ద జరిగిన సభలో ఎమ్మెల్యేతో పాటు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాం త్ పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి క్షీరభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఇక్బాల్, కమిషనర్ అనూష, ఎంపీడీఓ రత్నజ్యోతి, టీడీపీ నాయకులు దామా మల్లేశ్వరరావు, నార్నె రో శయ్య, బీజేపీ నాయకులు గట్టమనేని హరిబాబు పాల్గొన్నారు.

● కావలి రూరల్ : మండలంలోని తుమ్మల పెంటలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆర్డీవో వంశీక్రిష్ణతో కలిసి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ప్రారంభిం చారు. ఒక లబ్దిదారు ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే గ్యాస్ సిలిండర్ బిగించడంతోపాటు స్వయాన టీ పెట్టుకుని తాగారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రూరల్ మండల అధ్యక్షుడు ఆవుల రామక్రిష్ణ, సీనియర్ నాయకుడు పాలడుగు రంగారావు, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, ఎమ్పీడీవో శ్రీదేవి, తహసీల్దారు శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

● కలిగిరి : స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పీ.చెంచలబాబు పాల్గొన్నారు. ఉచిత గ్యాస్‌సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ మెట్టుకూరు శిరీష ప్రారం భించారు. కార్యక్రమంలో తహసీల్దారు రవీంద్ర బాబు, ఎంపీడీవో ప్రత్యూష, టీడీపీ మండల కన్వీనర్ బిజ్జం కృష్ణరెడ్డి, బీవీ రామారావు, తాతయ్య, అంబటి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

● కలువాయి : స్థానిక హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం వద్ద కార్యక్ర మంలో అధికారులు, టీడీపీ మండల అధ్యక్షుడు జీ వెంకటేశ్వర్లు నాయడు, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు మేకపాటి వెంకటనరసారెడ్డి, టీడీపీ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



లైసెన్సు లేకుండా ఎరువులు అమ్మితే చర్యలు

లింగసముద్రం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : లైసెన్సు లేకుండా విత్తనాలు, ఎరువులు అమ్మితే చట్టపరమైన చర్యలు తీకుంటామని కందుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు పి అనసూయ డీలర్లను హెచ్చరించారు. శుక్రవారం ఆమె లింగసముద్రంలోని పలు ఎరువులు, విత్తనాల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె స్టాకు రిజిస్టర్, బిల్లు పుస్తకాలను తనిఖీ చేశారు. రైతులు ఎరువులు, విత్తనాలు కొనేటప్పుడు తప్పని సరిగా బిల్లులు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి టి అబ్రహాంలింకన్ కూడా ఉన్నారు.

● అనంతసాగరం : మండలంలోని సోమశిల, అనంతసాగరంలోని ఎరువుల దుకాణాలను వ్యవసాయ సహాయ సంచాలకులు నందం శ్రీనివాసులు శుక్రవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా రికార్డులు పరిశీలించి ధరల వ్యత్యాసాన్ని పరిశీలించారు. రెండు షాపుల్లో రూ. 96,180 ఎరువులు, రూ 16,420 విలువ చేసే పురుగు మందులను సీజ్ చేశారు. రైతులకు జీఎస్టీ బిల్లులు తప్పక ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ అధికారి శ్రీధర్‌రెడ్డి ఉన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

సీతారామపురం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారిణి హుస్సేనమ్మ అన్నారు. సీతారామపురం గ్రామ పంచాయతీలోని నారాయణంపేట దిగువ కాలనీలో శుక్రవారం డ్రైడే కార్యక్రమం లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గృహం, పరిసర ప్రాం తాల్లో నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో ల్యాబ్‌ను తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా సబ్ యూనిట్ అధికారి నౌషాద్‌బాబు, ఎంపిహెచ్ఓ మజీద్, రియాజ్, శేఖర్‌రాజు, ఆశకార్యకర్తలు, వైద్య సిబ్బంది

కృష్ణంపల్లి చెరువు పనుల పరిశీలన

ఉదయగిరి రూరల్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని కృష్ణంపల్లి చెరువు మరమ్మతు పనులను శుక్రవారం జలవనరుల శాఖ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ చంద్రమౌళి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.32 లక్షల జపాన్ ఇంటర్నేషనల్ కో-అపరేటివ్ ఏజెన్సీ (జైకా) నిధులతో చెరువు మరమ్మతు పనులు చేపడుతున్నామన్నారు. చెరువు కట్టపై ముళ్లచెట్లను తొలగించడంతోపాటు తూము, అలుగులకు మరమ్మతులు చేపడతామన్నారు. పనులు త్వరితగతిన పూర్తిచేసి ఆయకట్టు రైతులకు ఇబ్బందుల్లేకుండా చర్యలు చేపడతామన్నారు. అనంతరం ఉదయగిరి ఆనకట్టను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈలు వేణు, సురేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరులో అంతర్గత రోడ్లు..

బిట్రగుంట, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ కొత్తూరు గ్రామంలోని అంతర్గత రోడ్లను టీడీపీ మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు శుక్రవారం పరిశీలించారు. ఆయన వెంట టీడీపీ నేతలు బంకా జయరాజు, నరసింహరావు, హరిబాబు, స్థానికులు తదితరులు ఉన్నారు.





కమ్యూనిస్ట్ నేత చిమటా గణపతి మృతి

కావలి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కమ్యూనిస్ట్ నేత చిమటా గణపతి(87) శుక్రవారం ఉదయం వృద్ధాప్యంతో మృతి చెందారు. కొండాపురం మండలం శాయిపేటలో చిమటా సుబ్బరామయ్య, రామసీతమ్మ దంపతులకు 1937 ఆగస్టు10న జన్మించిన గణపతి అతి పిన్న వయస్సులోనే ఉమ్మడి కమ్యూనిస్ట్ పార్టీలో చేరి చీలికల తర్వాత మార్కిస్ట్ పార్టీ కావలి తాలూకా కార్యదర్శిగా, జిల్లా కమిటీ సభ్యుడిగా పనిచేసిన చిమటా గణపతి(87) చివరి దశలో విశాఖ పట్టణంలో కుమారుడి వద్ద ఉంటున్నారు. భూముల పోరాటంలో జైలు జీవితం, ఎమర్జన్సీ సమయంలో కొద్దికాలం రహస్య జీవితం గడిపారు. 1980లో ఆయన వ్యక్తిగత కారణాలతో పార్టీ పూర్తికాలం కార్యకర్తగా, తాలూకా కార్యదర్శిగా, జిల్లా కమిటీ సభ్యునిగా బాధ్యతల నుంచి వైదొలిగారు.

